సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి ...

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ https://www.suryaepaper.com

సంపుటి 19 | సంచిక 128

గురువారం | 26 ఫిబ్రవరి 2026 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, ఫాల్గుణ మాసం శుక్ల పక్షం, దశమి రా.12.43, మృగశిర మ.12.37, వర్జ్యం రా.8.29 నుంచి 9.59 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.20 నుంచి 11.06 వరకు తిరిగి మ.2.52 నుంచి 3.37 వరకు

### గోదావరి జలాల వివాదంపై

# రాజకీయరంగు

- గత పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవటమే కారణం
- దేవాదుల ప్రాజెక్టును పరిశీలించిన రేవంత్‌రెడ్డి
- పనుల పురోగతిపై అధికారులతో సీఎం సమీక్ష
- ప్రాజెక్టులు పూర్తి చేసి.. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసుకోవాలి
- కాళేశ్వరం ప్రాజెక్టు మీదే రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు
- మిగిలినఅన్నింటినీ గాలికొదిలేసిన కేసీఆర్ సర్కార్
- బీఆర్ఎస్ అధినేతపై సీఎం రేవంత్ విమర్శలు



గోదావరి జలాల వివాదం రాజకీయరంగు పులుముకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే వివాదమే ఉండేది కాదన్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. తుపాకులగూడెం వద్ద దేవాదుల ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం పనుల పురోగతిపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఆయన వెంట మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, జిల్లా ఎమ్మెల్యేలు ఉన్నారు.

వివరాలు-3లో



6 లో

# నమస్తే షాలోమ్

## ఇజ్రాయెల్‌లో ప్రధాని మోడీ పర్యటన ఆరంభం

- మోడీ పర్యటనకు ఇజ్రాయెల్ మీడియా ఫ్రంట్‌పేజ్‌లో ప్రాధాన్యం
- పలు కీలక అంశాలపై ఇరు దేశాలు ఒప్పందం చేసుకుంటాయన్న ప్రధాని మోడీ
- శాశ్వత బంధాలు మరింత బలోపేతం
- భారత ప్రధాని రాక తమను ఎంతో సంతోషపరిచిందన్న నెతన్యాహు
- గాజా మారణహోమాన్ని మోడీ ప్రస్తావించాలని కాంగ్రెస్ నేత ప్రియాంక డిమాండ్

ద్వైపాక్షిక రక్షణ, వాణిజ్య సహకారాన్ని పెంపొందించేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇజ్రాయెల్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనపై ఇజ్రాయెల్ మీడియాలో ఆసక్తి కనిపిస్తోంది. ఆ దేశ ప్రముఖ మీడియా సంస్థ ది జెరూసలెం పోస్ట్ ఫ్రంట్ పేజ్‌లో ప్రచురించిన కథనమే అందుకు కారణం. నమస్తే అని హిందీ భాషలో.. షాలోమ్ అని హిబ్రూ భాషలో ప్రధాన శీర్షిక పెట్టి వార్త రాసింది.

## బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

### హైదరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం

భాగ్యనగరంలో వాతావరణం అనూహ్య మలుపు తిరిగింది. బుధవారం ఉదయం భానుడు తన ప్రతాపాన్ని చూపించగా.. మధ్యాహ్నం సమయానికి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఆకాశం దట్టమైన మేఘాలతో నిండిపోయింది. ఎండ వేడితో ఇబ్బంది పడ్డ ప్రజలకు ఈ మార్పు కాస్త ఉపశమనం కలిగించినప్పటికీ.. భారీ వర్ష సూచనతో కొంత ఆందోళన కూడా మొదలైంది. బంగాళాఖాతంలో మూడు రోజుల క్రితం ఏర్పడిన అల్పపీడన ప్రభావం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది.

3 లో

### న్యాయ వ్యవస్థలో

# అవినీతి

- ఎన్‌సిఈఆర్‌టి బుక్‌లో ఛాప్టర్
- సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు
- ఇది కచ్చితంగా న్యాయవ్యవస్థకు అపకీర్తి
- ఈ అవకాశాన్ని ఎవ్వరికీ ఇవ్వబోం
- సుప్రీం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు



6 లో

### హెచ్‌సిటీ ఎక్కడ వేసిన

# గొంగడి అక్కడే

- నేటికి పట్టాలెక్కని పనులు
- స్థల సేకరణకు అడ్డంకులు
- కమిషనర్ చొరవ తీసుకున్నా దక్కని ఫలితం
- రోజురోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య తీరేదెన్నడు?




2 లో

మహానగరంలో రోజురోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య నుంచి ఊరట కల్గించేందుకు సర్కారు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన హెచ్ సిటీ పనుల పరిస్థితి దినదిన గండం నూరేళ్ల ఆయుశ్శు అన్నట్టు తయారైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సిటీలో అత్యంత రద్దీగా ఉండే జూబ్లీహిల్స్ లోని కేబీఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టి, సిగ్నల్ రహిత ప్రయాణాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు గత గులాబీ సర్కారు ప్రతిపాదించిన హెచ్ సిటీ పనులకు ప్రతిపాదనల స్థాయి నుంచే అడ్డంకులు ఎదురవుతున్నాయి.

### పాడి పరిశ్రమతో తెలంగాణ

# అభివృద్ధి సాధ్యం

- బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయండి
- ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించండి
- పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి బడ్జెట్ ప్రతిపాదనలపై
- మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష

తెలంగాణకు ఆర్థిక మూలాలు పెంచేలా పశు సంవర్ధకశాఖను అభివృద్ధి పరచాలని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు దిశానిర్దేశం చేశారు.



3 లో

### లాభాల్లో స్టాక్

# మార్కెట్‌లు



5 లో

- రిలయన్స్, ఎస్‌బీఐ వంటి హెవీవెయిట్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి
- మార్కెట్లను ఆదుకున్న ఐటీ, మెటల్, ఫార్మా రంగాల షేర్లు
- ప్రధాన సూచీల కంటే మెరుగ్గా రాణించిన మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### పాత నేతలు శాశ్వతంగా

# ఉండలేరు



6 లో

- కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిందే
- కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కీలక వ్యాఖ్య
- మంత్రి పదవులివ్వాలన్న కొత్త ఎమ్మెల్యేల డిమాండ్‌కు పూర్తి మద్దతు

కర్ణాటక మంత్రివర్గంలోకి కొత్త రక్తానికి అవకాశం కల్పించాలని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. పాత తరం నాయకులు ఎప్పటికీ కొనసాగలేరని, పార్టీ భవిష్యత్తు కోసం తాజా ఆలోచనలు అవసరమని పేర్కొన్నారు.

### అగ్రకులాల ఆగడాలను

# అరికట్టాలి

- ప్రచారంలో కాదు.. పాలనలో సామాజిక న్యాయం చూపండి
- బీసీలపై దాడి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- బీసీలకు రక్షణ చట్టం తీసుకురావాలి
- అగ్రకులాల దాడులు ఆపకపోతే తిరుగుబాటు తప్పదు
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణలో సామాజిక న్యాయానికి మేమే చాంపియన్ అని చెప్పకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై దాడి చేస్తున్నవారిపై ఎందుకు కఠినంగా వ్యవహరించడం లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు.



7 లో

### ఖజానాకు గుదిబండలా

# కాళేశ్వరం ప్రాజెక్ట్



7 లో

- ఆరేళ్లలో రూ.72,766 కోట్ల చెల్లింపులు
- రేవంత్ సర్కారులోనే ఎక్కువ భాగం చెల్లింపులు
- సమాచార హక్కు చట్టం దరఖాస్తుతో వెలుగు చూసిన నిజాలు

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కాళేశ్వరం ఎత్తిపోతల పథకం రుణాల భారం పెను సవాలుగా మారింది. గత ప్రభుత్వం చేసిన భారీ అప్పులు ఇప్పుడు రాష్ట్ర ఖజానాకు గుదిబండగా మారాయి. తాజాగా సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చిన గణాంకాలు రాష్ట్ర ప్రజలను విస్మయానికి గురిచేస్తున్నాయి.

### అమెరికా-ఇరాన్

# ఉద్రిక్తత



6 లో

- ఇరకాటంలో భారత్ వైద్య విద్యార్థులు!
- భారతీయులంతా వీలైనంత త్వరగా ఇండియాకు చేరుకోవాలన్న సర్కారు
- ఉన్నపళంగా దేశం నుంచి నిష్క్రమించడం అంత తేలికైన పని కాదంటున్న విద్యార్థులు




# హెచ్ సిటీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే




**● నేటికీ పట్టాలెక్కని పనులు ● స్థల సేకరణకు అడ్డంకులు..**

**● కమిషనర్ చొరవ తీసుకున్నా దక్కని ఫలితం ● రోజురోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య తీరేదెన్నడు?**

హైదరాబాద్: మహానగరంలో రోజురోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య నుంచి ఊరట కల్గించేందుకు సర్కారు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన హెచ్ సిటీ పనుల పరిస్థితి దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు అన్నట్టు తయారైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సిటీలో అత్యంత రద్దీగా ఉండే జూబ్లీహిల్స్ లోని కేబీఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టి, సిగ్నల్ రహిత ప్రయాణాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు గత గులాబీ సర్కారు ప్రతిపాదించిన హెచ్ సిటీ పనులకు ప్రతిపాదనల స్థాయి నుంచే అడ్డంకులు ఎదురవుతున్నాయి. రాష్ట్రంలో సర్కారు మారినా హెచ్ సిటీ పనులు పట్టాలెక్కకపోవటం ప్రస్తుతం జీహెచ్ఎంసీలో హాట్ టాపిక్ గా మారింది. కేబీఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ నివారణ కోసం ఏడు స్టీల్ ఫ్లై ఓవర్లు, మరో ఏడు అండర్ పాస్ లను నిర్మించేందుకు సర్కారు కూడా పరిపాలనపరమైన మంజూరీ ఇచ్చింది.

**రూ. 1543.82 కోట్ల వరకు ఖర్చు**

ప్రాజెక్టుల నిర్మాణం, యుటిలిటీల బదలాయింపుకు కలుపుకుని మొత్తం వ్యయం రూ, 1090 కోట్లు కాగా, ఒక్క కేబీఆర్ పార్కు చుట్టూ ఆరు జంక్షన్ల వద్ద చేయాల్సిన స్థల సేకరణతో పాటు ఇతర ప్రాంతాలైన విరంచి హాస్పిటల్, ఎన్ఎఫ్ సీ, టీవీ 9 జంక్షన్లతో కలుపుకుని కేవలం స్థల సేకరణకు రూ. 1543.82 కోట్ల వరకు ఖర్చువుతున్నట్లు అధికారులు లెక్కలేశారు. కానీ జీహెచ్ఎంసీ వద్ద అంత పెద్ద ఎత్తున వెచ్చించేందుకు నిధులు లేవు. స్థల సేకరణకు ప్రత్యేకంగా సర్కారు నిధులు కేటాయిస్తే తప్పా, స్థల సేకరణ సాధ్యమయ్యేలా లేదని తెలిసింది.

**స్థల సేకరణ ప్రక్రియ పూర్తి కాలేదు**

హెచ్ సిటీ ప్రాజెక్టు పనులు చేపట్టేందుకు పార్కు చుట్టూ మొత్తం పది ప్రాంతాల్లో స్థలాన్ని సేకరించాల్సి ఉంది. ఇప్పటికే మార్కింగ్ కూడా పూర్తయినా, ఆశించిన స్థాయిలో స్థల సేకరణ ప్రక్రియ పూర్తి కాలేదు. పార్కు చుట్టూ కొందరు సినీ సెలబ్రిటీలు, రాజకీయ ప్రముఖులకు చెందిన ఆస్తుల నుంచి స్థలాన్ని సేకరించాల్సి ఉంది. కేబీఆర్ చుట్టూ జీహెచ్ఎంసీ అధికారులు చేపట్టిన స్థల సేకరణ ప్రక్రియను సవాలు చేస్తూ ముగ్గురు వ్యక్తులు కోర్టును కూడా ఆశ్రయించినట్లు సమాచారం. పార్కు చుట్టూ చేపట్టాల్సిన పనులకు గతంలోనే టెండర్ల ప్రక్రియను పూర్తి చేసిన అధికారులకు సర్కారు నుంచి అనుమతి కూడా లభించినా, హెచ్ సిటీ పనులు ముందుకు సాగటం లేదు. స్థల సేకరణకు న్యాయపరమైన చిక్కులు ఏర్పడటంతో కోర్టు పరిధిలో లేని ప్రాంతంలో పనులు మొదలు పెట్టాలని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కొద్ది నెలల క్రితం ఆదేశించినా, పనులు ఇంకా సర్వేలు, భూసార పరీక్షల స్థాయిలోన కొనసాగుతున్నాయి.

**ఫలించని కమిషనర్ ప్రయత్నం**

గత సర్కారు హయాం నుంచి సుమారు పదకొండేళ్ల నుంచి రకరకాలుగా అడ్డంకులెదురవుతున్న కేబీఆర్ పార్కు చుట్టూ హెచ్ సిటీ పనులకు సంబంధించి స్థల సేకరణకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ చేసిన ప్రయత్నం కూడా ఫలితాలనివ్వలేదు. మాజీ మంత్రి, అధికార పార్టీ నేత జానా రెడ్డి కి చెందిన ఆస్తి నుంచి ఈ ప్రాజెక్టు పనులకు స్థలాలను సేకరించాల్సి ఉంది. ఇందుకు సంప్రదించి నేరుగా కమిషనర్ కర్ణన్ జానారెడ్డితో సంప్రదింపులు జరిపినా, నేటికీ స్థల సేకరణపై క్లారిటీ రాలేదు. ఇతర సినీ ప్రముఖులకు చెందిన ఆస్తుల నుంచి కొంత వరకు స్థలాలను సేకరించినా, వాటికి సంబంధించి స్థల యజమానులకు ఎలాంటి అభ్యంతరాల్లేకపోయినా, ప్రైవేటు వ్యక్తులు కోర్టును ఆశ్రయించటం కూడా ఓ సమస్యగా మారినట్లు తెలిసింది.

**ఫలితమివ్వని సమీక్షలు**

జీహెచ్ఎంసీ కమిషనర్ గా ఆర్.వి. కర్ణన్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత హెచ్ సిటీ పనులపై కమిషనర్ ఇప్పటి వరకు పలు సార్లు క్షేత్ర స్థాయిలో పరిశీలనలు జరపటంతో పాటు ప్రతి మంగళవారం ప్రధాన కార్యాలయంలో సమీక్షలు కూడా నిర్వహిస్తున్నా, క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించేందుకు ఈ ప్రయత్నాలేమీ ఫలితాలనివ్వటం లేదు.

# భారీగా తగ్గిన కూరగాయల ధరలు

**● అన్నదాతల ఆందోళన - సామాన్యులకు లభించిన ఊరట ● వేసవి, వర్షాకాలంలో లాభాదాయకంగా ఉంటుందని రైతుల ఆశాభావం**



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో కూరగాయల ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. వాతావరణ మార్పులు, పెరుగుతున్న పెట్టుబడులు, కూలీల కొరత నేపథ్యంలో కూరగాయల దిగుబడులు పెరగడం, మరోవైపు మార్కెట్లో అనివార్యంగా ధరలు పడిపోవడంతో రైతులకు నిరాశే తోడైంది. తెలుగు రాష్ట్రాల్లో టమాట ధర అమాంతం పడిపోవడంతో కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రావడం లేదంటూ అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

తక్కువ ధరకే కిలో టమాటా: తెలుగు రాష్ట్రాల్లో కూరగాయల ధరలు భారీగా పడిపోయాయి. ముఖ్యంగా టమాటా ధరలు మరింతగా తగ్గాయి. ప్రస్తుతం కిలో 10 రూపాయలకే లభిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకించి తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో కూరగాయల ధరలు పతనమవుతున్నాయి. హైదరాబాద్‌లో టోకు ధరల్లో కిలో టమాట రూ. 8 చొప్పున అమ్ముడుపోతుండటంతో రైతుల కష్టం చేతికి రాకుండాపోతోంది. కూలీల కొరత, ధరలు, రవాణా సమస్యలతో పాటు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసినా తీరా మార్కెట్‌కు వచ్చే సరికి ధరలు తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోందని రైతులు వాపోతున్నారు. బహిరంగ మార్కెట్లో గత 15 రోజుల కిందట టమాట కిలో ధర 30 నుంచి 40 రూపాయలు చొప్పున పలకగా ప్రస్తుతం కిలో ధర రూ. 10 కూడా అమ్ముడుపోవడం లేదని రైతులు, వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

"కూరగాయల ధరలన్నీ తక్కువగానే ఉన్నాయి. ఇంకొక 15, 20 రోజుల వరకు ఈ రేట్లే కొనసాగుతాయి. ఎందుకంటే మొదటి పంట అంతా అయిపోయింది. ఇది రెండవ సారి కావటంతో ఉత్పత్తి ఎక్కువగా ఉంది. దాంతో అన్నీ కూరగాయల రేట్లు పడిపోయాయి. టమాటా మొదట్లో కిలో రూ.40 రూపాయలు ఉండేది. కానీ ఇప్పుడు రూ. 10కే అమ్ముడుపోతోంది. రూ.70 పలికిన బీన్స్ కూడా ఇప్పుడు కిలో రూ.30 అయ్యింది. ఈ విధంగా అన్నీ కూరగాయల ధరలు డౌన్ అయ్యాయి. వాతావరణం కారణంగా టమాటాలు ఎక్కువ దిగుబడి అవుతాయి. పెట్టుబడి కూడా ఎక్కువ అవుతోంది. కూలీల ఖర్చులు, సరఫరా సమయంలో ఆటో కిరాయిలు పెరుగుతున్నాయి. దిగుబడి ఎంత ఎక్కువ వచ్చినప్పటికీ రైతులకు మాత్రం లాభం లేదు. వేసవి సమయంలో పంటలు తగ్గటంతో అప్పుడు మళ్లీ ధరలు ఎక్కువ పలుకుతాయి." – రైతులు రెండు వారాలపాటు ఇవే రేట్లు: టమాటతో పాటు ఇతర కూరగాయల ధరలు కూడా ఒకేసారి తగ్గుముఖం పట్టడంతో రైతులు గగ్గోలు పెడుతోన్నారు. మరో రెండు వారాలపాటు టమాట, ఇతర కూరగాయల ధరలు ఇలా కొనసాగుతాయని టోకు వర్తకులు, చిరువ్యాపారులు, మార్కెటింగ్ శాఖ వర్గాలు అంచనా వేస్తున్నారు. అనూహ్య వాతావరణ మార్పుల నేపథ్యంలో ఈ ఏడాది రాబోయే వేసవి సీజన్లో టమాట, ఇతర పంటల సాగులో ఆశాజనకమైన ధరలు లభిస్తే తమకు తదుపరి పంటల పెట్టుబడులకు మంచి వెసులుబాటు ఉంటుందని రైతన్నలు అంటున్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి దిగుబడులు రావడంతో స్థానిక రైతులకు నష్టంగా మారిందని రైతులు తెలిపారు. వేసవి, వర్షకాలంలో పంట దిగుబడి తగ్గి ధరలు లాభాదాయకంగా ఉండవచ్చని కర్షకులు ఆశాభావం వ్యక్తం చేశారు. సామాన్యులకు ఊరట: తగ్గిన కూరగాయల ధరలతో సామాన్యులకు పెద్ద ఊరట లభించింది. పలు రకాల కూరగాయల ధరలు భారీగా పడిపోటంతో సామాన్యులు ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేస్తున్నారు. "కూరగాయలన్నీ తక్కువ ధరలోనే ఉన్నాయి. టమాటా రేటు బాగా పడిపోయింది. కిలో టమాటా రూ.8 ఉంది. దిగుబడి ఎక్కువ ఉండటంతో కూరగాయల ధరలు తగ్గాయి. టమాటా మామూలుగా 2 కిలోలు కొనేది కానీ ఇప్పుడు రేటు తక్కువ ఉండటంతో 5 కిలోలు కొన్నాను" – కొనుగోలుదారులు




# మరో రకమైన బీసీ ఉద్యమం?

**● కులాల పేరుతో పార్టీల ఏర్పాటు ● ఇప్పటికే కొన్ని కుల పార్టీలు ప్రారంభం**

**● మార్చ్1 న పద్మశాలి రాజ్యాధికార పార్టీ ఏర్పాటు ● కుల రాజ్యాధికార పార్టీల కూడికతో**

**● సోషల్ జస్టిస్ అలయన్స్ ● కుల రాజకీయ పార్టీల ఏర్పాటు వ్యవస్థాపకులు బత్తుల సిద్దేశ్వర పటేల్ ప్రోత్సాహం**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 1995 మే 17 న విప్లవోద్యమంలో సంక్షోభాన్ని గుర్తించి కులాన్ని చర్చకు తెచ్చిన మారోజు వీరన్న తీసుకున్న కుల సంఘాల ఏర్పాటు నిర్ణయానికి సరిగ్గా ఇప్పటికి ముప్పై ఏళ్ల గడిచిపోయింది. "మేమెంత మందిమో మాకంత వాటా" పునాదిగా కుల సంఘాల ఏర్పాటుకు పూనుకున్నాడు.నాడు తెలంగాణ సమాజంలో ఒక్కసారిగా భూకంపం వచ్చిన విధంగా నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ కంపించిపోయింది. అయితే 1999 మే 16 న సీమాంధ్ర అగ్రకుల పాలక రాజ్యం మారోజు వీరన్నను బలి తీసుకుని ఆ ప్రయోగాన్ని ఆదిలోనే అంసపాదు అన్నట్టుగా అణచివేసింది. ఈ 30 ఏళ్ల సుదీర్ఘ కాలం, వీరన్న అనుచరుడిగా మా జీవితకాలపు కృషి... ఒక తరం జీవిత కాలం పోరాటంలో ఎన్నో జయాపజయాలని ఎదుర్కొన్నం. నీలాప నిందలను భరించినం. కుల సంఘాల ఏర్పాటు తప్పుడు నిర్ణయమని మమ్మల్ని ఎంతగానో విమర్శించినా మౌనంగా మా పని మేము చేసుకుంటూ వచ్చినం. అయితే కుల పోరాటంలో కుల సంఘాల ఏర్పాటు ఒక మొదటి అడుగు మాత్రమే. నేడు మరో ముందడుగు వేస్తున్నాం. కుల జనాభా దామాషా రాజకీయ వాటా కోసం కుల రాజకీయ పార్టీల ఏర్పాటు. బీసీ రిజర్వేషన్ కోసం, బీసీ సర్పంచ్ ల గెలుపు కోసం నవంబర్ 28, 2025 న ప్రారంభమైన నా ఆమరణ దీక్షను సంచార నిరాహార దీక్షగా మార్చుకొని డిసెంబర్ 16న తాను దీక్ష విరమించిన రోజున నా సూచన మేరకు మాదిగ సోదరులు మాదిగ రాజ్యాధికార పార్టీని ప్రకటించుకోవడం జరిగింది. ఉద్యమ రంగంలో ఏదైనా కొత్త మార్పు తీసుకున్నప్పుడు మార్పును జీర్ణం చేసుకోలేని వారు సహజంగానే వ్యతిరేకిస్తారు. మొరాయిస్తారు. దాడి చేసే వారు కూడా ఉంటారు. అర్థం చేసుకుని అభినందించే వారు తక్కువే ఉంటారు. బావిలో పడిన వ్యక్తి పైకి రాళ్లు విసురుతారు. ఇది చేయకూడదు అది చేయకూడదని సుద్దులు చెప్పేవారు ఎల్లప్పుడూ ఉంటారు. అటువంటి వారి మాటలు పట్టించుకుంటే ఎప్పటికీ ఏమీ చేయలేని పరిస్థితి ఉంటుంది. వీరన్న కుల సంఘాల స్థాపన చేసినప్పుడు కమ్యూనిస్టులు కుల సంఘాలు పెట్టడమేమిటని ప్రశ్నించారు. ఇంకా కులం బలపడిపోతుంది కదా అని దీర్ఘాలు తీశారు. కుల సంఘాలు పెట్టడం అంటే కులాన్ని బలోపేతం చేయడమేనని, సమాజాన్ని విడదీయడమే నని పెడార్థాలు తీశారు. అదే అగ్రకుల పార్టీలు, పార్టీల వారీగా కులాన్ని ముక్కలు చేయడంలో వీరికి ఇబ్బంది ఏమీ కనపడదు. ముక్కలైన కులం నిర్మూలన అవుతుందని అనుకుంటారు. అది నిజం కాదు. కేవలం అగ్రకులాధిపత్యం కోసమే కులాన్ని ముక్కలు చేయడం కులాన్ని బలహీనం చేస్తారు. ముక్కలైన కులం దామాషా వాటా డిమాండ్ చేసే శక్తిని కోల్పోతుంది. మారోజు వీరన్న కుల నిర్మూలనకు ముందు షరతు కులాల సమానత్వం కావాలన్నాడు. కులాల సమానత్వం కోసం జరిగే పోరాటం కుల ప్రాతిపదికనే జరుగాలన్నాడు. అసలైన కులపోరాటం రాజకీయ రంగంలోనే ఉంటుంది. కుల జనాభా దామాషా రాజకీయవాట సాధనకు కుల సంఘాల నిర్మాణం సరిపోదని కుల రాజకీయ పార్టీలు ఏర్పాటు తప్పనిసరి గుర్తించదానికి మాకు 30 ఏళ్ల జీవితకాలం పట్టింది. ఒక రాజకీయ పార్టీని ఒక అగ్రకుల వ్యక్తులు ఏర్పాటు చేసినప్పుడు అంగీకరించే బహుజన సమాజం, అదే బహుజన వ్యక్తులు కులాతీతంగా ఏర్పాటు చేసే పార్టీలను అంగీకరించడం లేదు. కొండా లక్ష్మణ్ బాపూజీ, ఆలే నరేంద్ర, కాసాని జ్ఞానేశ్వర్, దేవేందర్ గౌడ్, తల్లి తెలంగాణ పార్టీ,... ఎంతో మంది యోధాను యోధులు కులాతీతంగా, అన్ని కులాలను కలుపుకుని పార్టీలు ఏర్పాటుకు ప్రయత్నిస్తే నాయకుడి కులమే అక్కడ ఎక్కువ జమయ్యేది. ఇతర బహుజన కులాలు వారిని స్వంతం చేసుకోలేదు. తర్వాతి క్రమంలో వారి స్వంత కులం కూడా పట్టించుకోలేదు. అదే క్రమంలో మందకృష్ణ మాదిగ, విశారదన్ నేడు తీన్మార్ మల్లన్న వరకు పార్టీ బలపర్చు కోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కులమున్న సమాజంలో కుల ప్రాతిపదికనే బలమైన సమీకరణలు, నిర్మాణాలు సాధ్యమవుతాయి. దీని పట్టించుకోకుండా సమీకరించుకునే ప్రయత్నం "అంగట్లో పోయి అమ్మ అంటే ఏవనికి పుట్టినవు బిడ్డ" అన్నట్టు ఎవరు స్వంతం చేసుకోవడం లేదు. ఇక సంఘాలు పెట్టే వారంతా రాజకీయ పార్టీ పెట్టడం అంటే మాత్రం డబ్బు ఉండాలి అనే వాదన ముందుకు తెస్తారు. మరి డబ్బున్నవాడు ఇప్పుడున్న పార్టీల్లో సీట్లు, ఓట్లు కొంటాడు తప్ప రాజకీయ పార్టీలు పెట్టే సాహసం చేయరు. ఒక వేల పెడితే డబ్బు పెట్టినోడు పార్టీని అమ్ముకుంటాడు తప్ప ప్రజలకు ఒరిగేదేమి లేదు. ఆ విధంగా రాజకీయ రంగాన్ని అగ్రకుల ధనవంతులకు వదిలేసి ఎన్ని కుల సంఘాలు పెట్టినా బొచ్చెలకు, బాసన్లకు అమ్ముకోవడమో లేదా నిర్వీర్యం కావడం తప్ప సాధించేది ఏమి లేదు. కుల సంఘాలతో కుల రాజకీయవాట ఎన్నటికైనా సాధ్యమవుతుందా ఆలోచించుకోవాల్సిన విషయం. సామాజిక రంగాలలో వాటా సాధన రాజకీయ రంగంలో వాటా సాధన ముడిపడి ఉన్న అంశం. కనుక రాజకీయ రంగంలో కుల జనాభా దామాషా వాటా సాధన యుద్ధం జరపాలంటే కుల రాజకీయ పార్టీ స్థాపన తప్పనిసరి అవుతుంది. కుల రాజకీయ పార్టీల ఏర్పాటుతో సమాజం చీలిపోతుంది కానీ అనే వాదన కూడా ముందుకు తెస్తారు. అగ్రకుల పార్టీలు సమాజాన్ని చీల్చి వారి ఎన్నికల గెలుపు కోసం అవసరార్ధ అలయన్స్ లు కట్టి బహుజన సమాజపు నెత్తిమీద నాట్యం ఆడుతున్నాయి. వీరి ఆటలు కట్టించడానికి కులమే బలమైన సమీకరణ ఆయుధం. కుల పార్టీలు ఏర్పాటు చేసుకుని సామాజిక న్యాయం ఇరుసుగా ఆలయన్స్ ఏర్పడాల్సి ఉంటుంది. ఏ కులం వారు, వారి పార్టీకి ఓటు వేసుకుంటే అగ్రకుల పార్టీలకు మిగిలే ఓటు శాతం చాలా తక్కువ. రెడ్డి పార్టీకి మూడు శాతం, వెలమ పార్టీకి పాయింటు ఐదు శాతం గా ఉంటుంది. ఈ ఆలోచనతోనే 1) మాదిగ రాజ్యాధికార పార్టీ తో ప్రారంభమై 2)ముదిరాజ్ రాజ్యాధికార పార్టీ 3) గౌడ రాజ్యాధికార పార్టీ 4) మాల మహా రాజ్యాధికార పార్టీ 5) మున్నూరు కాపు రాజ్యాధికార పార్టీ 6) వడ్డెర రాజ్యాధికార పార్టీ 7) రజక రాజ్యాధికార పార్టీలు ఏర్పడ్డాయి. ఫిబ్రవరి 22 న యాదవ 8) రాజ్యాధికార పార్టీ ఏర్పడింది., మార్చ్ 1 న 9) పద్మశాలి రాజ్యాధికార పార్టీ ఏర్పడబోతుంది. ఐడెంటిటీ ఆలయన్స్ సూత్రం అదారంగా కుల రాజకీయ పార్టీలు తమ కులాన్ని రాజకీయంగా బలపరుచుకుంటూ సోషల్ జస్టిస్ ఆలయన్స్ గా ఒక్కటి కావాల్సి ఉంటుందనే అవగాహనతో కుల రాజకీయ పార్టీలు ఏర్పాటు చేస్తున్నాం. త్వరలో సోషల్ జస్టిస్ అలయన్స్ ఏర్పడుతుందని ప్రకటించారు.

# మావోయిస్టులు లొంగిపోవడం అభినందనీయం

**● జాతీయ భద్రతను బలోపేతం చేయడమే కేంద్రం లక్ష్యం ● మావోయిస్టులు లేని దేశంగా తయారు చేయడమే కేంద్ర ప్రభుత్వ సిద్ధాంతం**

**● ప్రతిష్టాత్మక ఏఐ సెమినార్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు నిరసన తెలుపడం తప్పు ● బీజేపీలో చేరిన వారిని అభినందించిన రాష్ట్ర అధ్యక్షులు ● దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పని ఇక అయిపోయింది ● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు**




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణను కూడా మావోయిస్ట్ ముక్త్ గా చేయాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా పూర్తి కట్టుబాటుతో పనిచేస్తుందన్నారు. దేశం కోసం, ధర్మం కోసం, మన సంస్కృతి, ఐక్యత, అఖండత కోసం బిజెపి మాత్రమే భారతదేశాన్ని రక్షించగలదనే నమ్మకంతో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు. బుధవారం బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ మాధవరం కాంతా రావు ఆధ్వర్యంలో పెద్దఎత్తున యువతతో పాటు వివిధ పార్టీల కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి బిజెపి రథసారథి ఎన్. రాంచందర్ రావు పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ మాధవరాం కాంతా రావు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుందే, బిజెపి భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీధర్, పార్టీ సీనియర్ నాయకులు పోరెడ్డి కిషోర్, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ పెద్దఎత్తున భారతీయ జనతా పార్టీ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నాను. వివిధ పార్టీల నుంచి, ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో బిజెపిలో చేరడం పార్టీపై మరింత పెరుగుతున్న ప్రజా విశ్వాసానికి నిదర్శనం అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరుగుతున్న సుపరిపాలనను చూసి, అది దేశానికి గర్వకారణమైన ఒక ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ ఈవెంట్. అయితే ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026‘ వంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమం ఢిల్లీలో జరుగుతున్న సమయంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి అర్ధనగ్నంగా నిరసన తెలపడం అత్యంత సిగ్గుమాలిన చర్య. ఇది దేశ ప్రతిష్ఠను ప్రపంచం ముందు దిగజార్చే పని అని అన్నారు. అది దేశానికి గర్వకారణమైన ఒక ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ ఈవెంట్. అయితే ఆ ఏఐ సమ్మిట్‌ను కాంగ్రెస్ పార్టీకి కార్యక్రమంగా మార్చుకుందన్నారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన ఆ నిరసన యాదృచ్ఛికం కాదు. అది పూర్తిగా రాహుల్ గాంధీ చేయించిన సిగ్గుమాలిన చర్య. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇండీ అలయెన్స్ కూటమి భాగస్వామ్య పార్టీలు సైతం బహిరంగంగానే వ్యతిరేకించాయన్నారు. రాజకీయంగా విభేదాలు ఉండవచ్చు. కానీ దేశ గౌరవాన్ని దెబ్బతీసేలా, అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను అవమానించేలా ప్రవర్తించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇప్పటికైనా రాహుల్ గాంధీ దేశ యువతకు, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. కుహనా లౌకికవాదులు, కుహనా మేధావులు.. అంటే అర్బన్ నక్సల్స్.. దేశ వ్యతిరేక శక్తులుగా మారి, విద్యార్థులను దేశానికి వ్యతిరేకంగా పనిచేసేలా తయారు చేస్తున్నారు. విశ్వవిద్యాలయాలను రాజకీయ అడ్డాలుగా మార్చుతున్నారన్నారు. 'ఆపరేషన్ కగార్' తో దేశవ్యాప్తంగా పెద్దఎత్తున నక్సలైట్లు లొంగిపోతున్నారు. తెలంగాణలో కూడా టాప్ మోస్ట్ మావోయిస్టు నేతలు సరెండర్ అయ్యారు. ఇది కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు లభిస్తున్న స్పష్టమైన ఫలితం అని అన్నారు.

# కేటీఆర్ - కవిత మధ్యలో కేసీఆర్..?



హైదరాబాద్‌: ఎన్నికల ఫలితాల తరువాత కేసీఆర్ లేని బిఆర్ఎస్ తో కేటీఆర్ రాజకీయం చేస్తుంటే, బిఆర్ఎస్ లేని జాగృతితో కవిత ముందుకొచ్చారు. అయితే ఇక్కడ ఇద్దరికి కామన్ పాయింట్ తండ్రి కేసీఆర్. ఈ ఇద్దరు కూడా కేసీఆర్ రాజకీయ వారసులుగా తెలంగాణ రాజకీయాలలోకి అడుగుపెట్టినవారే. అయితే ఇప్పుడు కేటీఆర్ తండ్రి చాటు బిడ్డ మాదిరి బిఆర్ఎస్ చాటున తన భవిష్యత్ రాజకీయానికి పునాదులు వేసుకుంటుంటే, కవిత మాత్రం తండ్రిని కాదనుకుని, తండ్రి పార్టీని వద్దనుకుని, అన్న చాటు చెల్లిగా కాకుండా అన్నను తలతన్నే చెల్లిగా, తండ్రికి తగ్గ బిడ్డగా రాణించాలని తన భవిష్యత్ రాజకీయానికి శంకుస్థాపన చేయనుంది. ఇక్కడ కేసీఆర్ ఆశీస్సులతో పాటుగా కేసీఆర్ పెంచి పోషించిన బిఆర్ఎస్ అనే సంస్థానం కేటీఆర్ కి ఒక రాజకీయ వారసత్వ ఆస్తిగా, హక్కుగా సంక్రమిస్తాయి. అలాగే అవే కేటీఆర్ భవిష్యత్ రాజకీయ ప్రయాణానికి ఒక కవచం మాదిరి కాపాడతాయి. మరి కవితకు కేసీఆర్ నుంచి అటువంటి వారసత్వ ఆస్తులు కానీ హక్కులు కానీ కవచాలు కానీ శూన్యమనే చెప్పాలి. ఇక కేటీఆర్ తండ్రి పేరు చెప్పుకుంటూ, ఆయన ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు ప్రచారం చేసుకుంటూ, ఇప్పటికే కేసీఆర్ వేసిన రాజకీయ పునాదుల మీద తన నాయకత్వాన్ని నిలబెట్టుకోనున్నారు. మరి కవిత జాగృతి పేరుతో రాజకీయం చేస్తూ బిఆర్ఎస్ అధినేత పై ప్రశంసలు చెయ్యలేదు, అలాగే బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి పై కాకుండా అవినీతి మీద మాత్రమే కవిత ప్రచారాలు సాగాలి. అటువంటి సందర్భంలో కవిత కూడా బిఆర్ఎస్ అవినీతి మరకల నుంచి అంత సులువుగా తప్పించుకోలేరు. దానికి తోడు కవిత లిక్కర్ కేసు ఆమె ప్రత్యర్థులకు ఒక రాజకీయ ఆయుధంగా మారుతుంది. కేసీఆర్ పై విమర్శలు ఎక్కుపెట్టినా, పెట్టకున్నా కవిత రాజకీయం కుడితిలో పడ్డ ఎలక మాదిరి గిలగిలలాడాల్సిందే. ఇలా కేటీఆర్ తండ్రి పేరు చెప్పుకుంటూ తండ్రి చాటు బిడ్డగా బిఆర్ఎస్ బాధ్యతలు చేపట్టడానికి, తెలంగాణ రాజకీయాలలో చక్రం తిప్పడానికి ఉత్సాహపడుతుంటే, కవిత మాత్రం కేసీఆర్ పేరెత్తకుండా, కేసీఆర్ బిడ్డగా తెలంగాణ రాజకీయాలను శాసించాలని ఆశపడుతున్నారు. అయితే వీరిద్దరిలో ఎవరు ఎవరి పైన రాజకీయ ఆధిపత్యం సాధించినా అది కేసీఆర్ ఓటమే అవుతుంది.

## రాష్ట్రంలో అరెస్టుల పర్వం నడుస్తోంది

**● అభివృద్ధిని మరచి అక్రమ కేసులపై దృష్టి పెట్టారు**

**● కాంగ్రెస్ ప్రభుత్వంపై గంగుల కమలాకర్ ఫైర్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అరెస్టుల పర్వం నడుస్తున్నదని, అభివృద్ధిని మరచి అక్రమ కేసులపై దృష్టి పెట్టారని బీఆర్ఎస్ మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విమర్శించారు. నిన్న బుధవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఇబ్బందులు పెడుతున్నారని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను దోషులుగా చూస్తున్నారని ఆరోపించారు. పాడి కౌశిక్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా వీణవంక సమ్మక్క–సారలమ్మ జాతరలో ప్రొటోకాల్ అడిగారని.. ప్రొటోకాల్ ఉల్లంఘించడమే కాక ఆయనపై పోలీసులు నిరాధార ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. సీపీ మత మార్పిడులకు పాల్పడుతున్నారని ఎక్కడా అనలేదని.. ఐపీఎస్ అధికారుల సంఘం చేసిన స్టేట్మెంట్‌ను అప్పుడే కౌశిక్ రెడ్డి ఖండించారని తెలిపారు. ఈ కేసును సీఐడీకి ఎందుకు ఇస్తున్నారని.. ఈ కేసులో స్కాం ఉన్నదా.. దొంగతనం ఉన్నదా? అని ప్రశ్నించారు. అలాగే.. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను ఎందుకు కస్టడీ కావాలని అడుగుతున్నారని ప్రశ్నించారు. డీజీపీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించవద్దని అన్నారు.

ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. హుజూరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నుంచి తాను వీణవంకకు వెళ్తుంటే ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. తమ తల్లిదండ్రులను హౌస్ అరెస్టు చేశారని.. తన మైనర్ బిడ్డను పోలీసులు గుంజుకుని వెళ్లారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్ సీపీ తనను ఇబ్బందులు పెట్టారని అన్నారు. తాను ముస్లింలను తిట్టానని కాంగ్రెస్ వాళ్లు అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. తాను 50 మందితో వెళ్లినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. మరోవైపు.. సీఐడీని పోలీసులు తప్పుదోవ పట్టిస్తున్నారని.. అక్కడి సీసీ టీవీ ఫుటేజ్‌ను బయటకు తీయాలని అన్నారు. పోలీసులతో కుమ్మక్కై సీఐడీ విచారణ చేస్తున్నారని.. రేవంత్‌రెడ్డి స్క్రిప్ట్ ఏం ఇస్తే అదే చేస్తారా అని నిలదీశారు. వచ్చే మూడేళ్లలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని.. ఎవరినీ విడిచిపెట్టేది లేదని హెచ్చరించారు. కరీంనగర్ సీపీ, హుజూరాబాద్ ఏసీపీ, జమ్మికుంట సీఐని సస్పెండ్ చేసే వరకూ పోరాటం చేస్తానన్నారు.

## ఆధిపత్యంతో అమాయకురాలు బలి

**● నాగర్‌కర్నూల్‌లో హత్యకు గురైన న్యాయం**

**● ప్రజాస్వామ్యాన్ని కాటేస్తున్న భూస్వామ్య విషసర్పం**

**● పాలక పక్షపు అహంకారం బూట్ల కింద నలిగిపోతున్న రాజ్యాంగ హక్కులు**

**● ఆధిపత్య కుల గజ్జి అహంకారానికి పసికందు బలి**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన అమానుష ఘటనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ దాసోజు నిప్పులు చెరిగారు. సొంత జిల్లాలో శాంతిభద్రతలు కాపాడలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థతను ఎండగడుతూ, ఇది కేవలం నేరం కాదు.. ప్రజాస్వామ్య వ్యవస్థనే ఖూనీ చేయడమని ఆయన మండిపడ్డారు. గుడిలోకి ఎంట్రీ ఫీజు కట్టలేదన్న సాకుతో ఒక రాజక (బీసీ) కుటుంబంపై విచక్షణారహితంగా దాడి చేసి, రెండు నెలల పసికందు మరణానికి కారణమవ్వడం మన నాగరికతకే మాయని మచ్చ," అని శ్రవణ్ ఆవేదన వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో కుల భూస్వామ్యం మళ్ళీ బుసలు కొడుతోంది. అధికారం అండతో అహంకారం తలకెక్కిన మనుషులు సామాన్యుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు," అని విమర్శించారు.

పోలీసులు 'పాలక పక్షపు ప్రైవేట్ సైన్యంగా మారారు

స్థానిక పోలీసుల తీరుపై శ్రవణ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పోలీసు యంత్రాంగం అధికార పార్టీకి ప్రైవేట్ సైన్యంగా మారిందని ఆరోపించారు.

‌"బాధితులకు అండగా ఉండాల్సిన పోలీసులు, అధికార పక్షానికి చెందిన భూస్వాముల అడుగులకు మడుగులొత్తుతున్నారు. చనిపోయిన పసికందు కుటుంబానికి న్యాయం చేయాల్సింది పోయి.. ఎదురు కేసులు పెట్టి వేధించడం పరాకాష్ట. పోలీసులు యూనిఫాం వేసుకున్నారా లేక అధికార పార్టీ కండువాలు కప్పుకున్నారా?" అని నిలదీశారు.

ముఖ్యమంత్రి నేరపూరిత మౌనం

సొంత జిల్లాలో ఇంత ఘోరం జరిగినా ముఖ్యమంత్రి నోరు మెదపకపోవడాన్ని శ్రవణ్ తప్పుబట్టారు. ఆధిపత్య అహంకారం విషసర్పంలా మారి ప్రజాస్వామ్యాన్ని కాటేస్తోంది. హోం మంత్రిగా రేవంత్ రెడ్డి గారు పాటిస్తున్న ఈ 'భూస్వామ్య మౌనం' నేరస్థులకు కొమ్ముకాయడమే. మీ జిల్లాలో పసిగుడ్డు ప్రాణం పోతే మీకు సోయి లేదా?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఎన్ఎస్ సెక్షన్ 103 కింద శిక్ష: కుల వివక్షతో సామూహిక దాడికి పాల్పడి హత్యాకాండకు కారణమైన నిందితులపై 103(2) కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి.

2. అధికార దుర్వినియోగం చేసిన పోలీసులపై వేటు: బాధితులపై అక్రమ కేసులు పెట్టిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. సెక్షన్ 248 కింద వారిపై విచారణ జరపాలి. బాధితులకు పూర్తి స్థాయి రక్షణ: అగ్రవర్ణ భూస్వాములు, పోలీసుల వేధింపుల నుంచి బాధితుల కుటుంబానికి వెంటనే 'హై-లెవల్ సెక్యూరిటీ' కల్పించాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వమే నష్ట పరిహారం చెల్లిస్తూ, వారిపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలి. అధికార మదంతో అణగారిన వర్గాల గొంతు నొక్కలేరు. ఈ బూట్ల కింద నలిగిపోవడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా లేదు అని దాసోజు హెచ్చరించారు.

## బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం..

**హైదరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం**



హైదరాబాద్‌: భాగ్యనగరంలో వాతావరణం అనూహ్య మలుపు తిరిగింది. బుధవారం ఉదయం భానుడు తన ప్రతాపాన్ని చూపించగా.. మధ్యాహ్నం సమయానికి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఆకాశం దట్టమైన మేఘాలతో నిండిపోయింది. ఎండ వేడితో ఇబ్బంది పడ్డ ప్రజలకు ఈ మార్పు కాస్త ఉపశమనం కలిగించినప్పటికీ.. భారీ వర్ష సూచనతో కొంత ఆందోళన కూడా మొదలైంది. బంగాళాఖాతంలో మూడు రోజుల క్రితం ఏర్పడిన అల్పపీడన ప్రభావం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. దీని కారణంగా హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి.. మేడ్చల్ జిల్లాల్లో ఉరుములు.. మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

కాసేపట్లో ఈ ప్రాంతాల్లో భారీ వర్షం..

వాతావరణ శాఖ ఇప్పటికే హైదరాబాద్ మహా నగరానికి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అంటే రాబోయే కొన్ని గంటల్లో వాతావరణం మరింత తీవ్రంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా వాయువ్య హైదరాబాద్ ప్రాంతాలైన కూకట్‌పల్లి.. శేరిలింగంపల్లి.. గచ్చిబౌలి పరిసరాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇవి స్వల్పకాలికంగా సుమారు 10 నుండి 15 నిమిషాల పాటు మాత్రమే వర్షం పడే అకవాశం ఉండవచ్చు. సుమారు 5 నుండి 10 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే వీలుంది. వాతావరణంలో మిగిలి ఉన్న తేమ కారణంగానే ఈ ఆకస్మిక మార్పులు సంభవిస్తున్నాయి. నగరంతో పాటు పొరుగు జిల్లాలైన వికారాబాద్.. మహబూబ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో కూడా రాబోయే రెండు గంటల్లో అక్కడక్కడ వర్షాలు పడతాయని అంచనా. తెలంగాణలోని మిగిలిన ప్రాంతాల్లో వాతావరణం పొడిగానే ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. వర్షం కురిసే సమయంలో విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. బలమైన గాలులు వీచే ప్రమాదం ఉన్నందున చెట్ల కింద వాహనాలు నిలపవద్దని హెచ్చరించారు. సాయంత్రం వేళ వర్షం పడితే ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం మెండుగా ఉంది. ఆకస్మిక వర్షాల వల్ల రోడ్లపై నీరు చేరి వాహనదారులకు ఇబ్బందులు ఎదురుకావచ్చు. ఉద్యోగులు ముందుగానే ఇంటికి వెళ్లడం మంచిదని అధికారులు చెబుతున్నారు.




# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన 2047 విజన్ శాంతన్ నారాయణ్

● గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ గ్రీన్ ఎనర్జీ ఉద్యోగాలపై ఏఐ ప్రభావం ● వాళ్ళ అంశాలపై చర్చించిన ఇరువురు ● సాంకేతికత పెంపొందించడంతోపాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలి ● సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, యువతకు స్కిల్లింగ్, రీస్కిల్లింగ్ వంటి అంశాలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అడోబ్ సీఈఓ, తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డు సభ్యులు శంతను నారాయణ్ తో చర్చించారు. హైదరాబాద్ లో శంతను నారాయణ్ ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితులు, అవకాశాలపై ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన చర్యల గురించి ముఖ్యమంత్రి తో చర్చించారు. మాన్యుఫాక్చరింగ్ రంగంలో తెలంగాణను శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు, ప్రముఖ సంస్థలను ఆకర్షించడానికి సరైన ప్రణాళికలను రూపొందించాల్సిన అవసరం ఉందని సమావేశంలో ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఏఐలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ఆర్థిక వ్యవస్థపై చూపించే ప్రభావం, రాబోయే రోజుల్లో ఏఐను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి తీసుకోవలసిన చర్యలపై శంతను నారాయణ్ తో ముఖ్యమంత్రి చర్చించారు. సాంకేతిక రంగంతో పాటు తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు మరింత సహకరించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కోరారు.

# శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారికి మంత్రి పొన్నం ప్రత్యేక పూజలు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: కొడిమ్యాల మండల కేంద్రంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్. ఉత్సవాల్లో శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. కొడిమ్యాల మండల కేంద్రంలో గౌడ సంఘం ఆహ్వానం మేరకు ఇక్కడ జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. గతంలో మార్క్ ఫెడ్ చైర్మన్ గా ఉన్నప్పుడు , పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు అనేకసార్లు ఇక్కడికి వచ్చాను .. రేణుక ఎల్లమ్మ ఆశీర్వచనం తీసుకోవడం జరిగింది. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీర్వాదంతో ఈ ప్రాంతమంతా మంచి వర్షాలతో పాడిపంటలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు మంత్రి పొన్నం పేర్కొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్లు

● పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో జర్నలిస్టుల భేటీ ● అక్రెడిటేషన్ జీవోను సవరించాలని వినతి ● సానుకూలంగా స్పందించిన మంత్రి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి గౌరవం పరిరక్షణ ప్రభుత్వ బాధ్యతని సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మినిస్టర్ క్వార్టర్స్ లో ఇండిపెండెంట్, డిజిటల్ మీడియా జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు మంత్రితో సమావేశమయ్యారు . అక్రెడిటేషన్‌కు సంబంధించిన ప్రస్తుత ప్రభుత్వ ఉత్తర్వు (జీవో)లో మార్పులు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. డిజిటల్ మీడియా విస్తరణ నేపథ్యంలో అక్రెడిటేషన్ నిబంధనలను కాలానుగుణంగా సవరించాల్సిన అవసరం ఉందని వారు మంత్రికి వివరించారు. ప్రత్యేకించి ఇండిపెండెంట్ జర్నలిస్టులు, డిజిటల్ న్యూస్ ప్లాట్‌ఫార్మ్‌లలో పనిచేస్తున్న జర్నలిస్టులకు సరైన గుర్తింపు కల్పించేలా మార్గదర్శకాలను రూపొందించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి.. జర్నలిస్టుల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోవాలని ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్ ప్రియాంకను ఆదేశించారు. ఈ సమావేశంలో తెలంగాణ డిజిటల్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులు స్వామి ముద్దం, సిద్దగౌని సుదర్శన్, మేకల కృష్ణ, ఎక్కులూరి నాగార్జున్ రెడ్డి, ఈ.శ్రీనివాస్ రావు, ప్రభాకర్ సౌదాల, అమర్, ఓయూ శ్రీనివాస్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ అశోక్ దయ్యాల తదితరులు పాల్గొన్నారు. అక్రెడిటేషన్ జీవో సవరణకు ప్రభుత్వం ముందడుగు వేస్తుందనే ఆశాభావాన్ని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు వ్యక్తం చేశారు.

## మీడియా అకాడమీ చైర్మన్ పదవీకాలం పొడిగింపు



**ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మీడియా అకాడమీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ కె. శ్రీనివాస్ రెడ్డి పదవీకాలాన్ని మరో రెండేళ్ల పాటు పొడిగిస్తూ బుధవారం అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, 2024, ఫిబ్రవరి 26న రెండేళ్ల కాలానికి గాను తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా కె. శ్రీనివాస్ రెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. కాగా, జర్నలిజం రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టుల సంక్షేమం కోసం చేస్తున్న విశేష కృషిని ప్రభుత్వం గుర్తించి ఆయన పదవీకాలాన్ని పొడిగించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం, ఆయన మరో రెండేళ్ల పాటు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా కొనసాగనున్నారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు మరియు ఇతర సంక్షేమ పథకాల అమలులో శ్రీనివాస్ రెడ్డి కీలక పాత్ర పోషించనున్నారు.

# గోదావరి జలాల వివాదంపై రాజకీయరంగు



● గత పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవటమే కారణం ● దేవాదుల ప్రాజెక్టును పరిశీలించిన రేవంత్‌రెడ్డి ● పనుల పురోగతిపై అధికారులతో సీఎం సమీక్ష ● ప్రాజెక్టులు పూర్తి చేసి.. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసుకోవాలి ● కాళేశ్వరం ప్రాజెక్టు మీదే రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు ● మిగిలిన అన్నింటినీ గాలి కొదిలేసిన కేసీఆర్ సర్కార్ ● బీఆర్ఎస్ అధినేతపై సీఎం రేవంత్ విమర్శలు

కన్నాయిగూడెం: గోదావరి జలాల వివాదం రాజకీయరంగు పులుముకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే వివాదమే ఉండేది కాదన్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. తుపాకులగూడెం వద్ద దేవాదుల ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం పనుల పురోగతిపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఆయన వెంట మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, జిల్లా ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 960 టీఎంసీలకు సరిపడా ప్రాజెక్టులు కట్టి ఉంటే సమస్య ఉండేది కాదన్నారు.“ ఇకనైనా ప్రాజెక్టులు పూర్తి చేసి.. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసుకోవాలి. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు మీదే రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. మిగతా వాటిని పట్టించుకోలేదు. ఇప్పుడు మిగతా ప్రాజెక్టుల నిర్మాణానికి, భూ సేకరణకు తీవ్రంగా నిధుల కొరత ఉంది. మేడిగడ్డ కుంగిన తర్వాత అక్కడి నుంచి నీరు ఎత్తిపోయలేదు. కాళేశ్వరం నిరుపయోగమైనా.. అత్యధికంగా వరి దిగుబడి వస్తోంది. కేసీఆర్, హరీశ్‌రావు తప్పులు చేశారని ప్రజలు గ్రహించారు, తీర్పు ఇచ్చారు. పదేళ్లు వాళ్లేం చేశారో, ఈ ప్రభుత్వం ఏం చేసిందో సభలో చర్చిద్దాం. పదేళ్ల అనుభవంతో వాళ్లు సూచనలు చేస్తే.. స్వీకరిస్తాం. జలాల విషయంలో ఏపీకి సహకరిస్తున్నామనేది పూర్తి అసంబద్ధం. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దాం. ప్రజలు, నీళ్ల విషయంలో కాదు. పలు ఎన్నికల్లో ప్రజల తీర్పు చూశాక కూడా బీఆర్ఎస్ నేతలు మారలేదు. బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించకపోవడం ప్రజల తప్పన్నట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజలను తప్పుపట్టడం మానేసి.. విజ్ఞతగా వ్యవహరించాలి. సీఎం కుర్చీ ప్రతీసారి వారసత్వంగా దక్కదు. తెదేపా, కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు వరుసగా రెండుసార్లు చొప్పున అవకాశం ఇచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజలు మరో అవకాశం ఇస్తారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టులు గాలికి వదిలేయం. ప్రజల సొమ్ముతో కట్టిన ప్రాజెక్టులను వృథాగా వదిలేసేది లేదు. నిపుణుల సూచన ప్రకారం మరమ్మతులు చేసి.. వినియోగంలోకి తెస్తాం. విపక్షం అసెంబ్లీకి వచ్చి గోదావరి జలాలపై సూచనలు చేస్తే స్వీకరిస్తాం. ఏపీతో సమస్యను సామరస్యంగా పరిష్కరించుకునే దిశలో ఉన్నాం” అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# రెవెన్యూ కార్యాలయాలకు శాశ్వత భవనాలు

● ఇప్పటికే అద్దె భవనాల్లో ఉన్న తహశీల్దార్, ఆర్డీవో పలు కార్యాలయాలు ● వాటికి శాశ్వత భవనాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం ● రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్ మరియు ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొదటి దశలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే రెండవ విడతలో శిధిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. బుధవారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సమీక్ష నిర్వహించారు.

రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిధిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు.“ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలి” అన్న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు.

అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. అలాగే ప్రజలకు దూరంగా కలక్టరేట్‌లను నిర్మించి నిర్వహణను గాలికివదిలేశారని విమర్శించారు.

స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్ చెరువులలో భవనాలకు శంకుస్థాపన పూర్తయ్యిందని, గచ్చిబౌలిలో నిర్మాణ పనులు తుది దశలో ఉండి మరికొద్ది నెలల్లో ప్రారంభానికి సిద్ధమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునీకీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

# పాడి పరిశ్రమతో తెలంగాణ అభివృద్ధి సాధ్యం

● బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయండి ● ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించండి ● పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష



హైదరాబాద్‌: తెలంగాణకు ఆర్థిక మూలాలు పెంచేలా పశుసంవర్ధకశాఖను అభివృద్ధి పరచాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు & క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు దిశానిర్దేశం చేశారు. 2026-2027 ఏడాదికిగాను పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి బడ్జెట్ ప్రతిపాదనలపై సచివాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. కొత్త ఆలోచనలతోనే పశుసంవర్ధక శాఖలో మార్పులు తీసుకురాగలమని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని వివరించారు. బడ్జెట్‌లో నిధులు ఎన్ని కేటాయించారనేది కాకుండా ఎంతమేరకు ఖర్చు చేశామనే ఆలోచన చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయాలని అధికారులను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించాలని మంత్రి సూచించారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలో పథకాలను డిజైన్ చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ఏం చేస్తే సక్సెస్ అవుతామో అధ్యయనం చేయాల్సిన అవసరముందన్నారు. ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుందని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు. అందుకోసం స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి రాష్ట్రంలో జరుగాలని మంత్రి శ్రీహరి అన్నారు. ఉన్నతాధికారులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని మంత్రి వాకిటి స్పష్టం చేశారు.

పాడి రంగానికి సంబంధించి అన్ని అంశాలు బడ్జెట్‌లో పొందుపరచాలని, పాల ఉత్పత్తి, అందుకావాల్సిన మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి శ్రీహరి అన్నారు. పాడి పరిశ్రమ బలోపేతం, సమన్వయం కోసం ఐఏఎస్ స్థాయి అధికారిని నియమించుకోవాలని, దానివల్ల పాల ఉత్పత్తిని పెంచుకోవొచ్చని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. వెటర్నరీ సంస్థల్లో మౌలిక సదుపాయాలు, ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాలకు కూడా బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం పశువులకు టీకాలు, ఔషధాల సరఫరా జరిగేలా, దానికి బడ్జెట్‌లో కేటాయింపులు ఉండాలని అధికారులకు మంత్రి వివరించారు. గతంలో లాగా కాకుండా పశుసంవర్ధక శాఖను బలోపేతం చేయాలని మంత్రి అధికారులకు వివరించారు. ఈసమీక్ష సమావేశంలో రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య శాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్ ఖీూజ, డైరెక్టర్ గోపీ, డెయిరీ డెవలంప్‌మెంట్ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, పివి నర్సింహరావు వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.జ్ఞానప్రకాశ్, ఉన్నతాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీఎం క్యాంప్ కార్యాలయ కంచెకు రూ.9 కోట్లు

● ఫుట్‌బాల్ కోర్టుకు రూ.5 కోట్లు ● అందాల పోటీల మాటున దోపిడీ ● కాంగ్రెస్ సర్కారుపై విరుచుకు పడ్డ హరీష్ రావు



హైదరాబాద్‌: సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు సంచలన ఆరోపణలు చేశారు. జూబ్లీహిల్స్‌లో రూ.వందల కోట్లతో ప్యాలెస్ లాంటి క్యాంప్ కార్యాలయాన్ని నిర్మించుకుంటున్నారని మండిపడ్డారు. అదే సమయంలో రైతులకు మాత్రం రైతు భరోసా నిధులు విడుదల చేయకుండా వారి నోట్లో మట్టి కొడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన అని చెప్తూనే.. ప్రజా ధనాన్ని విలాసాలకు ఖర్చు చేస్తున్నారని హరీష్ రావు ఆరోపించారు.

తెలంగాణలో రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడంపై రేవంత్ రెడ్డి సర్కార్‌ను ఉద్దేశించి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పాలకుల విలాసాలకు, పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు ప్రజా ధనాన్ని ధారబోస్తూ.. రైతులకు రైతు భరోసా ఇచ్చేందుకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని హరీష్ రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యతలు, రైతుల పట్ల అనుసరిస్తున్న వైఖరిపై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. రైతుల కన్నీళ్లతో పునాదులు వేసుకున్న ప్రభుత్వం చరిత్రలో ఎన్నడూ మనుగడ సాగించిన దాఖలాలు లేవని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఎన్నికల్లో ఓట్ల కోసం అబద్ధపు హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు తమ ప్రాధాన్యతలను పూర్తిగా మార్చుకుందని విమర్శలు గుప్పించారు. ప్రజాధనాన్ని మంచి నీళ్ల లాగా ఖర్చు చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. విలాసాలకు, కాంట్రాక్టర్ల కమీషన్లకు ఖర్చు చేస్తూ.. దేశానికి అన్నం పెట్టే రైతులకు మాత్రం పెట్టుబడి సాయాన్ని ఇచ్చేందుకు మాత్రం నిధులు లేవని కుంటి సాకులు చెబుతోందని తీవ్రంగా మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీది ప్రజా పాలన అని చెప్పున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కోసం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో వందల కోట్ల రూపాయలతో ప్యాలెస్ నిర్మించుకుంటున్నారని హరీష్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. సీఎం క్యాంప్ కార్యాలయం చుట్టూ ఏర్పాటు చేయనున్న ఇనుప కంచెల (ఫెన్సింగ్) కోసమే ఏకంగా రూ.9 కోట్లు ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు. ఇక అందులో ఒక్క ఫుట్‌బాల్ కోర్టు ఏర్పాటు చేయడం కోసం రూ. 5 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. అందాల పోటీలకు (మిస్ వరల్డ్ పోటీలు).. ఆటలకు (మెస్సీ రాక) వందల కోట్ల రూపాయలు తగలేస్తున్నారని.. అదే సమయంలో దేశానికి వెన్నెముకగా ఉన్న రైతుల నోట్లో మాత్రం మట్టి కొడుతున్నారని హరీష్ రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఇలాంటి పగటి వేషాలు కట్టిపెట్టి.. రైతు భరోసా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇక మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఫిబ్రవరి 4వ తేదీన మిర్యాలగూడ సభలో స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి.. ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసి 10 రోజులు దాటినా.. నిధుల విడుదలపై ఎలాంటి అప్‌డేట్ లేదని మండిపడ్డారు. రైతు భరోసా పథకంలో భాగంగా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని నమ్మించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పటికే రెండు సీజన్లలో నిధులు ఇవ్వకుండా ఎగ్గొట్టిందని ఆరోపించారు. ఇటీవల నిర్వహించిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలోనూ రైతుభరోసా, రైతుల సమస్యలపై ప్రభుత్వం చర్చించకపోవడం.. రైతులపై వారికి ఉన్న కపట ప్రేమను చూపిస్తోందని ఆరోపించారు.

ఇక రైతు భరోసాకు నిధులు లేవంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఇతర ప్రాజెక్టులకు రూ.వేల కోట్లను ఎక్కడి నుంచి తెస్తోందని ఈ సందర్భంగా హరీష్ రావు ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టు పేరుతో, పార్కుల నిర్మాణానికి, ఇళ్ల కూల్చివేత పరిహారాలకు రూ.వేల కోట్ల ఖర్చు చేస్తున్నారని.. భూసేకరణ, రోడ్ల నిర్మాణానికి భారీగా నిధులు కూడా కేటాయిస్తున్నారని గుర్తు చేస్తున్నారు. అదే సమయంలో కేవలం ఈ ఆర్థిక ఏడాదిలోనే బడా కాంట్రాక్టర్ల కోసం రూ.25 వేల కోట్ల బిల్లులను రిలీజ్ చేశారని విమర్శించారు. ఢిల్లీ పెద్దలకు మూటలు పంపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు ఉంటాయి కానీ.. రైతులకు ఇచ్చేందుకు మాత్రం చేతులు రావా అని రేవంత్ రెడ్డిని హరీష్ రావు నిలదీశారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం..

**తొలిరోజు రికార్డు స్థాయి హాజరు**

హైదరాబాద్‌: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం అత్యంత క్రమశిక్షణతో ప్రారంభమయ్యాయి. తొలిరోజు ప్రథమ సంవత్సర విద్యార్థులకు నిర్వహించిన సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1 పరీక్ష ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసింది. పరీక్షల నిర్వహణలో ఇంటర్ బోర్డు తీసుకున్న ముందస్తు జాగ్రత్తలు సత్ఫలితాలనిచ్చాయి. ఎక్కడా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని అధికారులు తెలిపారు.

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యా సంవత్సరం కీలక ఘట్టం ప్రారంభమైంది. బుధవారం ఉదయం జరిగిన మొదటి రోజు పరీక్షలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 5,14,598 మంది విద్యార్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,98,695 మంది హాజరయ్యారు. గణాంకాల ప్రకారం 96.90 శాతం హాజరు నమోదైనట్లు ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. సుమారు 15,903 మంది విద్యార్థులు వివిధ కారణాల వల్ల పరీక్షకు హాజరు కాలేకపోయారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత కోసం అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ప్రశ్నపత్రాల లీకేజీ లేదా ఇతర అక్రమాలకు తావు లేకుండా జాగ్రత్త పడ్డారు. బుధవారం జరిగిన పరీక్షలో ప్రశ్నపత్రం సెట్-బి ఉపయోగించినట్లు బోర్డు అధికారులు వెల్లడించారు. మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలతో పాటు జనగామ, సూర్యాపేట, నల్గొండ, నిజామాబాద్ వంటి జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ప్రాంతాలకు బోర్డు నుంచి ప్రత్యేక అబ్జర్వర్లను పంపించి నిరంతర పర్యవేక్షణ కొనసాగించారు.

ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యదర్శి కృష్ణ ఆదిత్య స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. సికింద్రాబాద్, మారేడుపల్లి ప్రాంతాల్లోని పలు పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించారు. అక్కడ విద్యార్థులకు కల్పించిన తాగునీరు, వెలుతురు వంటి కనీస సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తీరుపై ఆయన పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు.

నిబంధనల ప్రకారం పరీక్షలు సజావుగా సాగేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ అమలులో ఉండటంతో కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేలా వాతావరణం కల్పించారు. పరీక్షలకు సంబంధించి సందేహాలు ఉన్నా.. ఫలితాలు లేదా ఇతర వివరాల కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు బోర్డు అధికారిక వెబ్‌సైట్సం దర్శించాలని సూచించారు. మలి రోజు పరీక్షలకు కూడా ఇదే విధమైన కట్టుదిట్టమైన ఏర్పాట్లు కొనసాగుతాయని బోర్డు స్పష్టం చేసింది.

# రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యం

● డీజీపీకి ఫిర్యాదు చేసిన బీజేపీ నాయకులు ● బాన్సువాడ, కామారెడ్డి, రుద్రూర్ ఘటనలపై తక్షణ చర్యలు తీసుకోవాలని వినతి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న వరుస హింసాత్మక ఘటనలు శాంతిభద్రతలపై తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంటూ, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు గారి ఆధ్వర్యంలో బిజెపి నాయకుల బృందం రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు లేఖను సమర్పించింది. ఈ బృందంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. గౌతం రావు గారు, వేముల అశోక్ గారు, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు గారు, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి గారు, మల్క కొమురయ్య, బిజెపి మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ లేఖలో ప్రధానంగా కామారెడ్డి జిల్లా బాన్సువాడ, కామారెడ్డి పట్టణం, అలాగే నిజామాబాద్ జిల్లా రుద్రూర్ ప్రాంతాల్లో జరిగిన మూడు తీవ్రమైన సంఘటనలను ప్రస్తావిస్తూ, ఇవన్నీ రాష్ట్రంలో చట్టసువ్యవస్థ పూర్తిగా క్షీణించిందనే దానికి నిదర్శనమని బిజెపి పేర్కొంది. ఈ మూడు ఘటనలపై ఎలాంటి పక్షపాత ధోరణి అవలంభించకుండా... నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకొని ప్రజల్లో చట్టంపై విశ్వాసం కలిగించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని బీజేపీ స్పష్టం చేసింది. అదేవిధంగా బీజేపీ కార్యకర్తలపై బనాయించిన తప్పుడు కేసుల ఉపసంహరించుకోవాలని డీజీపీకి సమర్పించిన లేఖలో పేర్కొనడం జరిగింది. డీజీపీ శివధర్ రెడ్డిని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు గారు, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి తీవ్రంగా దిగజారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బాన్సువాడ, కామారెడ్డి, రుద్రూర్ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన వరుస ఘటనలు రాష్ట్రంలో మత ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులపై డీజీపీకి పూర్తి వివరాలతో వినతిపత్రం సమర్పించినట్లు వెల్లడించారు. బాన్సువాడ ఘటనపై మాట్లాడుతూ, ఒక హిందూ యువతి భక్తి గీతాలు వినడాన్ని అభ్యంతరం చెప్పి ఆమెపై దాడి చేసే ప్రయత్నం చేయడం, అవమానించడం ద్వారా ఉద్దేశపూర్వకంగా ఉద్రిక్తతను రెచ్చగొట్టారని ఆరోపించారు. ఈ ఘటనకు నిరసనగా హిందూ సంస్థలు బంద్‌కు పిలుపునివ్వగా, ఆ సందర్భంలో ప్రధానంగా భారతీయ జనతా పార్టీకి చెందిన హిందూ యువకులనే లక్ష్యంగా చేసుకుని పోలీసులు ఏకపక్షంగా అరెస్టులు చేశారని విమర్శించారు. సుమారు 27 మందిని జైలుకు పంపడమే కాకుండా, మరికొందరిని “అప్స్కొండింగ్”గా చూపుతూ వారి కుటుంబాలను వేధిస్తున్నారని అన్నారు.

పోలీస్ వ్యవస్థ కూడా అధికార పార్టీ ఒత్తిళ్లకు లోబడి పనిచేస్తోందని, దాడులు ఎదుర్కొన్న వారిపైనే కేసులు పెట్టి, అసలు నిందితులపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల బాధ్యత పూర్తిగా ముఖ్యమంత్రి చేతుల్లోనే ఉందని, హోంమంత్రిగా కూడా ఆయనే ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఈ అంశాలపై డీజీపీ సానుకూలంగా స్పందించి, తగిన విచారణ చేపడతామని హామీ ఇచ్చారని వెల్లడించారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-27 -మలక్‌పేట్
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన

**సంక్షిప్త టెండరు నిట్ నెం.38/EE-27/Malakpet/CRZ/GHMC/2025-26, తేది: 24-02-2026**
**పని పేరు:** సిసి రోడ్లు మరియు ఇతర పనులు. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 60.10 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం:** 25-02-2026 మ॥ 3.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 02-03-2026 మ॥ 3.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ షేక్ సనౌద్దిన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ - 27, CRZ, GHMC, హైదరాబాద్, ఫోన్ నెం. 7993727669. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. **గమనిక: టెండర్ నోటీసు తేదీ తర్వాత 1% EMD పొందాలి.**

సం॥- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-27, మలక్‌పేట్, ఛార్మినార్ జోన్, GHMC

DIPR.RO.No.15992-PP/CL/Advt/1/2025-26 , Dt: 25-02-2026

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## న్యాయ పీఠం - పాఠ్య విమర్శ

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ తాజాగా విడుదల చేసిన 8 తరగతి సామాజిక శాస్త్ర పాఠ్యపుస్తకాల్లో న్యాయ వ్యవస్థకు సంబంధించిన కీలక మార్పులు చేయడం దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. మన సమాజంలో న్యాయ వ్యవస్థ పాత్ర అనే అధ్యాయంలో మునుపెన్నడూ లేని విధంగా న్యాయ వ్యవస్థలోని అవినీతి, కేసుల జాప్యం వంటి ప్రతికూల అంశాలను చేర్చడం విద్యా రంగంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇప్పటివరకు కేవలం న్యాయస్థానాల నిర్మాణం, అధికారాలు, బాధ్యతలకే పరిమితమైన సిలబస్ లో ఇప్పుడు వ్యవస్థలోని లోపాలను బహిర్గతం చేయడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాస్వామ్యానికి మూలస్తంభం లాంటి న్యాయ వ్యవస్థపై విద్యార్థి దశలోనే ఇటువంటి ప్రతికూల భావజాలాన్ని నూరిపోయడం సరైంది కాదని కొందరు వాదిస్తుంటే, వాస్తవ పరిస్థితులను విద్యార్థులకు వివరించడం వల్ల వారు చైతన్యవంతులు అవుతారని మరికొందరు అభిప్రాయపడుతున్నారు.

ఈ కొత్త పాఠ్యాంశాల్లో న్యాయ వ్యవస్థలో వివిధ స్థాయిల్లో పేరుకుపోయిన అవినీతి గురించి ప్రస్తావిస్తూ, ఇది సామాన్య ప్రజలకు న్యాయం అందకుండా చేస్తోందని ఎన్సీఈఆర్టీ పేర్కొంది. ముఖ్యంగా పేదలు, అణగారిన వర్గాల వారు న్యాయం కోసం వెళ్ళినప్పుడు ఇటువంటి అడ్డంకులు వారిని మరింత ఇబ్బందులకు గురిచేస్తాయని వివరించింది. దేశవ్యాప్తంగా వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల గణాంకాలను కూడా పుస్తకంలో స్పష్టంగా పొందుపరిచారు. సుప్రీంకోర్టులో సుమారు 81,000 కేసులు, హైకోర్టులలో 6,200,000 కి పైగా కేసులు, జిల్లా, దిగువ కోర్టులలో 47,000,000 కంటే ఎక్కువ కేసులు పరిష్కారం కాకుండా ఉన్నాయని ఈ గణాంకాలు చెబుతున్నాయి. న్యాయమూర్తుల కొరత, సంక్లిష్టమైన చట్టపరమైన ప్రక్రియలు, మౌలిక సదుపాయాల లేమి వంటి కారణాల వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని పుస్తకంలో విశ్లేషించారు. ఈ వివాదానికి ప్రధాన కారణం గతంలో ఎప్పుడూ పాఠ్యపుస్తకాల్లో న్యాయ వ్యవస్థను విమర్శించే విధంగా పాఠాలు లేకపోవడమే. న్యాయమూర్తుల ప్రవర్తన నియమావళి గురించి వివరిస్తూనే, వారు కోర్టు లోపల, బయట ఎలా ఉండాలో కూడా ఈ పాఠ్యాంశాల్లో పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి కూడా వివరణ ఇచ్చారు. అయితే విమర్శకులు మాత్రం న్యాయ వ్యవస్థ వంటి పవిత్రమైన సంస్థల ప్రతిష్టను తగ్గించేలా ఈ మార్పులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న వయస్సులోనే విద్యార్థులు దేశ అత్యున్నత వ్యవస్థలపై నమ్మకాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. మరోవైపు పాఠ్యపుస్తకాల్లో సానుకూల అంశాలతో పాటు క్షేత్రస్థాయిలో ఉన్న సవాళ్లను కూడా చర్చించడం ప్రజాస్వామ్య విలువల పట్ల అవగాహన పెంచుతుందని కొందరు విద్యావేత్తలు సమర్థిస్తున్నారు.

ఈ పరిణామాల నేపథ్యంలో మాజీ న్యాయమూర్తులు, రాజ్యాంగ నిపుణులు ఈ అంశంపై భిన్నంగా స్పందిస్తున్నారు. న్యాయ వ్యవస్థలో జవాబుదారీతనం గురించి చర్చించడం తప్పేమీ కాదని, కానీ అది వ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసేలా ఉండకూడదని వారు సూచిస్తున్నారు. ఎన్సీఈఆర్టీ తన వివరణలో 2020 జాతీయ విద్యా విధానం, నేషనల్ కరికులమ్ ఫ్రేమ్‌వర్క్ మార్గదర్శకాలకు అనుగుణంగానే ఈ మార్పులు చేసినట్లు స్పష్టం చేసింది. విద్యార్థులకు కేవలం సిద్ధాంతాలు మాత్రమే కాకుండా వాస్తవ ప్రపంచంలోని సమస్యల పట్ల విశ్లేషణాత్మక దృక్పథాన్ని అలవాటు చేయడం తమ ఉద్దేశ్యమని పేర్కొంది. ఏదేమైనా భవిష్యత్తు తరాలకు న్యాయ వ్యవస్థ పట్ల గౌరవం తగ్గకుండా, అదే సమయంలో వ్యవస్థలోని లోపాలను సరిదిద్దుకోవాల్సిన అవసరాన్ని గుర్తించేలా ఈ విద్యా బోధన సాగాల్సిన అవసరం ఉంది.ప్రస్తుతం కొనసాగుతున్న ఈ వివాదంలో మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే, పాఠ్యపుస్తకాల్లో ఉపయోగించిన భాష , దాని వెనుక ఉన్న ఉద్దేశ్యం. న్యాయవ్యవస్థలో అవినీతి అనేది కేవలం వ్యక్తిగత లోపం కాదని, అది వ్యవస్థాగతమైన సమస్యగా పాఠ్యాంశాల్లో చిత్రీకరించడంపై న్యాయ నిపుణులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. న్యాయమూర్తుల నియామక ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం, కొలీజియం వ్యవస్థపై వస్తున్న విమర్శలను కూడా ఈ నూతన సిలబస్ పరోక్షంగా స్పృశిస్తోంది. సుప్రీంకోర్టు, హైకోర్టుల మధ్య ఉన్న అధికార విభజన, దిగువ కోర్టులపై ఉన్న పనిభారం వంటి అంశాలను గణాంకాలతో వివరించడం ద్వారా విద్యార్థులలో ఆలోచన రేకెత్తించే ప్రయత్నం చేసింది. అయితే, ఇటువంటి చర్చలు న్యాయస్థానాల పట్ల గౌరవాన్ని తగ్గిస్తాయా లేక వ్యవస్థను మెరుగుపరచడానికి దోహదపడతాయా అనే దానిపై చర్చ 2026 నాటికి మరింత ముదిరింది.

ఈ మార్పులపై రాజకీయ రంగు కూడా పులుముకుంది, విపక్షాలు దీనిని న్యాయ వ్యవస్థ స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే కుట్రగా అభివర్ణిస్తుంటే, అధికార పక్షం మాత్రం ఇది కేవలం విద్యా సంస్కరణల్లో భాగమేనని వాదిస్తోంది. న్యాయస్థానాల్లో కేసులు పరిష్కారం కావడానికి పట్టే సగటు సమయం కొన్ని చోట్ల 10 నుంచి 15 ఏళ్లు ఉండటం సామాన్యులకు శాపంగా మారిందని, అటువంటి చేదు నిజాలను విద్యార్థులకు చెప్పడంలో తప్పులేదని ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్నాయి. న్యాయ విజ్ఞానం కేవలం చట్టాలకే పరిమితం కాకుండా, సమాజంలోని వాస్తవ సవాళ్లను ప్రతిబింబించాలని ఎన్సీఈఆర్టీ తన వెబ్‌సైట్‌లో 2025 లోనే స్పష్టం చేసింది. ఈ చర్చల ఫలితంగా రాబోయే రోజుల్లో పాఠ్యాంశాల్లో మరిన్ని మార్పులు వచ్చే అవకాశం ఉంది.పాఠ్యపుస్తకాల్లో జరిగిన ఈ మార్పులు కేవలం సమాచార సేకరణకే పరిమితం కాకుండా, న్యాయస్థానాల పనితీరుపై లోతైన విశ్లేషణను ప్రోత్సహిస్తున్నాయి. ముఖ్యంగా న్యాయవాద వృత్తిలో ఉన్న ఖర్చు, సామాన్యులకు న్యాయం అందడంలో ఎదురవుతున్న ఆర్థిక భారాల గురించి పాఠ్యాంశాల్లో చేర్చడం విశేషం. న్యాయవ్యవస్థలో 1శాతం కంటే తక్కువ మందిపైనే అవినీతి ఆరోపణలు ఉన్నప్పటికీ, ఆ ప్రభావం మొత్తం వ్యవస్థ ప్రతిష్టపై ఎలా పడుతుందో విద్యార్థులకు వివరించే ప్రయత్నం జరిగింది. లోక్ అదాలత్ వంటి ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతూనే, సాంప్రదాయ కోర్టులలో ఉన్న లోపాలను ఎత్తిచూపడం ద్వారా విద్యార్థులలో ఒక రకమైన సామాజిక స్పృహను పెంపొందించాలని ఎన్సీఈఆర్టీ ఆశిస్తోంది.

ఈ పాఠ్యాంశాల వల్ల ఉపాధ్యాయులపై కూడా అదనపు బాధ్యత పడింది, ఎందుకంటే తరగతి గదిలో ఇటువంటి సున్నితమైన అంశాలను బోధించేటప్పుడు నిష్పాక్షికంగా వ్యవహరించడం సవాలుగా మారింది. న్యాయవ్యవస్థలోని లోపాలను చర్చిస్తున్నప్పుడు అది కేవలం విమర్శగా మిగిలిపోకుండా, వ్యవస్థను ఎలా సంస్కరించవచ్చనే సానుకూల కోణంలో చర్చను నడపాలని విద్యా నిపుణులు సూచిస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇ-కోర్టుల ప్రాజెక్ట్, నేషనల్ జుడిషియల్ డేటా గ్రిడ్ వంటి డిజిటల్ సంస్కరణల గురించి కూడా పాఠాల్లో ప్రస్తావించడం వల్ల, సాంకేతికత ద్వారా పారదర్శకతను ఎలా పెంచవచ్చో విద్యార్థులు అర్థం చేసుకునే అవకాశం ఉంది.

మొత్తం మీద చెప్పాలంటే, న్యాయవ్యవస్థలో అవినీతి , జాప్యం వంటి అంశాలను పాఠ్యాంశాల్లో చేర్చడం అనేది ఒక సాహసోపేతమైన అడుగు. ఇది వ్యవస్థలను ప్రశ్నించే తత్వాన్ని పెంచడంతో పాటు, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి తోడ్పడుతుంది. అయితే, ఈ బోధన కేవలం లోపాలను ఎత్తిచూపడానికే పరిమితం కాకుండా, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడటంలో న్యాయవ్యవస్థ పోషిస్తున్న కీలక పాత్రను కూడా గుర్తు చేయాలి. అప్పుడే విద్యార్థులకు వ్యవస్థల పట్ల గౌరవం, వాటిని మెరుగుపరచాలనే ఆకాంక్ష రెండూ సమాంతరంగా అభివృద్ధి చెందుతాయి. విద్యా విధానంలో ఇటువంటి మార్పులు దేశ భవిష్యత్తుపై ఎటువంటి ప్రభావం చూపుతాయో కాలమే నిర్ణయించాలి.

# హస్తం...హస్తగతమేనా? నిలబడేనా?

- దేశ రాజకీయాలను శాసించిన కాంగ్రెస్ పార్టీ ఉనికి కోసం పాట్లు
- ఒకప్పుడు కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించిన వైనం
- జాతీయ స్థాయిలో బలమైన పునాది ఉన్నట్లు కనిపిస్తున్నా రాష్ట్రాల లో అనుకూలించని పరిస్థితులు
- సరైన వ్యూహాలు , నాయకత్వ లేమి వల్ల దేశంలో దిగజారిన పార్టీ కి దైన్యం
- ప్రాంతీయ పార్టీల దూకుడును ఎదుర్కోలేక పట్టును పూర్తిగా కోల్పోయిన స్థితి




**తేజస్విని**
**హైదరాబాద్**

భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించి దశాబ్దాల పాటు దేశ రాజకీయాలను శాసించిన కాంగ్రెస్ పార్టీ నేడు తన ఉనికిని కాపాడుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తోంది. ఒకప్పుడు కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించిన ఈ జాతీయ పార్టీ క్రమంగా తన ప్రాభవాన్ని కోల్పోతోంది. దేశవ్యాప్తంగా ప్రజల్లో కొంత మద్దతు, చారిత్రక నేపథ్యం ఉన్నప్పటికీ వివిధ రాష్ట్రాల్లో అధికార పీఠాన్ని దక్కించుకోవడంలో దారుణంగా విఫలమవుతోంది. జాతీయ స్థాయిలో బలమైన పునాది ఉన్నట్లు కనిపిస్తున్నా రాష్ట్రాల స్థాయిలో ఆ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం అనుకూలించడం లేదు. గత పదేళ్ల రాజకీయ పరిణామాలను నిశితంగా గమనిస్తే కాంగ్రెస్ పార్టీ పతనానికి అనేక అంతర్గత, బాహ్య కారణాలు స్పష్టంగా కనిపిస్తాయి. మారుతున్న రాజకీయ సమీకరణాలకు అనుగుణంగా పార్టీ తనను తాను మార్చుకోలేకపోవడం, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అంచనా వేయడంలో విఫలమవడం ఈ దుస్థితికి ప్రధాన కారణాలుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సరైన వ్యూహాలు లేకపోవడం, నాయకత్వ లేమి వల్ల దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఆ పార్టీ తన స్థానాన్ని కోల్పోయి ప్రాంతీయ పార్టీలకు, అధికార పక్షానికి సులభంగా అవకాశం కల్పిస్తోంది.

భారతదేశ రాజకీయ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన కాంగ్రెస్ పార్టీ, నేడు తన ఉనికిని కాపాడుకోవడానికి పడుతున్న పాట్లు రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. దశాబ్దాల పాటు దేశాన్ని ఏకఛత్రాధిపత్యంగా పాలించిన ఈ పార్టీ, మారుతున్న ఆధునిక రాజకీయ సమీకరణాలకు అనుగుణంగా తనను తాను సిద్ధం చేసుకోవడంలో విఫలమవుతోంది. జాతీయ స్థాయిలో ఒక చారిత్రక వారసత్వం ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఓటర్ల విశ్వాసాన్ని పొందడంలో ఆ పార్టీ వేస్తున్న అడుగులు తడబడుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్రాల స్థాయిలో ప్రాంతీయ పార్టీల దూకుడును, అధికార పక్షం యొక్క వ్యూహాలను ఎదుర్కోలేక కాంగ్రెస్ తన పట్టును పూర్తిగా కోల్పోతోంది. గత పదేళ్ల ఎన్నికల ఫలితాలను గమనిస్తే, కాంగ్రెస్ పార్టీ పతనానికి కేవలం బాహ్య శక్తులు మాత్రమే కారణం కాదు, పార్టీ అంతర్గత వ్యవస్థలో పేరుకుపోయిన లోపాలు కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఓటర్ల నాడిని పసిగట్టడంలో వైఫల్యం, నాయకత్వ లేమి, ఆర్థిక వనరుల కొరత వంటి అంశాలు పార్టీని కుంగదీస్తున్నాయి. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లు, ఆ పార్టీ భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్న కీలక అంశాలను ఈ క్రింది విధంగా విశ్లేషించవచ్చు.

**ఎన్నికల వ్యూహాల్లో దారుణ వైఫల్యం:** ప్రస్తుత కాలంలో ఎన్నికలు కేవలం ప్రచారంతోనే కాకుండా శాస్త్రీయమైన డేటా విశ్లేషణ, మైక్రో-మేనేజ్‌మెంట్ ఆధారంగా జరుగుతున్నాయి. ప్రత్యర్థి పార్టీలు ప్రతి బూత్ స్థాయిలో ఓటర్ల వివరాలను సేకరించి, వారిని ప్రసన్నం చేసుకునేందుకు అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తుంటే, కాంగ్రెస్ మాత్రం ఇంకా పాతకాలపు పద్ధతులనే నమ్ముకుంటోంది. ఎన్నికల సమయంలో అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచార సరళి వరకు ఎక్కడా ఒక స్పష్టమైన ప్రణాళిక కనిపించడం లేదు. డిజిటల్ మీడియాను వాడుకోవడంలో, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరవవడంలో కాంగ్రెస్ యంత్రాంగం ప్రత్యర్థుల కంటే చాలా వెనుకబడి ఉంది.ఎన్నికల సమయంలో కీలకమైన సమన్వయం లోపించడం వల్ల ఓటర్లలో గందరగోళం ఏర్పడుతోంది. అభ్యర్థులను చివరి నిమిషంలో ప్రకటించడం వల్ల వారికి క్షేత్రస్థాయిలో ప్రచారం చేసుకునే సమయం దొరకడం లేదు. ప్రత్యర్థి పార్టీలు నెలల ముందే తమ వ్యూహాలను సిద్ధం చేసుకుని దూసుకుపోతుంటే, కాంగ్రెస్ మాత్రం అంతర్గత చర్చలకే పరిమితమవుతోంది. ఈ వ్యూహాత్మక లోపాల వల్ల గెలవాల్సిన స్థానాల్లో కూడా ఓటమిని చవిచూడాల్సి వస్తోంది. ఎన్నికల నిర్వహణలో వృత్తిపరమైన విధానం లేకపోవడం పార్టీకి పెద్ద మైనస్ పాయింట్‌గా మారింది.

**బలమైన స్థానిక నాయకుల కొరత:** కాంగ్రెస్ పార్టీలో ఒకప్పుడు రాష్ట్రాల స్థాయిలో తిరుగులేని నాయకులు ఉండేవారు, వారు తమ ప్రాంతాల్లో పార్టీని ఒంటిచేత్తో నడిపించేవారు. అయితే క్రమంగా పార్టీలో హైకమాండ్ సంస్కృతి పెరిగిపోవడంతో, స్థానిక నాయకుల ప్రాధాన్యత తగ్గిపోయింది. ప్రతి చిన్న విషయానికి ఢిల్లీ వైపు చూడాల్సిన పరిస్థితి రావడంతో, రాష్ట్ర నాయకులు ప్రజల్లో తమ పట్టును కోల్పోయారు. ప్రజలతో నేరుగా సంబంధాలు ఉన్న నేతలను కాకుండా, అధిష్టానం వద్ద పలుకుబడి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ బలహీనపడింది.

మరోవైపు, కొత్త రక్తాన్ని పార్టీలోకి ఆహ్వానించడంలో, యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో కాంగ్రెస్ విఫలమవుతోంది. సీనియర్ నాయకుల మధ్య ఉండే వర్గపోరు వల్ల ప్రతిభ ఉన్న యువకులు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. స్థానికంగా ఒక బలమైన గొంతుక లేకపోవడం వల్ల కార్యకర్తలకు దిశానిర్దేశం చేసేవారు కరువయ్యారు. దీనివల్ల ఎన్నికల సమయంలో కార్యకర్తలను సమన్వయం చేసే నాథుడు లేక పార్టీ క్యాడర్ చెల్లాచెదురవుతోంది. స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేయకపోవడం పార్టీకి కోలుకోలేని దెబ్బ తీస్తోంది.

స్థానిక సమస్యలను విస్మరించడం:
జాతీయ రాజకీయాల్లో బిజీగా ఉండే కాంగ్రెస్ నాయకత్వం, రాష్ట్రాలలోని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్యలను గాలికొదిలేస్తోంది. రోడ్లు, తాగునీరు, స్థానిక ఉపాధి వంటి అంశాల కంటే జాతీయ స్థాయి సిద్ధాంతాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనివల్ల సామాన్య ప్రజలు కాంగ్రెస్‌ను తమ సమస్యల కోసం పోరాడే పార్టీగా చూడటం లేదు. ప్రాంతీయ ఆకాంక్షలను అర్థం చేసుకోవడంలో, అక్కడి ప్రజల సెంటిమెంట్లను గౌరవించడంలో ప్రాంతీయ పార్టీలు సఫలమవుతుంటే, కాంగ్రెస్ మాత్రం విఫలమవుతోంది. ప్రజలు తమకు రోజువారీ ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం చూపే నాయకత్వం కోసం వెతుకుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో స్థానిక సమస్యల కంటే దేశవ్యాప్త అంశాలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇది ఓటర్లను పార్టీకి దూరం చేస్తోంది. ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నప్పుడు అక్కడి భౌగోళిక, సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఎజెండాను రూపొందించడంలో పార్టీ విఫలమవుతోంది. కేవలం ఎన్నికల మేనిఫెస్టోలకు పరిమితం కాకుండా, నిరంతరం ప్రజల మధ్య ఉండి పోరాటాలు చేయకపోవడం వల్ల ప్రజల్లో పార్టీపై నమ్మకం సన్నగిల్లుతోంది.

**ఆర్థిక వనరుల లేమి:** ప్రస్తుత రాజకీయాల్లో ఎన్నికల ప్రచారం అనేది అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారింది. వరుస పరాజయాల వల్ల కాంగ్రెస్ పార్టీకి నిధుల ప్రవాహం గణనీయంగా తగ్గింది. కార్పొరేట్ సంస్థలు, పెద్ద వ్యాపారవేత్తలు అధికారంలో ఉన్న పార్టీలకే విరాళాలు ఇచ్చేందుకు మొగ్గు చూపుతుండటంతో కాంగ్రెస్ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. నిధుల కొరత వల్ల ప్రచార సామగ్రిని సమకూర్చుకోవడం, భారీ బహిరంగ సభలు నిర్వహించడం, డిజిటల్ ప్రచారాన్ని హోరెత్తించడం వంటి పనుల్లో ప్రత్యర్థులతో పోటీ పడలేకపోతోంది. ఆర్థిక వనరుల కొరత వల్ల బూత్ స్థాయి కార్యకర్తలకు కనీస మద్దతు కూడా లభించడం లేదు. క్షేత్రస్థాయిలో పని చేసే వారికి అవసరమైన ప్రోత్సాహం లేకపోవడంతో వారు నిరుత్సాహానికి గురవుతున్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లను చేరుకోవడానికి అవసరమైన రవాణా, ప్రచార వనరులు లేక అభ్యర్థులు సొంతంగా ఖర్చు పెట్టుకోవాల్సి వస్తోంది. ఇది పార్టీలో ఆర్థికంగా బలంగా ఉన్న వారికే టికెట్లు ఇచ్చే పరిస్థితికి దారితీస్తోంది, దీనివల్ల నిబద్ధత గల సాధారణ కార్యకర్తలు వెనుకబడిపోతున్నారు. ఆర్థిక బలం లేకపోవడం ఎన్నికల క్షేత్రంలో కాంగ్రెస్‌ను బలహీనపరుస్తోంది.

**విమర్శలతో ప్రయోజనం శూన్యం:** కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అతిపెద్ద పొరపాటు ఏమిటంటే, తన ప్రచారమంతా కేవలం ప్రధాని మోదీని వ్యక్తిగతంగా విమర్శించడానికే పరిమితం చేయడం.ఒక వ్యక్తిని లక్ష్యంగా చేసుకోవడం వల్ల కొంతకాలం వార్తల్లో ఉండవచ్చేమో కానీ, ఓట్లు మాత్రం రాలవు. ప్రజలు తమ జీవితాల్లో మార్పు తెచ్చే ప్రత్యామ్నాయ ప్రణాళికను కోరుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశానికి ఏం చేస్తుంది, నిరుద్యోగాన్ని ఎలా తొలగిస్తుంది అనే సానుకూల ఎజెండాను ప్రజలకు వివరించడంలో విఫలమవుతోంది.నిరంతరం ప్రతికూల విమర్శలు చేయడం వల్ల సామాన్య ఓటర్లలో పార్టీపై ఒక రకమైన విముఖత ఏర్పడుతోంది. ప్రజలు విమర్శల కంటే పరిష్కారాలను ఇష్టపడతారు. కాంగ్రెస్ పార్టీ తన విధానాలను, గతంలో చేసిన మంచి పనులను, భవిష్యత్తు విజన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లడం మానేసి, కేవలం అధికార పక్షం తప్పులను ఎత్తిచూపడమే పనిగా పెట్టుకుంది. ఇది పార్టీకి ఒక నెగెటివ్ ఇమేజ్‌ను ఇస్తోంది. తమకంటూ ఒక స్వతంత్రమైన, ఆకర్షణీయమైన ఎజెండా లేకపోవడం వల్ల ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడం లేదు.

**దక్షిణ భారతదేశం:** ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోస్తున్నది దక్షిణ రాష్ట్రాలే. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అధికారంలోకి రావడం పార్టీకి పెద్ద ఊరటనిచ్చింది. ఈ రాష్ట్రాల్లో బలమైన స్థానిక నాయకత్వం ఉండటం, ప్రజలకు చేరువయ్యేలా సంక్షేమ పథకాలను ప్రకటించడం పార్టీకి కలిసొచ్చింది. అయితే, తమిళనాడులో డీఎంకే పార్టీపై పూర్తిగా ఆధారపడటం, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రంలో విభజన తర్వాత పార్టీ ఉనికే ప్రమాదంలో పడటం ఆందోళనకరం. కేరళలో బలమైన క్యాడర్ ఉన్నప్పటికీ, అక్కడ ఎడమ పక్షాలతో పోరాడటం ప్రతి ఎన్నికల్లోనూ సవాలుగా మారుతోంది.

దక్షిణాదిలో గెలిచినంత మాత్రాన సరిపోదని, ఇక్కడి విజయాన్ని జాతీయ స్థాయిలోకి మలచుకోవడంలో కాంగ్రెస్ తడబడుతోంది. కర్ణాటక, తెలంగాణల్లో అధికారంలో ఉన్నా, లోక్‌సభ ఎన్నికల సమయానికి ఓటర్లు మళ్లీ జాతీయ నాయ కత్వం వైపు మొగ్గు చూపడం కాంగ్రెస్ పార్టీని ఆత్మరక్షణలో పడేస్తోంది. ఈ రాష్ట్రాల్లో పాలనను మెరుగుపరచి, ప్రజల్లో నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో విఫలమైతే, ఇక్కడ కూడా ప్రాంతీయ పార్టీలు బలపడే అవకాశం ఉంది.

**హిందీ బెల్ట్: కోల్పోయిన కోటలు:** రాజకీయంగా అత్యంత కీలకమైన ఉత్తర భారతదేశంలో కాంగ్రెస్ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి పెద్ద రాష్ట్రాల్లో పార్టీ మూడో లేదా నాలుగో స్థానానికి పడిపోయింది. ఒకప్పుడు ఇక్కడ దళితులు, ముస్లింలు, బ్రాహ్మణుల ఓటు బ్యాంకు కాంగ్రెస్‌కు అండగా ఉండేది. కానీ ఇప్పుడు ఆ వర్గాలు ప్రాంతీయ పార్టీల వైపు లేదా అధికార బీజేపీ వైపు వెళ్లిపోయాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లో పార్టీ కేవలం ఎన్నికల ముందే మేల్కొంటుండటం, నాయకుల మధ్య ఐక్యత లేకపోవడం వల్ల వరుసగా పరాజయాలను చవిచూస్తోంది. హిందీ బెల్ట్‌లో బలపడకుండా కేంద్రంలో అధికారం దక్కించుకోవడం అసాధ్యం. గుజరాత్ వంటి రాష్ట్రంలో దాదాపు మూడు దశాబ్దాలుగా అధికారానికి దూరంగా ఉండటం వల్ల పార్టీ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలింది. నాయకత్వం పైస్థాయిలో ఎన్ని మార్పులు చేసినా, క్షేత్రస్థాయిలో ప్రజలను ప్రభావితం చేయగల మాస్ లీడర్లు ఈ రాష్ట్రాల్లో లేకపోవడం కాంగ్రెస్‌కు పెద్ద శాపంగా మారింది. సిద్ధాంత పరంగా ప్రజలను ఆకర్షించే అంశాలు లేకపోవడంతో, కేవలం వ్యతిరేక ఓటుపైనే ఆధారపడటం పార్టీని దెబ్బతీస్తోంది.

**ప్రాంతీయ పార్టీల ఆధిపత్యం -కూటమి రాజకీయాలు:** పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ స్థానాన్ని పూర్తిగా ఆక్రమించాయి. బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, ఢిల్లీ , పంజాబ్‌లలో ఆమ్ ఆద్మీ పార్టీలు కాంగ్రెస్ ఓటు బ్యాంకును తమ ఖాతాలో వేసుకున్నాయి. ఈ రాష్ట్రాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ఇప్పుడు ఇతర పార్టీల్లోకి వలస పోతున్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ కింద పనిచేసిన ప్రాంతీయ పార్టీలు, ఇప్పుడు కాంగ్రెస్‌కే షరతులు విధించే స్థాయికి ఎదగడం గమనార్హం. మహారాష్ట్ర, జార్ఖండ్ వంటి చోట్ల పార్టీ మనుగడ సాగించాలంటే కచ్చితంగా ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల కాంగ్రెస్ పార్టీ తనకంటూ ఒక ప్రత్యేక అస్తిత్వాన్ని కోల్పోతోంది. సీట్ల సర్దుబాటులో తక్కువ స్థానాలకే పరిమితం కావడం వల్ల, ఆయా ప్రాంతాల్లో పార్టీ బలహీనపడుతోంది. సొంతంగా పోరాడే సత్తా కోల్పోయి, కేవలం పొత్తుల ద్వారానే ఉనికిని చాటుకోవాలనుకోవడం పార్టీ భవిష్యత్తుకు శుభసూచకం కాదు.

కాంగ్రెస్ పార్టీ కేవలం ఎన్నికల సమయంలోనే ప్రజల్లోకి వచ్చే సీజనల్ పార్టీ అనే ముద్రను పోగొట్టుకోవాలి. గ్రామ స్థాయి నుంచి బూత్ కమిటీలను బలోపేతం చేసి, ప్రజల రోజువారీ సమస్యలపై నిరంతరం పోరాడాలి. క్షేత్రస్థాయిలో పార్టీ జెండా మోసే కార్యకర్తలకు తగిన గుర్తింపు, ఆర్థిక మద్దతు అందించాలి. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పెంపొందించి, కేవలం అధిష్టానం మెప్పు కోసం కాకుండా, ప్రజాదరణ ఉన్న నేతలకు రాష్ట్ర బాధ్యతలు అప్పగించాలి. యువతను పెద్ద ఎత్తున పార్టీలోకి ఆహ్వానించి, వారికి నిర్ణయాధికారాల్లో భాగస్వామ్యం కల్పిస్తే కొత్త ఉత్సాహం వస్తుంది.

కేవలం వ్యక్తులను విమర్శించడం మాని, కాంగ్రెస్ వస్తే ఏం చేస్తుంది? అనే అంశంపై స్పష్టమైన జాతీయ విధానాన్ని ప్రజల ముందు ఉంచాలి. ఆర్థిక వ్యవస్థ పెంపుదల, ఉపాధి కల్పన, రైతుల సంక్షేమంపై ఆచరణాత్మకమైన ప్రణాళికను సిద్ధం చేయాలి. ప్రాంతీయ పార్టీల బలాన్ని గౌరవిస్తూనే, జాతీయ స్థాయిలో ఒక బాధ్యతాయుతమైన శక్తిగా తనను తాను మలుచుకోవాలి. డిజిటల్ ప్రచారంలో ప్రత్యర్థులకు దీటుగా సాంకేతికతను వాడుకోవాలి. సానుకూల ప్రచారం ద్వారా ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడంపైనే పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంది. భారతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి ఒక విశిష్టమైన స్థానం ఉంది, అయితే కేవలం గతం గురించి చెప్పుకుంటూ కూర్చుంటే వర్తమానంలో మనుగడ కష్టం. చారిత్రక వారసత్వం ఒక బలమైన పునాది కావచ్చు కానీ, ఆధునిక రాజకీయ యుద్ధంలో గెలవాలంటే పదునైన వ్యూహాలు, సమర్థవంతమైన నాయకత్వం తప్పనిసరి. పార్టీ తన తప్పులను బహిరంగంగా అంగీకరించి, దిద్దుబాటు చర్యలు చేపట్టినప్పుడే ఓటర్లు మళ్లీ ఆ పార్టీ వైపు చూస్తారు. ప్రాంతీయ నేతల విమర్శలను ఒక హెచ్చరికగా తీసుకుని, మిత్రపక్షాలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలి.

భారతదేశం వంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఒక బలమైన జాతీయ ప్రతిపక్షం ఉండటం దేశానికే మంచిది. కాంగ్రెస్ తన అస్తిత్వాన్ని కాపాడుకోవాలంటే అహంకారాన్ని వీడి, ఆచరణాత్మక రాజకీయాల వైపు అడుగులు వేయాలి. వ్యక్తుల చుట్టూ కాకుండా వ్యవస్థల చుట్టూ పార్టీని నిర్మించుకున్నప్పుడే అది మళ్లీ దేశ నాయకత్వ బాధ్యతలు చేపట్టే స్థాయికి చేరుకుంటుంది. మార్పు అనేది పార్టీ లోపలి నుంచే మొదలవ్వాలి, అది ఎంత త్వరగా జరిగితే కాంగ్రెస్‌కు అంత మేలు.

# ఏపీ పర్యాటకానికి 'స్వర్ణ' కాంతి




**పెంటమరాజు గోపాల్ రావు**
**9494273373**

ఒక సంస్థ (కార్పొరేషన్) 50 ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకోవడమంటే అది కేవలం కాలక్రమం కాదు, అది ఒక జాతి ఎదుగుదలకు నిదర్శనం. 1976 ఫిబ్రవరి 18న ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ(ఏపీటీడీసీ) 2026 ఫిబ్రవరి 18 నాటికి యాభై వసంతాల ప్రస్థానాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకుని స్వర్ణోత్సవ సంబరాలు జరుపుకోవడం రాష్ట్ర పర్యాటక రంగ చరిత్రలో ఒక మైలురాయి. 1976లో కేవలం 13 లక్షల రూపాయల స్వల్ప మూలధనంతో ప్రారంభమైన ఒక చిన్న సంస్థ, నేడు వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించే స్థాయికి ఎదగడం వెనుక ఐదు దశాబ్దాల సుదీర్ఘ కృషి దాగి ఉంది. విజయవాడలోని భవానీ ద్వీపంలో జరిగిన ఈ వేడుకలు కేవలం గత వైభవాన్ని స్మరించుకోవడమే కాకుండా, పర్యాటకాన్ని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా మార్చే దిశగా కొత్త లక్ష్యాలను నిర్దేశించుకున్నాయి.

**మార్కెట్ క్రియేటర్‌గా ఏపీటీడీసీ :** ఒకప్పుడు పర్యాటకం అంటే కేవలం ఆధ్యాత్మిక యాత్రలకే పరిమితమైన తరుణంలో మారుమూల ప్రాంతాలైన అరకు లోయ, గండికోట, శ్రీశైలం వంటి చోట్ల మౌలిక సదుపాయాలు కల్పించి అక్కడ పర్యాటక మార్కెట్‌ను సృష్టించిన ఘనత ఏపీటీడీసీదే. ప్రైవేటు సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి వెనుకాడిన సమయంలో 'హరిత' రిసార్ట్స్ ద్వారా పర్యాటకులకు భరోసా కల్పించి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యధిక పర్యాటకులు సందర్శించే 4వ రాష్ట్రంగా నిలబెట్టడంలో ఈ సంస్థ పాత్ర అమోఘం. నేడు తాజ్, ఒబెరాయ్, మారియట్, అట్మోస్ఫియర్, మహీంద్ర, మేఫెర్ వంటి అంతర్జాతీయ బ్రాండ్లు ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయంటే దానికి పునాది వేసింది ఏపీటీడీసీ అని ఘంటాపథంగా చెప్పగలం.

**సంక్షోభం నుండి స్వర్ణయుగం వైపు :** గత ఐదేళ్లలో పర్యాటక రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్న విమర్శలు ఉన్నప్పటికీ సమర్థుడైన పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాట, ఇతర అధికారుల బృందంతో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ రంగాన్ని తిరిగి పట్టాలెక్కించడం శుభపరిణామం. పర్యాటకానికి 'పారిశ్రామిక హోదా' కల్పించడం, నూతన పర్యాటక పాలసీ (2024-29) తీసుకురావడం వంటి చర్యలు ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని పెంచాయి. కేవలం 18 నెలల కాలంలోనే రూ. 20,088 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం, తద్వారా 1.22 లక్షల మందికి ఉపాధి కల్పించే లక్ష్యం దిశగా అడుగులు వేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. ముఖ్యంగా ఆధ్యాత్మిక పర్యాటకంతో పాటు సాహస క్రీడలు, కారవాన్ టూరిజం, హెలీ-టూరిజం, హోమ్ స్టేలు, టెంట్ సిటీలు వంటి ఆధునిక పోకడలను ప్రోత్సహించడం ద్వారా అంతర్జాతీయ పర్యాటకులను కూడా ఆకర్షిస్తోంది.

**కేంద్ర సహకారం..సీఎం, డిప్యూటీ సీఎంలు పర్యాటకంపై ప్రత్యేక శ్రద్ధ**
రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా కేంద్రం నుండి రూ. 428 కోట్ల భారీ గ్రాంట్ లభించడం తద్వారా రాష్ట్ర పర్యాటక ప్రాజెక్టులకు ఊపిరి పోసింది. సూర్యలంక బీచ్ అభివృద్ధి, అఖండ గోదావరి పునరుద్ధరణ, గండికోట తదితర 8 పర్యాటక ప్రాజెక్టులు జూలై 2026 నాటికి పూర్తి కావాల్సి ఉంది. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు పర్యాటక రంగంపై శ్రద్ధ వహించి పారిశ్రామిక హోదా కల్పించడం ఈ రంగానికి మరింత ఊతమిచ్చినట్లైంది. రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ జాతీయ, అంతర్జాతీయ పర్యాటక పర్యటనలు, అద్భుతమైన వాగ్ధాటి, ఇన్వెస్టర్లతో నడుచుకునే తీరు, పర్యాటక శాఖతో సమన్వయం, శాఖ పురోగతిపై ప్రత్యేక దృష్టి తదితర అంశాలు పర్యాటక రంగానికి కొండంత బలంగా నిలుస్తున్నాయి.

**ఉద్యోగులే ఏపీటీడీసీ బలం :** ఏపీటీడీసీ కేవలం విహారయాత్రల సంస్థ మాత్రమే కాదు ఆపదలో ఆదుకునే ఆత్మీయ నేస్తం. 2014 విభజన కష్టాలను తట్టుకుని నిలబడటమే కాకుండా కోవిడ్ మహమ్మారి సమయంలో 11 జిల్లాల్లో క్వారంటైన్ కేంద్రాలకు, ఆసుపత్రులకు ఆహారాన్ని అందిస్తూ రక్షణ కవచంగా నిలిచింది. ఆదాయం సున్నా ఉన్నా, ఉద్యోగుల జీతాలకు ఇబ్బంది కలగకుండా చూడటం ఆ సంస్థ నైతిక బలానికి నిదర్శనం. కోవిడ్ వంటి విపత్కర కాలంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన సిబ్బందిని ప్రభుత్వం గుర్తించడం, మరణించిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని ప్రకటించడం హర్షణీయం. అందుకే భౌతిక వనరుల కంటే మిన్నగా ఏపీటీడీసీకి అసలైన బలం ఉద్యోగులే అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

**భవిష్యత్ లక్ష్యం - పర్యాటకాంధ్రప్రదేశ్ దిశగా కీలక అడుగులు::** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కొత్త పర్యాటక విధానం 2024-29 ప్రకారం పర్యాటక రంగం ద్వారా 5 లక్షల ఉద్యోగాల కల్పన, 2029 నాటికి పర్యాటక రంగ వాటాను 8 శాతానికి పెంపు, విదేశీ పర్యాటకుల రాకలో టాప్-10లో నిలవాలనే లక్ష్యం గొప్పది. రూ. 428 కోట్ల కేంద్ర నిధులతో చేపట్టిన ప్రాజెక్టులు జూలై 2026 కల్లా పూర్తి అయితే రాష్ట్ర పర్యాటక ముఖచిత్రాన్ని మార్చనుంది.సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ అన్నట్లుగా, భవిష్యత్తులో ఒకే ఒక ఇజం.. అది టూరిజం కావాలి. స్వర్ణ అధ్యాయం ముగిసింది.. వజ్ర అధ్యాయం మొదలైంది అన్న పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ మాటలు అక్షర సత్యం. కేవలం హోటళ్లు, బస్సుల నిర్వహణకే పరిమితం కాకుండా రాబోయే రోజుల్లో ఏపీని ఒక గ్లోబల్ ఎక్స్‌పీరియన్స్ హబ్‌గా మార్చడంలో ఏపీటీడీసీ మరింత క్రియాశీలక పాత్ర పోషించాలి. 50 ఏళ్లుగా ఈ సంస్థను నడిపించిన డ్రైవర్లు, చెఫ్‌లు, బోట్ ఆపరేటర్ల శ్రమకు లభించిన గౌరవమే ఈ స్వర్ణోత్సవం. ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచస్థాయికి తీసుకెళ్లాలంటే కేవలం వసతులు కల్పించడమే కాకుండా, పర్యాటకులకు ఇచ్చే 'అనుభూతి' మరింత అద్భుతంగా ఉండాలి. 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్య సాధనలో పర్యాటక రంగం కీలకం కావాలని, ఏపీటీడీసీ మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని ఆశిద్దాం.

## గమ్యాన్ని చూస్తూ,గతుకుల రోడ్డుపై నడవండి అంటున్న బడ్జెట్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దీర్ఘకాలిక ప్రణాళికల్ని చూపిస్తూ, సామాన్యులు ప్రస్తుతానికి ఇలాగే సర్దుకోండి అన్నట్టు ఉంది.ఆర్థిక సర్వే ప్రకారం దేశ ఆర్థిక వ్యవస్థ నిలకడగా,పటిష్టంగా ఉంది కనుక ఆ ప్రభావంతో బడ్జెట్ లో ప్రజలకు నేరుగా మంచి ప్రయోజనాలు ఉండొచ్చని ఆశించిన వారికి భంగపాటు.ద్రవ్యలోటు ని అదుపులో ఉంచడం,రానున్న రోజుల్లో స్థూల ఆర్థిక వ్యవస్థ ను బలీయంగా ఉంచడానికి ప్రయత్నించడమన్నవి ప్రాధాన్యతలుగా మారి,సంక్షేమం,ఆర్థిక సమానత్వం తో కూడిన వృద్ధి అన్నవి వెనకబడ్డాయి ఈసారి.జన సామాన్యానికి కొత్త పథకాలు,అభయం ఇచ్చే హామీలు,కేటాయింపులు లేవు.దేశీయ మౌలిక వసతులు ఏర్పాటు, పరిశ్రమలకు ఊతం కల్పిస్తూ మూలధన వ్యయం పెంచుతున్నట్లు ప్రకటించారు.ఆ దిశగా 12 లక్షల కోట్లు ప్రతిపాదన చెయ్యడం ఇదే మొదటిసారి.చిన్న,మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం బాగుంది కానీ ఎగుమతుల విషయంలో ప్రపంచ పరిణామాల మధ్య ఎంత మేరకు వర్కవుట్ అవుతుందో చూడాలి. బడ్జెట్ లో తలపెట్టిన హై స్పీడ్ కారిడార్లు,ఖనిజ కారిడార్లు,పర్యాటక రంగం పై ఫోకస్ ద్వారా అవి తెచ్చే లాభాలకు,పరోక్షంగా వాటివల్ల ప్రజలకు, పర్యావరణానికి,హక్కులకు కలిగే నష్టాలతో బేరీజు వేసి వాస్తవ స్థితిని చూడాల్సి ఉంటుంది.విద్యా,నైపుణ్య రంగాలకు కేటాయింపులు బాగానే ఉన్నా, భవిష్యత్ ని,ఉపాధిలేమి, నిరుద్యోగిత ని దృష్టిలో పెట్టుకుంటే ఇంకా చాలా అవసరం. విద్యా వైద్య రంగాలకు కేటాయింపులు అవసరమైన స్థాయిలో లేవు.బడుగు వర్గాల సంక్షేమం కూడా ఆశించిన స్థాయిలో కేటాయింపుల్ని నోచుకోలేదు.రాష్ట్రాలకు పన్నుల్లో వాటా పెంచాల్సింది.సంపన్నులకు కొంచెం బాధ్యత పెంచి,సామాన్యులకు కొంచెం భారం తగ్గిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ కు కూడా మంచి జరిగేది.మొత్తానికి త్రీడీ కళ్లద్దాలతో చూస్తే దారి చివర నున్నటి భవనం. కాళ్ళకు మాత్రం గతుకుల రోడ్డు.(ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారు మూడు కర్తవ్యాలతో ఈ బడ్జెట్ తయారీ అయిందన్నారు.అందుకనే త్రీ డీ కళ్ళద్దాలు అని నేనంటున్నాను)

--డా. డి.వి.జి.శంకర రావు, మాజీ ఎంపీ,
9440836931.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## ఆర్అండ్‌డీ ని విస్తరించిన నాసుని



టీమ్స్‌కు, కి మద్దతు ఇచ్చే కృత్రిమ మేధస్సుకు ఎంటర్‌ప్రైజ్ ఫైల్ డేటా పునాది అందించే నాసుని సంస్థ హైదరాబాద్‌లోని తన రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని విస్తరించినట్టు ప్రకటించింది. యూనిఫైడ్ ఫైల్ డేటా మేనేజ్‌మెంట్, రక్షణ, యాక్టివేషన్ రంగాల్లో ఆవిష్కరణ వేగం పెంచాలనే లక్ష్యంతో ఈ విస్తరణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వ ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్య విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ ఈ కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాసుని చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ నిక్ బర్లింగ్, నాసుని సీనియర్ డైరెక్టర్, ఇండియా సైట్ లీడర్ జి.పెదరెడ్డప్ప పాల్గొన్నారు.

## బరోడా బీఎన్‌పీ ఇ.ఎస్.జి. పెట్టుబడుల రెండో అవతరణ



పర్యావరణ, సామాజిక మరియు పరిపాలనా అంశాలను పెట్టుబడి నిర్ణయాలలో భాగం చేసుకునే విధానమే ఈ విధమైన బాధ్యతాయుత పెట్టుబడులు. దీని ద్వారా సంస్థల ఆర్థికేతర ప్రమాదాలను ముందుగానే గుర్తించి, దీర్ఘకాల లాభాలను స్థిరంగా పొందే అవకాశాన్ని పెంచుకోవచ్చు. భారతదేశంలో నియంత్రణ సంస్థల మార్గదర్శకాలు మరియు కార్బన్ క్రెడిట్ వ్యాపార పథకం, జాతీయ సౌర మిషన్ వంటి ప్రభుత్వ కార్యక్రమాలు ఈ విధానానికి బలాన్నిస్తున్నాయి. నిఫ్టీ వంద బాధ్యతాయుత సూచీ ఇటీవల సాధారణ సూచీల కంటే మెరుగైన లాభాలను అందించడం వల్ల పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భవిష్యత్ అంతరాయాలకు సిద్ధంగా ఉన్న, పారదర్శకంగా నడిచే సంస్థల్లో పెట్టుబడి పెట్టేందుకు ఇది వ్యూహాత్మక మార్గంగా నిలుస్తోంది.

## జీ తెలుగు - మన శంకర వర ప్రసాద్ గారు ప్రసారం




మెగాస్టార్ చిరంజీవి, నయనతార మరియు వెంకటేష్ దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో నటించిన కుటుంబ హాస్య యాక్షన్ చిత్రం "మన శంకర వర ప్రసాద్ గారు" ఇప్పుడు జీ5లో ప్రసారమవుతూ విశేష ఆదరణ పొందుతోంది. ఈ చిత్రం జీ తెలుగులో ఫిబ్రవరి 28 శనివారం సాయంత్రం ఐదు ముప్పై గంటలకు ప్రపంచ ప్రథమ ప్రదర్శనగా ప్రసారంకానుంది. సంక్రాంతి సందర్భంగా విడుదలై భారీ వసూళ్లు సాధించిన ఈ చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా, కుటుంబ భావోద్వేగాలు, వినోదభరిత హాస్యం, ఉత్కంఠభరిత యాక్షన్ సమ్మేళనంగా అన్ని వయసుల ప్రేక్షకులను ఆకట్టుకుంది. డిజిటల్ వేదికపై ఇప్పటికే ఐదు వందల మిలియన్లకు పైగా వీక్షణ నిమిషాలు నమోదు చేసి కొత్త మైలురాయిని నెలకొల్పిన ఈ చిత్రం ఇప్పుడు ఇంటింటా వినోదాన్ని పంచేందుకు సిద్ధమైంది. ఇంట్లో మెగా ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ మ్యాజిక్‌ను తిరిగి ఆస్వాదించడానికి సిద్ధంగా ఉండండి... మన శంకర వర ప్రసాద్ గారు ఇప్పుడే జీ5 లో మరియు ఈ శనివారం సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో దీని గ్రాండ్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌ను చూడండి!

## మెటా సమగ్ర విక్రయ విప్లవ శ్వేతపత్రం




మెటా ప్లాట్‌ఫారమ్‌లు మరియు రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా విడుదల చేసిన శ్వేతపత్రం ప్రకారం భారతదేశంలో వినియోగదారుల కొనుగోలు ప్రయాణం సమగ్ర విధానంగా మారుతోంది. సామాజిక మాధ్యమాలు ప్రస్తుతం చిల్లర కొనుగోలు నిర్ణయాలలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి; చిన్న నిడివి దృశ్యాలు మరియు సృజనకర్తలు విశ్వాసాన్ని పెంచి ఉత్పత్తి గుర్తింపును వేగవంతం చేస్తున్నారు. కృత్రిమ మేధస్సు ఆధారిత సాధనాల ద్వారా దుకాణాల విక్రయాల ప్రభావాన్ని కొలిచి ప్రకటనల ఫలితాలను మెరుగుపరుస్తుండగా, సందేశ వేదికలు గుర్తింపు నుంచి కొనుగోలు వరకు ఒకే సంభాషణలో వినియోగదారుని అనుసంధానిస్తున్నాయి. పలు మార్గాల్లో కొనుగోలు చేసే వినియోగదారులు ఎక్కువగా ఖర్చు చేస్తారని నివేదిక చెబుతూ, డిజిటల్ మరియు భౌతిక మార్గాల సమన్వయం భవిష్యత్ వాణిజ్య వృద్ధికి కీలకమని స్పష్టం చేసింది.

## కేనన్ సంస్థ - ఇరవైమూడు ఏళ్ల అగ్రస్థానం



కానన్ ఇంక్. ప్రపంచ మార్పిడి లెన్స్ డిజిటల్ కెమెరా మార్కెట్లో వంసగా ఇరవైమూడు సంవత్సరాలు అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నట్లు ప్రకటించింది. 2003 నుండి 2025 వరకు డిజిటల్ ఎస్ ఎల్ ఆర్ మరియు ప్రతిబింబ రహిత కెమెరాల విభాగంలో ముందంజలో కొనసాగుతూ, సొంత సాంకేతిక భాగాలైన సి ఎం ఓ ఎస్ చిత్ర సెన్సర్లు, డిజిక్ ప్రాసెసర్లు, విస్తృత లెన్స్ శ్రేణితో వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించింది. ప్రొఫెషనల్ స్థాయి నమూనాల నుంచి ప్రారంభ స్థాయి కెమెరాల వరకు విస్తృత ఉత్పత్తి శ్రేణి, అలాగే కొత్త ప్రతిబింబ రహిత వ్యవస్థ విస్తరణ ద్వారా సృజనాత్మక చిత్రీకరణకు మరిన్ని అవకాశాలు కల్పించింది. నూతన నమూనాలు మరియు లెన్స్ విడుదలలతో ప్రపంచ మార్కెట్లో ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ, దృశ్య సంస్కృతిని విస్తరించడమే లక్ష్యంగా సంస్థ ముందుకు సాగుతోంది.

## ఎఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ - సమగ్ర పరికర విస్తరణ ప్రారంభం




ఎఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ తన పరికర పరిధిని విస్తరించుతూ శ్రవణ ఉపకరణాలు మరియు ధరించగల గడియారాల రూపంలో నూతన సమగ్ర వ్యవస్థను ప్రకటించింది. నోవా శ్రేణి చెవిపోగులు, గడియారాలు విభిన్న ధరల పరిధిలో అందుబాటులోకి వస్తుండగా, కుటుంబ భద్రత, ఆరోగ్య పర్యవేక్షణ, స్పష్టమైన సంభాషణ వంటి సౌకర్యాలను అందిస్తున్నాయి. త్వరలో విడుదల కానున్న పల్స్ రెండు శ్రేణి దూరవాణి యంత్రం మెరుగైన చిత్రీకరణ సామర్థ్యం, దీర్ఘకాల మన్నికైన శక్తి నిల్వ, తాజా నిర్వహణ వ్యవస్థతో వినియోగదారులకు సరళమైన అనుభవాన్ని అందించనుంది. ప్రారంభమైన ఏడాదిలోనే లక్షలాది వినియోగదారుల విశ్వాసాన్ని పొందిన సంస్థ, అందుబాటు ధరల్లో సమగ్ర సాంకేతిక పరిష్కారాలను అందించడం లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

## మదుపర్లు లాభాల స్వీకరణతో సూచీలు స్వల్ప లాభాలు



భారతీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఫ్లాట్ స్వభావంలో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితులు మరియు విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు దేశీయ సూచీలపై నెగటివ్ ప్రభావం చూపించాయి. ఈ నేపథ్యంలో ప్రారంభ ట్రేడింగ్‌లోని లాభాలు మదుపర్లలో లాభాల స్వీకరణ కారణంగా త్వరగా ఆవిరయ్యాయి. గత కొన్ని సెషన్లలో భారీ లాభాలను గమనించిన కొన్ని కంపెనీల షేర్లపై మదుపర్లు తాము పొందిన లాభాలను బుక్ చేసుకోవడానికి ముందుకొచ్చారు. ఫలితంగా, సూచీలు పెద్ద ఎత్తున మారకాలు లేకుండా స్వల్ప లాభాలతో ముగిసాయి.

సెన్సెక్స్ సూచీ గత సెషన్‌లో భారీ నష్టాల తర్వాత నేటి ట్రేడింగ్‌లో కొంత కోలుకున్నది. ఉదయం 82,530 పాయింట్ల వద్ద ప్రారంభమైన సూచీ, ట్రేడింగ్ మధ్యలో 82,957 పాయింట్ల గరిష్ఠానికి చేరగా, ఇంట్రాడే ఊగిసలాట కారణంగా 82,132 పాయింట్ల కనిష్ఠానికి తగ్గింది. చివరికి, 50 పాయింట్ల స్వల్ప లాభంతో 82,276 పాయింట్ల వద్ద ముగిసింది. ఈ స్థిరత్వం, మదుపర్లలో కొంత నమ్మకాన్ని పెంపొందించగా, మార్కెట్ అస్థిరత ఇంకా కొనసాగుతుందనే సంకేతాలను ఇచ్చింది. నిఫ్టీ సూచీ కూడా స్వల్ప లాభాలతో 25,482 పాయింట్ల వద్ద ముగిసింది. రూపాయి డాలర్‌తో పోలిస్తే 90.95 స్థాయిలో స్థిరంగా కొనసాగింది. ఇది మార్కెట్‌లోని స్థిరత్వానికి సూచికగా మారింది. దేశీయ మదుపర్లు, అంతర్జాతీయ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, లాభాల స్వీకరణను ప్రాధాన్యం ఇచ్చారు. మార్కెట్ వాణిజ్య వర్గాల కోసం, దీన్ని మిశ్రమ భావనతో కూడిన ఒక రోజుగా తీసుకోవచ్చు.

ప్రధాన కంపెనీల షేర్లలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఆటో, టాటా స్టీల్, శ్రీరామ్ ఫైనాన్స్, ఆదానీ ఎంటర్‌ప్రైజెస్ రాణించగా, రిలయన్స్, ఎస్‌బీఐ, అదానీ పోర్ట్స్, ఎటర్నల్, భారతీ ఎయిర్‌టెల్ నష్టాలను చవిచూశాయి. మొత్తం మార్కెట్ పరిస్థితి మిశ్రమంగా కొనసాగింది. ఈ పరిస్థితి, పెట్టుబడిదారులు వద్దతో ముందే యోచిస్తూ, లాభాలను సమయానికి బుక్ చేసుకోవడానికి ప్రేరేపిస్తోంది.

## హైదరాబాద్ లో ఒడియన్ మాల్ లో కొత్త పివిఆర్ ఐనాక్స్ 8-స్క్రీన్




హైదరాబాద్‌లోని చిక్కడపల్లి, ఆర్టీసీ ఎక్స్ రోడ్‌లో పివిఆర్ ఐనాక్స్ లిమిటెడ్ కొత్త 8-స్క్రీన్ సినిమా ప్రారంభమైంది. ఈ సౌకర్యం హైదరాబాద్‌లో కంపెనీ యొక్క 19వ సినిమా అవుతుంది మరియు మొత్తం స్క్రీన్‌ల సంఖ్యను 119కు పెంచుతుంది. ఆర్టీసీ ఎక్స్ రోడ్, భారతదేశంలోని ప్రసిద్ధ సినిమా ప్రాంతాల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ప్రాంతం, వాస్తవానికి సినీ ప్రేక్షకులను ఆకర్షిస్తూ, చుట్టుపక్కల నివాస మరియు వాణిజ్య ప్రాంతాలకు సులభమైన ప్రాప్తిని అందిస్తుంది. సమీప మెట్రో స్టేషన్ ద్వారా సులభమైన కనెక్టివిటీ కూడా ఉంది.

కొత్త సినిమా ఆరంభం మొత్తం 1,402 సీట్లు కలిగిన 8 ప్రధాన ఆడిటోరియంలను కలిగి ఉంది. ప్రతి థియేటర్‌లో అత్యాధునిక ప్రొజెక్షన్ సిస్టమ్, రెండు 4కె ప్రొజెక్టర్లు, ఒక లేజర్ ఫాస్ఫర్ ప్రొజెక్టర్ అమర్చబడి, ఎక్కువ స్పష్టత మరియు ప్రకాశం అందిస్తుంది. డాల్బీ అట్మాస్ మరియు డిటిఎస్:ఎక్స్ ఆడియో సిస్టమ్‌లు, తదుపరి తరం 3డి టెక్నాలజీతో ప్రేక్షకులకు స్పష్టమైన విజువల్స్ మరియు లీనమయ్యే అనుభవాన్ని అందిస్తాయి. సెలెబ్రిటీ రీక్లైనర్ వంటి ప్రీమియం సీట్లు మరియు సౌకర్యవంతమైన ఫుడ్ కోర్ట్ అనుభవం కూడా అందుబాటులో ఉంది.

సినిమా లోని ఫుడ్ మరియు బేవరేజ్ బ్రాండ్లలో డాగ్‌ఫాదర్, సినీ కేఫ్, క్రోస్టా, స్టీమెస్ట్రీ, వోక్స్‌టార్, ఇన్-బిట్వీన్, ఫైటోపియా వంటి విభిన్న ఆహార ఎంపికలు ఉన్నాయి. ప్రతి బ్రాండ్ ప్రేక్షకుల అనుభవాన్ని మరింత సంతృప్తికరంగా మార్చే విధంగా రూపొందించబడింది. అదనంగా, మాల్‌లో త్వరలో ప్రారంభం కానున్న గేమింగ్ జోన్ సినిమా ప్రియుల కోసం మొత్తం వినోద అనుభవాన్ని మరింత సమృద్ధిగా చేస్తుంది.

సినిమా ప్రారంభ సందర్భంలో మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ బిజ్లి మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో సినిమా సంస్కృతి గట్టిగా ఉంది, ఆర్టీసి ఎక్స్ రోడ్ వంటి ప్రాంతాలు దీని ప్రధాన కేంద్రాలుగా ఉన్నాయి. కొత్త సినిమా ప్రారంభం, సౌకర్యం, సాంకేతికత మరియు అనుభవ స్థిరత్వాన్ని అందించే ప్రణాళికకు మాకు నిబద్ధతను చూపిస్తుంది" అన్నారు. ప్రత్యేకంగా ఫ్యామిలీ మరియు గ్రూప్ ప్రేక్షకులను ఆకర్షించడానికి 25 నుండి 28 ఫిబ్రవరి 2026 వరకు బై వన్ గెట్ వన్ ఫ్రీ ఆఫర్ కూడా ప్రకటించబడింది. ఈ సరికొత్త సినిమా, హైదరాబాద్‌లో పివిఆర్ ఐనాక్స్ బ్రాండ్ ప్రీమియం అనుభవాన్ని మరింత విస్తరిస్తుంది.

## నోవార్టిస్ ఎన్ఇఎస్టి 2.0, ఆరోగ్య రంగంలో యువ ప్రతిభ



హైదరాబాద్‌లో నోవార్టిస్ ఇండియా 2026లో ఎన్ఇఎస్టి 2.0 (నర్చరింగ్ ఎక్సలెన్స్, స్ట్రెంగ్తెనింగ్ టాలెంట్) విజయవంతంగా ముగించబడింది. ఈ కార్యక్రమం డేటా సైన్స్, సాంకేతికత రంగాల్లో యువ ప్రతిభను ప్రోత్సహించడానికి రూపొందించబడింది. రెండో ఎడిషన్‌లో ఎన్ఇఎస్టి పోటీ-ఆధారిత మోడల్ నుండి భాగస్వామ్య-ఆధారిత మోడల్‌కి మారింది. విద్యార్థులు తమ క్యాంపస్‌లలో సవాళ్లపై పరిశీలన చేయడానికి, ఫ్యాకల్టీ మెంటర్ల మార్గదర్శకత్వంలో, నోవార్టిస్ నిపుణుల నిర్మాణాత్మకమైనది మద్దతుతో పని చేయడానికి ప్రేరేపించబడ్డారు.

ఈ సంవత్సరం 33,000 వ్యక్తిగత రిజిస్ట్రేషన్లు, 24,000 టీమ్‌లు మరియు 7,000 కళాశాలలు పాల్గొన్నాయి, ఇది గత సంవత్సరం కంటే గణనీయంగా పెరిగింది.

విభిన్న మదుపు దశలలో పాల్గొన్న విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు, సమస్య పరిష్కారం, సహకారం మరియు నిజజీవిత ప్రభావాలను పరీక్షించబడ్డారు. ఫైనల్‌లో మూడు విజయవంతమైన టీమ్‌లు గుర్తింపబడినవి -- నోవా నెక్సస్ (ఐఐటి పట్నా), పార్జివల్ ప్రైమ్ (గోకరాజు రంగరాజు ఇనిస్టిట్యూట్ & ఐఐటి బొంబాయి), కోడీలు (విశ్వకర్మ ఇనిస్టిట్యూట్, పూణే). వీరి అందరికి మొత్తం బహుమతి ₹7,50,000 ఇవ్వబడింది. ఫైనలిస్టులు నోవార్టిస్ డెవలప్‌మెంట్ హబ్ ఇండియా వద్ద ప్రీ-ప్లేస్‌మెంట్ ఇంటర్వ్యూల కోసం కూడా ఎంపికకు అవకాశం పొందారు, గత ఎడిషన్‌లో ఒక విద్యార్థి నోవార్టిస్ ఉద్యోగిగా చేరిన ఉదాహరణ దీన్ని స్పష్టంగా చూపిస్తుంది.

సాధ్నా జోగ్లేకర్, నోవార్టిస్ డెవలప్‌మెంట్ హబ్ ఇండియా అధిపతి, మాట్లాడుతూ, "ఎన్ఇఎస్టి యువ ప్రతిభకు క్లినికల్ డెవలప్మెంట్‌లో నిజజీవిత సవాళ్లను ఎదుర్కొనే అర్హత కల్పించే వేదిక. శాస్త్రీయ ఆలోచన, డిజిటల్ సామర్థ్యాలు, వైవిధ్య దృక్పథాలు మరియు రోగులపై దృష్టి కలిగినప్పుడు, నిజమైన ఆరోగ్య సంరక్షణలో నూతనత ఉత్పన్నం అవుతుంది.

ఈ వేదిక ద్వారా విద్యార్థులు కేవలం సమస్యలను పరిష్కరించకపోగా, గ్లోబల్ పరిసరాల్లో పనిచేయడానికి కావలసిన మనోభావం, నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం అభివృద్ధి చేస్తారు."

ఎన్ఇఎస్టి 2.0 కేవలం పోటీ కేం కాకుండా, విద్యార్థుల కోసం నేర్చుకునే, సహకరించే మరియు సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకునే వేదికగా నిలిచింది. తెలంగాణ లైఫ్సైన్సెస్ సీఈఓ సర్వేశ్ సింగ్ పేర్కొన్నట్లు, ఈ కార్యక్రమం విద్యార్థులు, పరిశ్రమ మరియు పరిశోధన మధ్య అనుసంధానాన్ని పెంచుతుంది. నోవార్టిస్ ఇండియా ద్వారా ఎన్ఇఎస్టి 2.0, విద్యార్థుల ప్రతిభ మరియు పరిశ్రమ ఆధారిత నూతనత మధ్య తేడాలను తగ్గించడానికి, భవిష్యత్తుకి సిద్ధమైన ఆరోగ్య నూతనత వనరులను తయారుచేస్తుంది.

## భారతదేశంలో 2026 వేతనాలు 9.1 శాతం పెరుగుతాయి

న్యూఢిల్లీ ప్రకారం, అయాన్ సంస్థ నిర్వహించిన 2025-26 సర్వే ప్రకారం, భారతదేశంలో సగటు వేతనం 2026లో 9.1 శాతం పెరుగుతుందని అంచనా. ఇది 2025లో నమోదైన 8.9 శాతం వృద్ధి కంటే స్వల్పంగా ఎక్కువ. ఈ సర్వే 1,400 కి పైగా సంస్థల నుండి 45 పరిశ్రమల డేటాను విశ్లేషించి, దేశంలోని అత్యంత సమగ్ర వేతన అధ్యయనాల్లో ఒకటిగా నిలిచింది. ఈ అంచనాలు ఉద్యోగుల వేతనంలో స్థిరత్వం మరియు కొంత మార్పును సూచిస్తున్నాయి.

పరిశ్రమల వారీగా వేతన వృద్ధిలో తేడాలు కనిపిస్తున్నాయి. రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల ఉద్యోగులు అత్యధిక వృద్ధిని పొందే అవకాశం ఉంది. ఆటోమోటివ్, ఇంజనీరింగ్ డిజైన్, ఇంజనీరింగ్ ఉ మాన్యుఫాక్చరింగ్ మరియు రిటైల్ పరిశ్రమలలో సాధారణం కంటే కొంచెం ఎక్కువ వేతన వృద్ధి ఉంటుందని అంచనా. ఈ ట్రెండ్లు, భారతదేశ సంస్థలు సాంకేతికత, ఇంజనీరింగ్ మరియు కస్టమర్-ఫేసింగ్ నైపుణ్యాలను బలపరచడంపై దృష్టి సారిస్తున్నాయని సూచిస్తున్నాయి.

సర్వే ప్రకారం, ఉద్యోగుల మార్పిడి రేటు 2025లో 16.2 శాతానికి తగ్గింది, ఇది కోవిడ్ ముందు స్థాయికి దగ్గరగా ఉంది. 2024లో 17.7 శాతం, 2023లో 18.7 శాతంలో ఉన్న మార్పిడి రేటు గత మూడు సంవత్సరాలలో స్థిరంగా తగ్గుతోంది. ఇది మరింత లక్ష్యస్థాయిలో హైరింగ్, ఉద్యోగి నిమగ్నత, కెరీర్ మొబిలిటీ మరియు పని స్థిరత్వంపై దృష్టి పెరగడాన్ని సూచిస్తుంది. స్థిరమైన మరియు నిమగ్నత ఉన్న వర్క్‌ఫోర్స్‌తో, సంస్థలు భవిష్యత్తు-క్రిటికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి మరియు దృఢమైన ప్రతిభ పద్ధతులను నిర్మించడానికి సిద్ధంగా ఉంటాయి. భారతదేశం తాజా శ్రమ నియమాల ప్రకారం నోటిఫై అయ్యాయి.

ఇది సంస్థలను గత కొన్ని దశాబ్దాలలో అత్యంత ప్రధానమైన నియంత్రణ మార్పులను అనుసరించడానికి ప్రేరేపిస్తోంది. వేతన నిర్వచనాలు, విస్తరించిన సోషల్ సెక్యూరిటీ ప్రావిజన్లు, సంస్థలకు వేతన నిర్మాణాలను పునఃవ్యవస్థీకరించడానికి కారణమవుతున్నాయి. అయాన్ పరిష్కార నిపుణులు సూచించటంలా, ఈ మార్పులను స్పష్టంగా కమ్యూనికేట్ చేయడం, ఉద్యోగుల నమ్మకాన్ని మరియు స్థిరత్వాన్ని నిర్వహించడంలో కీలకంగా ఉంటుంది.

## గోద్రేజ్ ఎసిల 5 సంవత్సరాల వారంటీని హైలైట్




ముంబైలో గోద్రేజ్ ఎంటర్‌ప్రైజెస్ అప్లయెన్సెస్ బిజినెస్, దేవెన్ భోజనీ ని ఫీచర్ చేసిన తాజా డిజిటల్ ఫిల్మ్ ద్వారా తన ఎయిర్ కండీషనర్ల నమ్మకాన్ని మరియు పారదర్శకతను హైలైట్ చేసింది. ఈ ఫిల్మ్‌లో గోద్రేజ్ ఎసిలకు 5 ఏళ్ల సమగ్ర వారంటీని మరియు దాని లుక్‌చార్జ్-లేని విధానాన్ని చూపిస్తుంది టెక్నీషియన్ పర్యటన ఛార్జీలు, గ్యాస్ రీఫిల్ ఖర్చులు లేదా రిమోట్ మార్పిడి ఖర్చులు లేవు.

కథనం ఒక కొత్త ఎసి ఇన్‌స్టాలేషన్ సందర్భంలో, సాధారణ ఇంటీరియర్ సెట్‌లో విస్తరించుతుంది. గర్వంగా ఉన్న ఇంటి యజమాని తన గోద్రేజ్ ఎసిని సెటప్ చేస్తుంటే, అతని పొరుగింటి మిత్రుడు దేవెన్ భోజనీ, సలహాలతో వస్తాడు. సరదా, హ్యూమర్ మరియు నిజాయితీతో, ఈ సన్నివేశం అనవసర 'నిపుణుల' అభిప్రాయాలను గోద్రేజ్ ఎసి యొక్క నాణ్యమైన ఇంజనీరింగ్ మరియు వారంటీతో పోలుస్తుంది.

ఫిల్మ్ ప్రధానంగా వినియోగదారులకు గోద్రేజ్ ఎసిల శక్తివంతమైన, నమ్మకమైన శీతలీకరణను 5-ఏళ్ల వారంటీతో అందించే సామర్థ్యాన్ని గుర్తు చేస్తుంది. భారతదేశంలో వేసవికాలంలో వినియోగదారులకు విశ్వసనీయత మరియు శాంతి-మనసు విప్పిన అనుభవాన్ని ఇస్తుంది. ఈ విధంగా, గోద్రేజ్ ఎసిలను కొన్నప్పుడు అదనపు ఖర్చులు లేదా అనవసర సలహాల గురించి ఆందోళన అవసరం లేకుండా ఉంటుంది. గోద్రేజ్ అప్లాయెన్సెస్ మార్కెటింగ్ హెడ్ స్వాతి రాథి ప్రకారం, "వినియోగదారులు ఎయిర్ కండీషనర్లలో పనితీరు మరియు మనశాంతిని కోరుకుంటారు. ఈ ఫిల్మ్ రోజువారీ భారతీయ జీవితాన్ని హాస్యంతో చూపిస్తుంది. గోద్రేజ్ ఎసిలతో, వినియోగదారులకు పూర్తిగా నమ్మకమైన, అదనపు ఖర్చులు లేని సౌకర్యాన్ని అందిస్తున్నాము." డెంట్సు క్రియేటివ్ ఐసోబార్ సిఇఒ సాహిల్ షా ప్రకారం, "ప్రతీ అంశం వినియోగదారులకు సారూప్యతగా అనిపించేలా రూపొందించబడింది, కాబట్టి బ్రాండ్ సందేశం మరింత ప్రభావవంతంగా చేరుతుంది."

## చిన్న వ్యాపారాలకు యాక్సిస్ బ్యాంక్ నూతన శిక్షణ కార్యక్రమం

యాక్సిస్ బ్యాంక్, అడ్డా ఎడ్యుకేషన్‌తో కలిసి, వాణిజ్య బ్యాంకింగ్ సంబంధ మేనేజర్లకు ప్రత్యేకమైన హైర్-ట్రైన్-డిప్లాయ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలకు సమర్థవంతమైన సేవలు అందించడానికి, కొత్త ఉద్యోగులను కచ్చితమైన శిక్షణతో సిద్ధం చేస్తుంది. ఈ కార్యక్రమం సాధారణ శిక్షణా విధానాలకంటే వేర్వేరు విధానంలో నైపుణ్యాలను పెంపొందిస్తుంది, ప్రతి సంబంధ మేనేజర్ ప్రత్యేక వ్యాపార అవసరాలకు సరిపోయే విధంగా సిద్ధం అవుతారు.

కార్యక్రమంలో భాగంగా, ఉద్యోగులు ప్రాక్టీస్-ఆధారిత శిక్షణ, వాస్తవ జీవిత వ్యాపార పరిస్థితులను అనుకరించే సిమ్యులేషన్లు, కస్టమర్ ఇంగేజ్‌మెంట్ సన్నివేశాలు మరియు నియమావళి పరిచయాలు పొందుతారు. ఇది ఉద్యోగులను తక్షణమే ప్రామాణిక రోల్స్‌కు తగిన విధంగా సిద్ధం చేస్తుంది. అలాగే, కొత్త నియామకాల వలన వ్యాపార వృద్ధికి తోడ్పడేలా, కష్టపడి శిక్షణ పొందిన ప్రతీ ఉద్యోగి సమర్థవంతంగా వ్యవహరిస్తారు.

ఈ కార్యక్రమం ద్వారా యాక్సిస్ బ్యాంక్ తన ప్రతిభా వనరులను మరింత శక్తివంతం చేస్తుంది. గావీజుం రంగంలో ఉన్నత నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా, బ్యాంక్ భవిష్యత్తులో సేవా రంగ వృద్ధికి దోహదం చేస్తుంది. దేశ స్థాయిలో నైపుణ్య అభివృద్ధి లక్ష్యాలను అనుసరించి, ఈ కార్యక్రమం ఉద్యోగులకు భవిష్యత్తుకు తగిన అవకాశాలను కూడా అందిస్తుంది.

ఈ కార్యక్రమం ప్రత్యేకత ఏమిటంటే, ప్రతి సంబంధ మేనేజర్ వ్యవహార నైపుణ్యాలను, వ్యాపార ఉత్పత్తులు, విధానాలు మరియు నియంత్రణా పరిప్రేక్ష్యాలను అర్థం చేసుకోవడానికి పూర్తి అవగాహన పొందుతారు. విద్యార్థులు కేవలం సిద్ధాంత పాఠాలు నేర్చుకోవడమే కాకుండా, వాస్తవ క్లయింట్ సందర్భాలలో నిర్ణయాలు తీసుకోవడం, సమస్యలను పరిష్కరించడం మరియు కస్టమర్ అవసరాలను గుర్తించడం వంటి కీలక నైపుణ్యాలను అభ్యసిస్తారు.

## డబ్ల్యూడీ మేధో ఆధార నిల్వ విస్తరణ

వెస్ట్రన్ డిజిటల్ తాజాగా డబ్ల్యూడీ పేరుతో తన నిల్వ పరికరాల శ్రేణిని విస్తరించి, కృత్రిమ మేధస్సు ఆధారిత డేటా విస్ఫోటానికి తగిన కొత్త మార్గపటాన్ని ప్రకటించింది. ప్రపంచంలోనే అత్యధిక సామర్థ్యంతో నలభై టెరాబైట్ సామర్థ్య గల హార్డ్ డిస్క్ రూపకల్పనతో పాటు, భవిష్యత్తులో వంద టెరాబైట్ కంటే ఎక్కువ సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. రెండింతల వేగాన్ని అందించే వినూత్న సాంకేతికతలు, తక్కువ విద్యుత్ వినియోగంతో పనిచేసే పరికరాలు, అలాగే విస్తృత స్థాయి డేటా కేంద్రాలకు అనుకూల మేధో వేదిక పరిష్కారాలను పరిచయం చేసింది. వేగం, సామర్థ్యం, శక్తి పొదుపు మరియు సరళ విస్తరణ లక్ష్యాలతో రూపొందించిన ఈ మార్పులు, దేశీయంగా మరియు ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న డేటా అవసరాలను సమర్థంగా తీర్చేందుకు దోహదపడనున్నాయి.

## కన్ఫర్మ్‌టికెట్ - వేసవి ప్రయాణానికి నగదు ప్రోత్సాహం




కన్ఫర్మ్‌టికెట్ (ఇక్సిగో సమూహానికి చెందిన సంస్థ) వేసవి రైలు ప్రయాణాన్ని మరింత లాభదాయకంగా మార్చేందుకు పరిమిత కాలానికి ఒక శాతం నగదు తిరిగి చెల్లింపు ఆఫర్‌ను ప్రకటించింది. మే ముప్పై ఒకటివరకు యాప్ ద్వారా టికెట్లు బుక్ చేసిన ప్రయాణికులకు ఒక శాతం మొత్తాన్ని వారి డిజిటల్ పర్సులో జమ చేస్తారు; ఈ మొత్తంపై ఎలాంటి పరిమితి లేదు. జమ అయిన మొత్తాన్ని తొంభై రోజులలో తదుపరి బుకింగ్‌కు వినియోగించుకోవచ్చు, తద్వారా కుటుంబాలు, విద్యార్థులు మరియు విహారయాత్రికులు వరుస ప్రయాణాల్లో మరింత ఆదా చేసుకోగలరు. వేచి జాబితా అంచనా, ప్రత్యామ్నాయ ప్రయాణ సూచనలు, ప్రత్యక్ష రైలు స్థితి, తక్షణ రీఫండ్‌లు, సీటు లభ్యత హెచ్చరికలు వంటి సౌకర్యాలతో ఈ వేదిక ప్రయాణ అనుభవాన్ని సులభతరం చేస్తూ విశ్వసనీయతను పెంచుతోంది.

## హైదరాబాద్ పిడబ్ల్యు విద్యార్థులు జేఈఈ 99+ పర్సంటైల్



జేఈఈ మెయిన్ 2026 తొలి విడత పరీక్షలో హైదరాబాద్‌కు చెందిన ఫిజిక్స్ వాలా విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. సంభవ్ సురానా 99.94 శాతంకు పైగా ర్యాంకు సాధించగా, కిషోర్ సమన్య తల్లాప్రగడ మరియు శ్రీహాన్ తోట వంటి మరో తొమ్మిది మంది విద్యార్థులు 99 కంటే ఎక్కువ శాతం మార్కులు సాధించారు. దేశవ్యాప్తంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన ఈ పరీక్షలో వివిధ రాష్ట్రాల నుంచి కూడా ఉన్నత ఫలితాలు నమోదయ్యాయి. సాంకేతిక ఆధారిత శిక్షణ, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ కేంద్రాల ద్వారా అందించిన మార్గదర్శకత ఈ విజయాలకు కారణమని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. రాబోయే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు మరింత కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ గువాహాటి కొత్త టెక్ ఫ్యాక్టరీ ప్రారంభం




హైదరాబాద్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (హెచ్‌డిఎఫ్‌సి) బ్యాంక్ గువాహాటీలో తన కొత్త టెక్నాలజీ మరియు డిజిటల్ ఫ్యాక్టరీని ప్రారంభించింది. ఈ సౌకర్యం అస్సాంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి, ఆవిష్కరణ, నైపుణ్య శిక్షణను ప్రోత్సహించేందుకు ఉపయోగపడుతుంది. బ్యాంక్ స్థానిక నిపుణులను ఆకర్షించి కృత్రిమ మేధ, డిజిటల్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో కొత్త ఉత్పత్తులు రూపొందించడానికి, డిజిటల్ సేవలను విస్తరించడానికి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. అదనంగా విద్యార్థులకు శిక్షణా మరియు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందిస్తూ, బ్యాంకింగ్ మరియు ఫిన్టెక్ రంగంలో వృత్తిపరమైన పరిజ్ఞానం పొందే అవకాశాన్ని కల్పిస్తోంది.

## టాటా ఏఐజి వ్యక్తిగత ప్రమాద రక్షణకు కొత్త పాలసీ ప్రారంభం




టాటా ఏఐజి జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వ్యక్తిగత ప్రమాద రక్షణకు 'అక్సిడెంట్ సూపర్ గార్డ్ ప్లస్' ను ప్రారంభించింది. ఈ పాలసీ అనుకోని ప్రమాదాల వల్ల వచ్చే మరణం, స్థిరమైన మొత్తం లేదా భాగిక లోపం, ఆసుపత్రి ఖర్చులను, ప్రీ మరియు పోస్ట్ హాస్పిటలైజేషన్ కలవల్సిన కవర్‌ను కాపాడుతుంది. అదనంగా, లోన్ షీల్డ్, ఈఎంఐ రక్షణ, పిల్లల భవిష్యత్ విద్య, పెళ్లి ఖర్చు వంటి ఎంపికల కవర్స్ అందిస్తుంది. కుటుంబ సభ్యుల కోసం వ్యాపక రక్షణ, ఆర్థిక/చట్ట సలహాలు, లోపాల నిర్వహణ సేవలు కూడా అందించబడతాయి. ఈ పాలసీ వ్యక్తులు మరియు కుటుంబాల కోసం, గరిష్ట ఐదు సంవత్సరాల కాలపరిమితితో అందుబాటులో ఉంటుంది, ముఖ్యంగా ఉద్యోగులకు అదనపు రాయితీలు లభిస్తాయి.

## ఆమజాన్.ఇన్ ప్రోటీన్ వారం ఆవిష్కరణ

ఆమజాన్.ఇన్ ప్రపంచ ప్రోటీన్ దినాన్ని పురస్కరించుకుని "ప్రోటీన్ వారం" ప్రారంభించింది. ఈ సందర్భంగా, కస్టమర్లు వే ప్రోటీన్, ప్లాంట్ మరియు ఈస్ట్ ఆధారిత ప్రోటీన్, సప్లిమెంట్లు, ప్రోటీన్ బార్స్, రెడీ-టు-డ్రింక్ పానీయాలపై 45% వరకు రాయితీలు పొందవచ్చు. ముస్కుల్బ్లేజ్, ఐసోప్యూర్, ఆప్టిమం న్యూట్రిషన్, డైమాటైజ్, ట్రూబేసిక్స్ వంటి పేరొందిన బ్రాండ్ల ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో సులభంగా ఆర్డర్ చేసి, త్వరిత డెలివరీ లేదా ఎక్స్ప్రెస్ సర్వీసులతో పొందవచ్చు. వాడకంలో సౌకర్యవంతమైన మరియు ప్రతిదిన అవసరాలకు అనుగుణమైన ప్రోటీన్ ఎంపికలతో క్రీడాకారులు, జీవనశైలీ అనుసరించే వారందరికీ సరిపోయే విస్తృత శ్రేణి ఉత్పత్తులను ఆమజాన్ అందిస్తోంది.

## స్విగ్గీ డైన్‌ఔట్ జిఐఆర్‌ఎఫ్ 2026కు భువన్ బామ్ రాయబారి




స్విగ్గీ డైన్‌ఔట్ భారతదేశంలో అతిపెద్ద రీస్టారెంట్ ఫెస్టివల్ జిఐఆర్‌ఎఫ్ 2026ని ప్రారంభించింది. ఫిబ్రవరి 15, 2026 నుండి రెండు నెలల పాటు 60 క్రమాలకు పైగా నగరాల్లో 40,000 మంది ప్రసిద్ధ రీస్టారెంట్లలో 50% వరకు ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. ఈవెంట్ కోసం భువన్ బామ్ అధికారిక అంబాసిడర్‌గా చేరగా, అతని ప్రసిద్ధ బిబి కీ వైన్స్ పాత్రలతో ప్రత్యేక ప్రచారం "బిల్ హాఫ్. పార్టీ ఫుల్."లో ప్రదర్శించబడుతుంది. రీస్టారెంట్లలో భోజనం చేయడం సంతోషకరమైన అనుభవంగా మారుస్తూ, వినియోగదారులకు డైనింగ్‌లో తగ్గింపు, డైన్‌క్యాష్ రివార్డ్స్ మరియు ప్రత్యేక డీల్స్ అందించడం ద్వారా జిఐఆర్‌ఎఫ్ 2026 ప్రతి కస్టమర్ కోసం ఒక సమయానుకూల సంబరాన్ని అందిస్తుంది.

## ఇండియా టెక్ గ్లోబల్ విలువలో విభజన




భారతదేశం సుమారు \$4.2 ట్రిలియన్ ఆర్థికవ్యవస్థతో ప్రపంచంలో మూడవ అతిపెద్ద దేశంగా ఎదుగుతున్నది, అందులో టెక్నాలజీ ముఖ్యమైన ఇంజిన్‌గా పనిచేస్తోంది. భారత టెక్ పరిశ్రమ సుమారు \$300 బిలియన్ విభాగం, జిడిపీకి 7% సంతానం, \$200 బిలియన్ ఎగుమతులు, 58 లక్షల నేరుగా ఉద్యోగాలు కల్పిస్తోంది. అయితే, గ్లోబల్ టెక్ మార్కెట్ \$8.4 ట్రిలియన్ వరకు విస్తరించగా, భారత టెక్ కంపెనీలు గ్లోబల్ విలువ యొక్క 1% కన్నా తక్కువని మాత్రమే క్యాప్ చేసుకున్నాయి. భవిష్యత్తులో హైపర్‌స్కేల్ క్లౌడ్, సెమీకండక్టర్, డీప్ టెక్, ఏఐ-నేటివ్ సెక్టార్లలో అధిక వృద్ధి అవకాశాలు ఉన్నాయి. బిసిజి రిపోర్ట్ ప్రకారం, భారత టెక్ ఇన్వెస్ట్‌మెంట్, పరిశోధన మరియు అభివృద్ధి, ఏఐ, కొత్త ప్లాట్‌ఫాం, పాలసీ సపోర్ట్ ద్వారా ఈ సెక్టార్లలో భాగస్వామ్యం పెంచితే, గ్లోబల్ టెక్ విలువలో కీలక స్థానాన్ని పొందవచ్చు.






# నమస్తే షాలోమ్ ఇజ్రాయిల్ లో ప్రధాని మోడీ పర్యటన ఆరంభం

**మోదీ పర్యటనకు ఇజ్రాయెల్ మీడియా ఫ్రంట్‌పేజ్‌లో ప్రాధన్యం-పలు కీలక అంశాలపై ఇరు దేశాలు ఒప్పందం చేసుకుంటాయన్న ప్రధాని మోడీ-ధ్య ఉన్న శాశ్వత బంధాలను మరింత బలోపేతం**

**భారత ప్రధాని రాక తమను ఎంతో సంతోషపరిచిందన్న నెతన్యాహు**

**గాజా మారణహోమాన్ని మోదీ ప్రస్తావించాలని కాంగ్రెస్ నేత ప్రియాంక డిమాండ్**

న్యూఢిల్లీ : ద్వైపాక్షిక రక్షణ, వాణిజ్య సహకారాన్ని పెంపొందించేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇజ్రాయెల్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనపై ఇజ్రాయెల్ మీడియాలో ఆసక్తి కనిపిస్తోంది. ఆ దేశ ప్రముఖ మీడియా సంస్థ ది జెరూసలెం పోస్ట్ ఫ్రంట్ పేజ్‌లో ప్రచురించిన కథనమే అందుకు కారణం. నమస్తే అని హిందీ భాషలో.. షాలోమ్ అని హిబ్రూ భాషలో ప్రధాన శీర్షిక పెట్టి వార్త రాసింది.

ఇజ్రాయెల్ అధికారిక భాష హిబ్రూ. ఆ భాషలో షాలోమ్ అంటే శాంతి అని అర్థం. అలాగే ఎవరినైనా పలకరించడానికి కూడా ఆ పదాన్నే వాడతారు. ఆ పేపర్ ఎడిటర్ ఇన్ చీఫ్ జ్వికా క్లీన్.. బుధవారం ఎడిషన్ ఫ్రంట్ పేజ్‌ను ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. మోదీ అభివాదం చేస్తోన్న ఫొటోను ఆ కథనంలో వాడారు. అలాగే భారత్-ఇజ్రాయెల్ సంబంధాలకు సంబంధించిన వార్తలను షేర్ చేశారు.

భారత కాలమానం ప్రకారం సాయంత్రం నాలుగు గంటలకు ఇజ్రాయెల్‌లో మోదీ ల్యాండ్ అయ్యారు.. 2017లో మోదీ తొలిసారి ఆ దేశంలో పర్యటించారు. తాజాగా ఆ దేశ పార్లమెంట్ కెనెసెట్‌లో ప్రసంగించనున్నారు. ఇప్పటివరకు ఏ భారత ప్రధాని అక్కడి పార్లమెంట్ వేదికగా మాట్లాడలేదు. తాజా పర్యటనలో భాగంగా ఇరువురు ప్రధానులూ గాజా పరిస్థితితో పాటు పశ్చిమాసియాకు సంబంధించిన పలు అంశాలపైనా చర్చించనున్నారు. 41 వేల మంది ప్రవాస భారతీయులు ఇజ్రాయెల్‌లో ఉన్నారు. వారితో మోదీ సంభాషించే అవకాశం ఉంది.

నెతన్యాహు ఆహ్వానం మేరకు ఇజ్రాయెల్ పర్యటన : మోదీ

తన పర్యటన భారత్, ఇజ్రాయెల్ మధ్య ఉన్న శాశ్వత బంధాలను మరింత బలోపేతం చేస్తుందని మోదీ అభిప్రాయపడ్డారు. వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం కొత్త లక్ష్యాలను నిర్దేశిస్తుందని పేర్కొన్నారు. స్థిరమైన, సంపన్నమైన భవిష్యత్తు కోసం ఇరు దేశాల ఉమ్మడి దృక్పథాన్ని ముందుకు తీసుకువెళుతుందని తాను విశ్వసిస్తున్నానని అన్నారు. తన ప్రియమైన స్నేహితుడు నెతన్యాహు ఆహ్వానం మేరకు ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నానని తెలిపారు.

"సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆవిష్కరణ, వ్యవసాయం, నీటి నిర్వహణ, రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడి సహా వివిధ రంగాలలో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో చర్చలు జరిపేందుకు ఎదురు చూస్తున్నాను. ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై కూడా ఇద్దరు నాయకులం అభిప్రాయాలను పంచుకుంటాం. ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించిన తొలి భారత ప్రధానిగా నిలవనున్నాను. దీన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఇది ఇజ్రాయెల్, భారత్ మధ్య ఉన్న బలమైన పార్లమెంటరీ, ప్రజాస్వామ్య సంబంధాలను సూచిస్తుంది. ఇరుదేశాల మధ్య స్నేహాన్ని చాలా కాలంగా పెంచుతున్న ప్రవాస భారతీయులతో సంభాషించడానికి ఎదురు చూస్తున్నాను. " అని మోదీ పేర్కొన్నారు.

మోదీ పర్యటన చరిత్రాత్మకమైనది : ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

అలాగే భారత ప్రధాని మోదీ తమ దేశంలో రెండు రోజులపాటు



పర్యటించడంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పందించారు. మోదీ పర్యటనను చరిత్రాత్మకమైనదిగా అభివర్ణించారు. ఈ పర్యటనలో ఇరుదేశాల భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుంటుందని పేర్కొన్నారు. అలాగే మోదీని తన ప్రియమైన స్నేహితుడిగా అభివర్ణించారు. "బుధవారం ఉదయం జరిగిన క్యాబినెట్ సమావేశంలో నా ప్రియమైన స్నేహితుడు, భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన గురించి చర్చించాం. ఆవిష్కరణ, భద్రత, ఉమ్మడి వ్యూహాత్మక దృక్పథంలో ఇరుదేశాలు భాగస్వాములు. మోదీ, నేను వ్యక్తిగత స్నేహితులం. మేము తరచుగా ఫోన్‌లో మాట్లాడుకుంటాం. "అని నెతన్యాహు వ్యాఖ్యానించారు.

మోదీపై కాంగ్రెస్ విమర్శలు

మరోవైపు, మోదీ ఇజ్రాయెల్ పర్యటన వేళ కాంగ్రెస్ పార్టీ ఆయనపై తీవ్ర విమర్శలు చేసింది. ప్రపంచం మొత్తం మోదీ ప్రియమైన స్నేహితుడు, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును విమర్శిస్తోందని ఆరోపించింది. కానీ ప్రధాని మోదీ మాత్రం నైతిక పిరికితనం ప్రదర్శిస్తున్నారని మండిపడింది. ఈ మేరకు కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ సెక్రటరీ జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

"1960 మే 20న అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గాజాలో పర్యటించారు. అక్కడ యూఎన్ అత్యవసర దళంలోని భారత బృందాన్ని కలిశారు. 1981 నవంబర్ 29న భారత్ పాలస్తీనాకు సంఘీభావంగా ఒక స్మారక తపాలా బిళ్లను విడుదల చేసింది. 1988 నవంబర్ 18న పాలస్తీనాను దేశంగా భారత్ అధికారికంగా గుర్తించింది. అది వేరే యుగం. ఇప్పుడు భారత ప్రధాని మోదీ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును నిస్సందేహంగా ఆలింగనం చేసుకుంటున్నారు. నెతన్యాహు గాజాను శిథిలాలుగా, ధూళిగా మార్చారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో అక్రమ స్థావరాల విస్తరణకు కుట్ర పన్నుతున్నారు. యావత్ ప్రపంచం తన ప్రియమైన స్నేహితుడు నెతన్యాహును విమర్శిస్తుండగా మోదీ మాత్రం తన నైతిక పిరికితనాన్ని ప్రదర్శిస్తున్నారు." అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

అలాగే ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటనపై వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశిస్తూ మోదీ చేసే ప్రసంగంలో గాజాలో జరిగిన మారణహోమం గురించి ప్రస్తావిస్తారని, అలాగే బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. భారత్ ప్రపంచానికి సత్యం, శాంతి, న్యాయం వెలుగును చూపించడం కొనసాగించాలని కోరారు. ఈ మేరకు ప్రియాంక ఎక్స్‌లో పోస్టు పెట్టారు.



# 'న్యాయ వ్యవస్థలో అవినీతి'

**ఎన్‌సిఈఆర్ టి బుక్‌లో ఛాప్టర్-సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు-ఇది కచ్చితంగా న్యాయవ్యవస్థకు అపకీర్తి-ఈ అవకాశాన్ని ఎవ్వరికీ ఇవ్వబోం-సుప్రీం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ : ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి కొత్త సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్‌లో 'న్యాయ వ్యవస్థలో అవినీతి' అనే అధ్యాయాన్ని చేర్చడంపై సుప్రీం కోర్టు స్పందించింది. బుధవారం ఈ అంశాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించింది. ఇలాంటి అంశంపై సోషల్ సైన్స్ పుస్తకంలో అధ్యాయాన్ని చేర్చడం తీవ్ర ఆందోళనకర అంశమని దేశ సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. సీనియర్ అడ్వకేట్లు కపిల్ సిబాల్, అభిషేక్ ఎం సింఘ్వి ఈ అంశాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం పంచోలీలతో కూడిన ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. 8వ తరగతి పిల్లలకు న్యాయ వ్యవస్థలో అవినీతిపై పాఠాన్ని చెప్పబోతున్నారని, ఇది చింత కలిగించే అంశమని వారు తెలిపారు. బ్యూరోక్రసీ, రాజకీయాల్లో ఉన్న అవినీతి గురించి ఒక్క అంశాన్నీ ప్రస్తావించకుండా, కేవలం న్యాయవ్యవస్థలోనే అవినీతి జరుగుతోందని అన్నట్టుగా విద్యార్థులకు చూపించే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. దీన్ని సుమోటోగా స్వీకరించాలని సుప్రీంకోర్టు బెంచ్‌కు సిబల్, సింఘ్వి విన్నవించారు.

**ఉద్దేశపూర్వక, ప్రణాళికాబద్ధ చర్యలాగే కనిపిస్తోంది**

దీనిపై ఘాటుగా స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయవ్యవస్థకు అపకీర్తిని తెచ్చే అవకాశాన్ని తాను ఎవ్వరికీ ఇవ్వనని తేల్చి చెప్పారు. చట్టం తన పనిని తాను చేసుకుపోతుందని ఆయన స్పష్టం చేశారు. దేశ న్యాయ వ్యవస్థకు అధిపతిగా తన పనిని తాను చేశానని, న్యాయ వ్యవస్థలో అవినీతి అనే ఛాప్టర్‌ను సుమోటోగా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకున్నానని వెల్లడించారు. ఇలాంటి అంశంపై సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్‌లో ఛాప్టర్‌ను చేర్చడం అనేది ఉద్దేశపూర్వక, ప్రణాళికాబద్ధ చర్యలాగే కనిపిస్తోందని, దీనిపై ఇంకా ఎక్కువ మాట్లాడలేనని సీజేఐ అన్నారు. ఈ అంశాన్ని సుప్రీం కోర్టు దృష్టికి తీసుకొచ్చినందుకు కపిల్ సిబల్, అభిషేక్ ఎం సింఘ్విలను ఆయన అభినందించారు.

**ఎంత పెద్ద స్థానంలో ఉన్నవారైనా సరే, ఆ ఛాన్స్ ఇవ్వను**

"భారత న్యాయ వ్యవస్థ అధిపతిగా ఈ అంశంపై నాకు పూర్తి అవగాహన ఉంది. మేం ఒకరోజు పాటు ఎదురు చూస్తాం. న్యాయ వ్యవస్థలో అవినీతి అనే టాపిక్‌పై పాఠాన్ని చేర్చడం కచ్చితంగా యావత్ న్యాయ వ్యవస్థకు ఆందోళన కలిగించే అంశం. న్యాయవాదులతో పాటు న్యాయమూర్తులకూ ఇది చింతించే విషయం. దీనిపై నాకు చాలా కాల్స్, మెసేజ్‌లు వస్తున్నాయి. అందుకే ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరిస్తున్నాను. ఎంత పెద్ద స్థానంలో ఉన్న వారైనా సరే, న్యాయ వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే అవకాశాన్ని నేను ఎవ్వరికీ ఇవ్వను. చట్టం తన పనిని తాను చేసుకుపోతుంది" అనే కీలక కామెంట్స్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేశారు. భారత రాజ్యాంగపు మౌలిక స్వరూపానికి వ్యతిరేకంగా ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్ కనిపిస్తోందని న్యాయమూర్తి జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి వ్యాఖ్యానించారు.

**ఫిబ్రవరి 23నే విడుదలైన సోషల్ సైన్స్ పుస్తకం**

వాస్తవానికి ఎన్‌సీఈఆర్‌టీ 8వతరగతి కొత్త సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్ పార్ట్ -2ను ఈ ఏడాది ఫిబ్రవరి 23నే విడుదల చేశారు. 'ఎక్స్‌ప్లోరింగ్ సొసైటీ : ఇండియా అండ్ బియండ్' అనే టైటిల్‌తో ఈ బుక్ వచ్చింది. ఇందులోనే ది



రోల్ ఆఫ్ ది జ్యుడీషియరీ ఇన్ అవర్ సొసైటీ అనే వివాదాస్పద ఛాప్టర్ ఉంది. ఈ ఛాప్టర్‌లో జస్టిస్ డిలేయిడ్ ఈజ్ జస్టిస్ డినైడ్, కరప్షన్ ఇన్ ది జ్యుడీషియరీ అనే రెండు సెక్షన్లు ఉన్నాయి.

న్యాయవ్యవస్థలో అవినీతి, దేశంలో భారీగా పేరుకుపోయిన కోర్టు కేసులు, జడ్జీల కొరత, న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు వంటి అంశాలను ఈ ఛాప్టర్‌లో ప్రస్తావించారు. జడ్జీలకు ఒక ప్రవర్తనా నియమావళి ఉంటుందని, దాని ప్రకారం వాళ్లు కోర్టులో, బయట వ్యవహరించాల్సి ఉంటుందని ఈ ఛాప్టర్‌లో పేర్కొన్నారు. 1947లో జరిగిన భారత్ -పాక్ విభజన, జలియన్ వాలా బాగ్ ఉదంతం వంటి అంశాలపైనా ఈ పుస్తకంలో కొత్త కోణంలో విశ్లేషణను అందించారనే చర్చ జరుగుతోంది. దీని విక్రయాలు ఫిబ్రవరి 24న మొదలయ్యాయి. ఇక ఎన్‌సీఈఆర్‌టీ 8వతరగతి సోషల్ సైన్స్ బుక్ పార్ట్ 1ను 2025 జులైలో విడుదల చేశారు. ఈ పాత సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్‌లో న్యాయ వ్యవస్థ నిర్మాణ స్వరూపం,కోర్టుల పాత్ర అనే అంశాలను మాత్రమే ప్రస్తావించారు.



# పాత నేతలు శాశ్వతంగా ఉండలేరు

**కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిందే- కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కీలక వ్యాఖ్య-మంత్రి పదవులివ్వాలన్న కొత్త ఎమ్మెల్యేల డిమాండ్‌కు పూర్తి మద్దతు**

బెంగుళూరు : కర్ణాటక మంత్రివర్గంలోకి కొత్త రక్తానికి అవకాశం కల్పించాలని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. పాత తరం నాయకులు ఎప్పటికీ కొనసాగలేరని, పార్టీ భవిష్యత్తు కోసం తాజా ఆలోచనలు అవసరమని పేర్కొన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో పాల్గొన్న శివకుమార్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. తొలిసారి ఎన్నికైన ఎమ్మెల్యేలకు కేబినెట్లో స్థానం కల్పించాలన్న డిమాండ్‌కు మద్దతు తెలిపారు.

తన కేబినెట్ సహచరుడు హెచ్సీ మహాదేవప్ప చేసిన దళిత ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాష్ట్రంలో నాయకత్వ మార్పు గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని శివకుమార్ తెలిపారు. మహాదేవప్ప చేసిన వ్యాఖ్యలను వినినట్లు చెప్పారు. ఆయన హైకమాండ్‌కు దగ్గరగా ఉంటారని, మార్పునకు సంబంధించి మంత్రి మహదేవప్ప వద్ద సమాచారం ఉండి ఉంటుందని తెలిపారు. అందుకే దళిత నాయకుడు ముఖ్యమంత్రి కావాలని వ్యాఖ్యలు చేసి ఉంటారని అన్నారు. కానీ తన దగ్గర మాత్రం ఎలాంటి సమాచారం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా మంత్రుల వ్యాఖ్యలపై నిశ్శబ్దంగా ఉన్నారన్న విమర్శలపై శివకుమార్ స్పందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలను నియంత్రించాల్సింది ముఖ్యమంత్రే అని తెలిపారు. పార్టీకి సంబంధించిన విషయాలను తాను ఎప్పటికప్పుడు అధిష్ఠానంతో చర్చిస్తూ వస్తున్నానని తెలిపారు.

**దిల్లీకి వెళ్తా- అందులో కొత్త ఏం లేదు : డీకే**

తనను, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను దిల్లీకి పిలిచారనే వార్తలపై స్పందిస్తూ, తనకు ఎలాంటి కాల్స్ రాలేదని స్పష్టం చేశారు. తన శాఖకు సంబంధించిన పనుల కోసం దిల్లీకి వెళ్లాల్సి ఉందని శివకుమార్ తెలిపారు. మంత్రి సతీశ్ జార్ఖిహొళి సీనియరు నాయకుడని, తనతో కలిసి కార్యాధ్యక్షునిగా సేవలు అందించారని పేర్కొన్నారు. వారానికి ఒకసారైనా తామిద్దరం మాట్లాడుకుంటామన్నారు. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడమే మా నాయకులందరి ఏకైక అజెండా అని చెప్పారు.

"నేను దిల్లీకి వెళ్తాను. దాని గురించి కొత్తగా ఏదైనా ఉందా? నేను ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు. నేను అనేక విద్యా సంస్థలను నిర్వహిస్తున్నా. ఆ విషయాలకు సంబంధించి నేను దిల్లీకి వెళ్తున్నా. హైకమాండ్ నాయకులను కూడా కలుస్తాను. అలాగే రాహుల్ గాంధీ, సోనియా గాంధీను కూడా కలుస్తా. ఇక మల్లికార్జున ఖర్గే ఇక్కడ బెంగళూరులో ఉంటారు. నేను ఆయనను ఇక్కడ కలుస్తాను' అని డీకే తెలిపారు.

మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో, తమకూ అవకాశం కల్పించాలని కోరుతూ తొలిసారి ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎం సిద్ధరామయ్య, శివకుమార్ సహా పార్టీ అధిష్ఠానానికి లేఖ రాశారు. ఈసారి 38 మందిని కొత్తగా అసెంబ్లీకి పంపడం ద్వారా ప్రజలు యువ నాయకత్వం కోరుకుంటున్నారని, ఆ మేరకు కనీసం నూతనంగా ఎన్నికైన ఐదుగురికి మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. కొత్త ఎమ్మెల్యేల డిమాండ్‌కు పూర్తి మద్దతు ప్రకటించిన శివకుమార్ కేబినెట్‌లోకి కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

**ఐదేళ్లు నేనే సీఎంగా ఉంటా!**

గతేడాది, నవంబర్ 20తో కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో సగం పూర్తి చేసుకుంది. దీంతో ముఖ్యమంత్రి పదవీపై గత కొద్దిరోజులుగా టాక్ నడుస్తోంది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా అంగీకారానికి వచ్చారని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, ఈ ఊహాగానాలను సిద్ధరామయ్య ఖండించారు. ఐదేళ్లు తానే సీఎంగా ఉంటానని పలుమార్లు స్పష్టం చేశారు. అదే సమయంలో డీకే కూడా ఈ విషయంపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని అనేక సార్లు చెప్పారు.

# మరోసారి భారత్ టార్గెట్

**సోలార్ ఉత్పత్తులపై ఏకంగా 126 శాతం సుంకాలు-అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ షాకింగ్ నిర్ణయం-కొద్ది రోజుల కిందటే భారత్‌పై విధించిన భారీ సుంకాల్ని తగ్గిస్తున్నట్లు ప్రకటన-తాజాగా మళ్లీ భారీ సుంకాలకు నిర్ణయం-మళ్లీ చర్చనీయాంశంగా మారిన మధ్యంతర వాణిజ్య ఒప్పందం**



వాషింగ్టన్ : కొద్ది రోజుల కిందటే భారత్- అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. రెండు దేశాలు దీనిపై ప్రకటన చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో వెల్లడించగా.. దీనికి ప్రతిగా భారత ప్రధాని నరేంద్ర మోదీ భారత ప్రజల తరఫున ధన్యవాదాలు కూడా తెలిపారు. ఈ క్రమంలోనే భారత్‌పై గతంలో అమెరికా విధించిన 50 శాతం వరకు దిగుమతి సుంకాల్ని.. 18 శాతానికి తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. ఇక్కడ ఊరట కలిగిందనుకునేలోపే ఇప్పుడు యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ మరో షాక్ ఇచ్చారు. భారత్ నుంచి వెళ్లే సోలార్ ఉత్పత్తులపై ప్రాథమికంగా 126 శాతం దిగుమతి సుంకాల్ని విధిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫారెన్ సబ్సిడీల ఆధారంగానే రేటు నిర్ణయించినట్లు వెల్లడించారు.

ఇక్కడ భారత ప్రభుత్వం ప్రధానంగా సోలార్ తయారీ రంగంలో అన్యాయంగా సబ్సిడీలు ఇస్తుందని.. దీంతో అమెరికా స్థానిక తయారీదారులు తీవ్రంగా నష్టపోతున్నారని అమెరికా వాణిజ్య విభాగం ఆరోపిస్తోంది. అంటే భారత్ నుంచి వెళ్లే సోలార్ ఉత్పత్తుల ధరలు.. అమెరికాలో కంటే తక్కువగా ఉన్నాయని చెబుతోంది. ఈ నేపథ్యంలో భారత్‌తో పాటే మరో రెండు దేశాలపైనా ట్రంప్ బాంబ్ పేల్చారు. ఇండోనేసియా నుంచి అమెరికాకు వచ్చే సోలార్ ఉత్పత్తులపై 86 శాతం నుంచి 143 శాతానికి, లావోస్‌పై 81 శాతానికి దిగుమతి సుంకాల్ని పెంచుతున్నట్లు వెల్లడించారు.

ట్రంప్ తాజా ప్రకటనతో అమెరికాకు సోలార్ ఉత్పత్తుల్ని ఎగుమతి చేసే భారతీయ కంపెనీలపై తీవ్ర ప్రభావం పడనుందని చెప్పొచ్చు. ఈ క్రమంలోనే ఈ రంగంలో కార్యకలాపాలు నిర్వర్తిస్తున్న భారత కంపెనీలు వారీ ఎనర్జీస్, విక్రమ్ సోలార్, ప్రీమియమ్ ఎనర్జీస్ షేర్లు బుధవారం (ఫిబ్రవరి 25) సెషన్లో భారీగా పతనం అయ్యాయి. ఇంట్రాడేలో ఇవన్నీ 10 శాతం వరకు కుదేలవగా.. వీటిల్లో ఇన్వెస్ట్ చేసిన వారికి భారీగా నష్టాలు వచ్చాయని చెప్పొచ్చు.

భారత్, ఇండోనేసియా, లావోస్ దేశాల నుంచే అమెరికాకు దిగుమతి అయ్యే ప్యానెల్స్, సెల్స్ వంటి సోలార్ దిగుమతుల విలువ 4.5 బిలియన్ డాలర్లు అని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అమెరికా ఫస్ట్‌కు తొలి ప్రాధాన్యం ఇస్తున్న ట్రంప్.. దానికి అనుగుణంగానే ఇలా సుంకాలు విధిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే.. స్థానికంగా తయారీని ప్రోత్సహిస్తున్నారు. ఇప్పుడు సుంకాలు పెంచడం వల్ల భారత్ సహా మరో రెండు దేశాల నుంచి వచ్చే సోలార్ ఉత్పత్తులపై అమెరికా వినియోగదారులు ఎక్కువ చెల్లించాల్సి వస్తుంది.

ఒకవైపు ట్రంప్.. ప్రపంచ దేశాలపై విధించిన భారీ సుంకాల్ని.. అమెరికా సుప్రీం కోర్టు రద్దు చేసింది. తర్వాత వెంటనే మళ్లీ ట్రంప్.. ప్రపంచ దేశాలపై 10 శాతం దిగుమతి సుంకాల్ని విధించారు. తర్వాత 15 శాతానికి పెంచారు. ఇప్పుడు భారత్ నుంచి వెళ్లే సోలార్ ప్రొడక్ట్స్‌పై సుంకాల్ని పెంచడం కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.

**అమెరికా-ఇరాన్ ఉద్రిక్తత..**

# ఇరకాటంలో భారత్ వైద్య విద్యార్థులు!

**భారతీయులంతా వీలైనంత త్వరగా ఇండియాకు చేరుకోవాలన్న సర్కారు-ఉన్నపళంగా దేశం నుంచి నిష్క్రమించడం అంత తేలికైన పని కాదంటున్న విద్యార్థులు**



టెహ్రాన్ : అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ లోని భారతీయులకు కేంద్ర ప్రభుత్వం అత్యవసర మార్గదర్శకాలు జారీ చేసింది. అక్కడి విద్యార్థులు, పౌరులు వీలైనంత త్వరగా అందుబాటులో ఉన్న వాణిజ్య విమానాలు ద్వారా స్వదేశానికి తిరిగి రావాలని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కోరింది. ఈ నేపథ్యంలో అక్కడి వైద్య విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్చి ప్రారంభంలో ఇరాన్ లోని మెడికల్ వర్సిటీల్లో కీలక పరీక్షలు జరగాల్సి ఉంది. వర్సిటీ నిర్వహించే ఈ మెడికల్ డిగ్రీ పరీక్షలకు హాజరు కాకపోవడం వల్ల విద్యార్థుల గ్రాడ్యుయేషన్ చదువులు తీవ్రంగా ప్రభావితం అవుతాయి. దాదాపు 1000 నుంచి 1,500 మంది భారతీయ వైద్య విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారు.

వీరిలో ఎక్కువ మంది జమ్మూ కాశ్మీర్ నుంచి వచ్చిన వైద్య విద్యార్థులే ఉన్నారు. ఇరానియన్ వర్సిటీల్లో వీరంతా చదువుతున్నారు. భారత్ పిలుపు వారి వర్సిటీ పరీక్షల షెడ్యూల్‌కు విరుద్ధంగా ఉండటంతో.. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని అక్కడి భారత వైద్య విద్యార్థులు ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇరాన్ నుంచి భారత్‌కి తిరిగి వస్తాం. కానీ మా పరీక్షలు మార్చిలో జరగాల్సి ఉంది. వాటి వాయిదాపై ఎలాంటి స్పష్టత లేదు. మేము పరీక్షలను మిస్ అయితే అది మా అకడమిక్ ఇయర్‌ను ప్రభావితం చేస్తుంది. మా పరీక్షలు వాయిదా పడితే, మేము వీలైనంత త్వరగా భారత్‌కు వస్తామని సోషల్ మీడియా వేదికగా ఇరాన్‌లోని భారతీయ వైద్య విద్యార్థి బిలాల్ భట్ తెలిపాడు. ఆకాశంలో విమానాలు నిత్యం చక్కర్లు కొడుతున్నాయి. ఏ క్షణం ఏం జరుగుతుందో అన్న అనిశ్చితి చాలా మంది విద్యార్థులను, వారి కుటుంబాలను ఆందోళనకు గురి చేస్తుందని తెలిపాడు. మరో విద్యార్థి ముసాఫిద్ కూడా ఇలాంటి భయాలనే వ్యక్తం చేశాడు. విమానాలు నడుస్తున్నాయి. కానీ ఎప్పుడు ఏం జరుగుతుందో మాకు తెలియదు. మా ఏకైక ఆందోళన భద్రత, మా చదువులు. విదేశాలలో ప్రొఫెషనల్ డిగ్రీలు చదువుతున్న చాలా మంది ఎదుర్కొంటున్న సందిగ్ధతను ఇదేనని అన్నాడు.

ఈ క్రమంలో ఇరాన్‌లో ప్రస్తుతం ఉన్న భారతీయ విద్యార్థుల భద్రత, విద్యా భవిష్యత్తు కోసం ఆల్ ఇండియా మెడికల్ స్టూడెంట్స్ అసోసియేషన్ జమ్మూ కాశ్మీర్ యూనిట్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసింది. ఇరాన్ నుంచి భారతీయ విద్యార్థులను స్వదేశానికి రావాలన్న సూచనపై ఐమ్సా జమ్మూ, కాశ్మీర్ యూనిట్ అధ్యక్షుడు మొహమ్మద్ మోమిన్ ఖాన్ మాట్లాడుతూ.. టెహ్రాన్‌లోని భారత హైకమిషన్ ఈ సలహా జారీ చేసింది. అందులో వారు తమ పౌరులను తిరిగి భారత్‌కు రావాలని కోరారు. అయితే మార్చి 5న వర్సిటీ పరీక్షలు జరగనున్నాయని విద్యార్థుల నుంచి మాకు సమాచారం అందింది. కొంతమంది విద్యార్థులు ఇప్పటికే భారత్‌కి చేరుకున్నారు. కాబట్టి వారు తిరిగి రావడం సాధ్యం కాదు. ప్రస్తుత పరిస్థితి చాలా ఉద్రిక్తంగా ఉంది. వారి తల్లిదండ్రులు కూడా చాలా ఆందోళన చెందుతున్నారని అన్నారు.

**ఇరాన్ పరీక్షల షెడ్యూల్ ఇదే..**

ఇరాన్ మెడికల్ ఎడ్యుకేషన్ సిస్టమ్ ప్రకారం ప్రభుత్వ ప్రాథమిక శాస్త్రాలు (ఓలుమ్-ఇ-పాయే) పరీక్ష, ప్రీ-ఇంటర్న్‌షిప్ పరీక్ష మార్చి 5న జరగనున్నాయి. ఈ పరీక్షల ఫలితాలు విద్యార్థి ప్రీ-క్లినికల్ అధ్యయనం నుంచి క్లినికల్ శిక్షణ, ఆసుపత్రి పోస్టింగ్‌ల వరకు పురోగతి సాధించేందుక ఉపయోగపతాయి. ఈ పరీక్షలు సంవత్సరానికి రెండుసార్లు మాత్రమే జరుగుతాయి. వాటిని రాయలేకపోతే మరో ఆరు నెలల వరకు ప్రమోషన్ కోల్పోయే అవకాశం ఉంది. దీని వల్ల వారి ఐదున్నర సంవత్సరాల మెడికల్ డిగ్రీ మరింత ఆలస్యం అవుతుంది.

# భారత్‌కు భారీగా చమురు..

**సూపర్ ట్యాంకర్‌లను రంగంలోకి దింపిన**



న్యూఢిల్లీ : వెనెజువెలా తన చమురు ఎగుమతులను వేగవంతం చేసింది . ఇందులో భాగంగా భారత్‌కు భారీగా చమురు పంపేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. దీనికోసం 2 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును మోసుకెళ్లే సూపర్ ట్యాంకర్లను రంగంలోకి దింపినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. అమెరికాతో ఒప్పందం తర్వాత వెనెజువెలా చమురు వాణిజ్యంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయని రాయిటర్స్ పేర్కొంది. దాని ప్రకారం.. చమురుకు సంబంధించి అమెరికాతో ఒప్పందం ప్రారంభమైన తర్వాత నుంచి వెనెజువెలా చమురు వ్యాపార సంస్థలు వెనెజువెలా నుంచి చమురు ఎగుమతుల కోసం మొట్టమొదటిసారి వెరీ లార్జ్ క్రూడ్ ఆయిల్ క్యారియర్‌లను ను అద్దెకు తీసుకున్నాయి. దీంతో భారత్‌కు డెలివరీలు గణనీయంగా పెరుగుతాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి. జనవరి నుంచి ట్రేడింగ్ సంస్థలు విటోల్, ట్రాఫిగురాలు ఈ చమురు ఎగుమతులు చేస్తున్నాయి. వెనెజువెలాకు చెందిన ప్రభుత్వ చమురు సంస్థ నిర్వహిస్తున్న జోస్ టెర్మినల్‌లో నిస్సోస్ కీ, నిస్సోస్ క్రైత్సోస్, అర్జానా అనే మూడు నౌకలకు మార్చిలో లోడింగ్ కోసం స్లాట్లను కేటాయించారు. ఈ మూడు భారత్‌కు రానున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో వెనెజువెలా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను ప్రారంభించిందని ఇటీవల అధికార వర్గాలను ఉటంకిస్తూ మీడియాలో కథనాలు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, ప్రైవేట్ రిఫైనరీ హెచ్ఎంఈఎల్‌లు చెరో ఒక మిలియన్ బ్యారెళ్ల చొప్పున చమురు కొనుగోలు చేశాయని అధికార వర్గాలు తెలిపాయి.



# "నా జీవితంలో అతి పెద్ద తప్పు"

**ఎప్‌స్టీన్ ఇష్యూపై బిల్ గేట్స్ క్షమాపణలు**

న్యూఢిల్లీ : అమెరికాలో జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబంధించిన వ్యవహారంపై బిల్ గేట్స్మ రోసారి వివరణ ఇచ్చారు. తనతో ఎప్‌స్టీన్ మధ్య జరిగిన సమావేశాలపై వస్తున్న విమర్శల నేపథ్యంలో.. గేట్స్ ఫౌండేషన్ ఉద్యోగులతో అత్యవసర సమావేశం అయ్యారు. ఎప్‌స్టీన్‌తో గడిపిన సమయంపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ.. "నేను జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో కలిసి గడిపిన ప్రతి నిమిషాన్ని బాగా విచారిస్తున్నాను. అది నా జీవితంలో చేసిన అతి పెద్ద తప్పు" అని స్పష్టం చేశారు. ఫౌండేషన్ ఉద్యోగులను కూడా ఆ సమావేశాల్లోకి తీసుకురావడం చాలా పెద్ద పొరపాటు అని అంగీకరించారు. ఈ వ్యవహారంలో గేట్స్ ఫౌండేషన్ కు క్షమాపణలు తెలియజేసారు. ఆ నిర్ణయం వల్ల ఫౌండేషన్ సిబ్బంది, తన కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. ఈ మేరకు బిల్ గేట్స్ ఓ లేఖ విడుదల చేసారు.

"ఈ విషయం వల్ల ఫౌండేషన్‌లోని మా టీమ్ సభ్యులు, కుటుంబం, ఇతరులు ఇబ్బందులకు గురయ్యారని నాకు తెలుసు. వారందరికీ నా హృదయపూర్వక క్షమాపణలు" అని గేట్స్ తెలిపారు. తన చర్యల వల్ల సంస్థ ప్రతిష్ఠ దెబ్బతిన్నదని అంగీకరిస్తూ, బాధ్యత తనదేనని పేర్కొన్నారు. అయితే, ఎప్‌స్టీన్‌తో జరిగిన సమావేశాల్లో తాను ఎలాంటి అక్రమ కార్యకలాపాల్లోనూ పాల్గొనలేదని ఆయన స్పష్టం చేశారు. "ఆయన చుట్టూ ఉన్న మహిళలు లేదా బాధితులతో నేను ఎప్పుడూ సమయం గడపలేదు. నేను ఎలాంటి అనైతిక విషయాలు చూడలేదు, చేయలేదు" అని స్పష్టం చేసారు. అయితే ఇద్దరు రష్యా మహిళలతో ఎఫైర్ ఉందనే విషయం నిజమేనని బిల్ గేట్స్ ఒప్పుకోవడం గమనార్హం. ఎప్‌స్టీన్ వ్యవహారంలో బిల్ గేట్స్ పై ప్రపంచ వ్యాప్తంగా వెల్లువెత్తున్న నిరసనలు, గేట్స్ ఫౌండేషన్ కు మాయను తెచ్చి పెట్టాయనేది నిజం. ఫౌండేషన్ విలువలకు, సంస్థ లక్ష్యాలకు పూర్తిగా వ్యతిరేకమైన గేట్స్ చర్యపై అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బిల్ గేట్స్ తాజా ప్రకటనతో.. తాను చేసింది ఎంత పెద్ద తప్పో అంగీకరించినట్లయింది.




# అగ్రకులాల ఆగడాలనను అరికట్టాలి



- ప్రచారంలో కాదు.. పాలనలో సామాజిక న్యాయం చూపండి
- బీసీలపై దాడి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- బీసీల రక్షణ చట్టం తీసుకురావాలి
- అగ్రకులాల దాడులు ఆపకపోతే తిరుగుబాటు తప్పదు
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: తెలంగాణలో సామాజిక న్యాయానికి మేమే చాంపియన్ అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై దాడి చేస్తున్నవారిపై ఎందుకు కఠినంగా వ్యవహరించడం లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలాగే బీసీల రక్షణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం బీసీ భవన్‌లో బీసీ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ నాగర్ కర్నూల్ లో కుమ్మర గ్రామంలో రజకులపై దాడి జరిపిన వారిని వెంటనే 8 మందిని అరెస్టు చేసి జైలుకు పంపాలి కఠిన శిక్ష విధించాలి. బిసి బృందం. పర్యటన దీక్షకు మద్దతు తెలిపారు. రోజురోజు రాష్ట్రంలో బీసీలపై అగ్ర కులాల దాడులు దౌర్జన్యాలు పెరిగాయని వీటిని అరికట్టడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని లేకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన జరుగుతుందని హెచ్చరించారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా అగ్రకులాల దాడులలో రెండు నెలల పసిపాప మృత ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్న నేపథ్యంలో, బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని కోరుతూ బీసీ ఉద్యమ నేత ఆర్. కృష్ణయ్య జిల్లాలో మంగళవారం పర్యటించారు. నాగర్ కర్నూల్ లో బాధితులు జరుపుతున్న దీక్షను 14 బి.సి సంఘాల నాయకులూ 200 మంది నాయకులూ కార్యకర్తలు 40 కార్లలో వెళ్ళి బాధితులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై తక్షణమే నిష్పాక్షిక, వేగవంతమైన దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ దారుణమైన క్రూరమైన సంఘటన చుస్తే గతంలో కారంచేడు, చుందూరు, నీరుకొండ దుర్ఘటనలు గుర్తుకొస్తున్నాయన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ పెద్ద ఎత్తున ఏకమై ఉద్యమించే ఎదురు తిరిగి సమయం ఆసన్నమైందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో నిన్న ఆర్. కృష్ణయ్య,బి.సి సంఘ నాయకులూ స్వయంగా నాగర్కర్నూలు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యుల వేదనను తెలుసుకుని సంఘీభావం ప్రకటించిన వారు "చిన్నారి ప్రాణం కోల్పోయిన ఈ విషాదాన్ని సాధారణ ఘటనగా చూడరాదు. ఇది రాక్షస చర్య ఇది సమాజ మనస్సాక్షిని కదిలించిన సంఘటన" అని విమర్శించారు. రాష్ట్రంలో పరిపాలన ప్రజాస్వామ్యయుతంగా, చట్టబద్ధంగా జరగడం లేదు. మొత్తం ప్రభుత్వ వ్యవస్థలాన్ని ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ అధికారుల్లో ఎమ్మెల్యే చెప్పినట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం రాజ్యాంగ విరోదం. ఇది గతంలో ఎప్పుడు దేశంలో ఎక్కడా కూడా ఇలాంటి రాజ్యాంగ విరుద్ధ చర్యలకు ముఖ్యమంత్రులు పాల్పడలేదన్నారు. ఘటనపై ఎటువంటి రాజకీయ లేదా స్థానిక ప్రభావాలు లేకుండా పారదర్శక దర్యాప్తు జరపాలని, అవసరమైతే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నియమించాలని ఆర్.కృష్ణయ్య సూచించారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం సహా వర్తించే అన్ని కఠిన చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రోజు రోజుకు రాష్ట్రంలో అగ్ర కులాలు రేచ్చిపోతూ బి.సి.లపై దాడి చేస్తూ విధ్వంసాలకు పాల్పడుతున్నారని దీనిని అరికట్టడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున తిరుగుబాటు జరుగుతుందని హెచ్చరిస్తున్నాం. గత నాలుగు నెలలుగా బి.సి.లపై దళితులపై బలహీనవర్గాలపై దాడులు, దౌర్జన్యాలు జరుపుతూ విధ్వంసం జరుగుతుందని ఇది ఆపకపోతే కులాల మధ్య విష వాదాలు పెరిగి అంతర్యుద్ధం జరుగుతుందని హెచ్చరించారు. ఇటీవల నల్గొండ జిల్లాలో సర్పంచ్ ఎన్నికలు సందర్భంగా నామినేషన్ వేయకుండా దౌర్జన్యం చేశారు. అలాగే నిజామాబాద్ లో వడ్డెర పై కుడా బి.సి.లపై దౌర్జన్యాలు జరిగాయి. సూర్యాపేట జిల్లాలో దళితులపై దాడులు జరిగాయి. అలాగే కరీంనగర్ జిల్లాలో నయి బ్రాహ్మలపై దౌర్జన్యం చేశారు. అలాగే గద్వాల్, వికారాబాద్ జిల్లాలోదాడులు, దౌర్జన్యాలు జరిగాయి. ఇలా చాలా చోట్ల దాడులు జరుగుతున్నాయి. 24 నెలలు నిండిన పసిబిడ్డని నిర్లక్ష్యంగా దురహంకారంతో హత్య చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. నిందితులని తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించి నష్టపరి హారాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. బి.సి.లు దీనిని ఆత్మ గౌరవ పోరాటంగా ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ర్యాగ అరుణ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్, రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ?? లేదంటే ఒక కులానికి నాయకుడా అని ప్రశ్నిందారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ.1 కోటి ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలోని ఒక అర్హుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశాడు. అదనంగా డబుల్ బెడ్రూమ్ గృహ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని, పిల్లల భవిష్యత్తు కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని సూచించారు. ఘటనకు సంబంధించి బాధ్యత వహించిన స్థానిక ప్రజాప్రతినిధులపై విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్తో సహా పరిపాలనా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం మాట్లాడుతూ, వెనుకబడిన తరగతులపై జరుగుతున్న దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ వర్గాలకు కూడా ప్రత్యేక రక్షణ చట్టం అవసరమని, ఈ ఘటనను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సమగ్ర చట్టసవరణలపై ఆలోచించాలన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశాడు. ఈ ప్రతినిధి వర్గంలో నీలం వెంకటేష్, జిల్లపల్లి అంజి, సతీష్, రాందేవ్, భీం రాజు, శివ కుమార్ యాదవ్, అంజి గౌడ్ తదితర నాయకులూ పాల్గొన్నారు.

## డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు పెంచాలి



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: డెస్క్ జర్నలిస్టుల అక్రెడిటేషన్లు కార్డులను పెంచాలని,అర్హులైన డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులివ్వాలని పలు జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేశాయి. డెస్క్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లోని గన్ పార్కు నుండి నాంపల్లి చాపల్ రోడ్డులోని మీడియా అకాడమీ వరకు జర్నలిస్టుల ర్యాలీ జరిగింది. అనంతరం జర్నలిస్టులు మీడియా అకాడమీ ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్),టీయూడబ్ల్యూజే-143 సంఘాల నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మీడియా అక్రెడిటేషన్ల విషయంలో ఘోర వైఫల్యం చెందిందని, రెండేండ్లు జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి తెచ్చుకున్న పాత్రికేయులకు స్వరాష్ట్రంలో అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేవని, జర్నలిస్టు గర్తింపు కోసం రోడ్డెక్కి ఆందోళన చేయాల్సి దుస్థితి ఏర్పడిందని అన్నారు. గత ప్రభుత్వం 23 వేల అక్రెడిటేషన్ కార్డులిస్తే...ఈ ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి 44 వేల కార్డులిస్తామని ప్రకటించిందని, అనేక కఠినమైన నిబంధనలు పెట్టి కార్డుల సంఖ్యను భారీగా తగ్గించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. డెస్క్ జర్నలిస్టులకు గతంలో ప్రతి జిల్లాకు ఐదుగురికి అక్రెడిటేషన్ కార్డులు వచ్చాయని, ప్రస్తుతం ఎడిషన్ సెంటర్ కు కేవలం నాలుగు కార్డులు మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టడం దారుణమని అన్నారు. డెస్క్ జర్నలిస్టులు ఎడిషన్ కేంద్రాల్లోనే పని చేస్తున్నప్పటికీ, ఏ జిల్లాకు ఆ జిల్లా డెస్కులు వేర్వేరుగా ఉంటాయని, ప్రతి జిల్లాకు ఒక ఇన్చార్జితో పాటు నలుగురు సబ్ ఎడిటర్లు పనిచేస్తుంటారని తెలిపారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు 12 నుంచి 8కి తగ్గించారని, వారికి కూడా15 కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.టీయూడబ్ల్యూజే-143 కోశాధికారి యోగానంద్ మాట్లాడుతూ, అక్రెడిటేషన్ల మంజూరులో వివక్ష తగదని, జర్నలిస్టుల అక్రెడిటేషన్ల విషయంలో గందరగోళ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గతంలో మాదిరిగానే జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, లేదంటే జర్నలిస్టు సంఘాలను కలుపుకొని సచివాలయ ముట్టడితో పాటు రాష్ట్రవ్యాప్త ఆందోళనకు వెనుకాడబో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో-కన్వీనర్ బ్రహ్మం, డెస్క్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి రాజారాం, నాయకులు వెంకటరమణ, ఎస్.వెంకటేష్, మహిళా జర్నలిస్టు పి. పద్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావుకు వినతి పత్రం సమర్పించారు.

# తెలంగాణలో రాజకీయ ముఖచిత్రం మారనుందా..?

- రాష్ట్రంలో హస్తం హవా
- ఏ ఎన్నికలు వచ్చినా గెలుపు కాంగ్రెస్ ఖాతాలో
- బీఆర్ఎస్‌ను కోలుకోని దెబ్బతీస్తున్న సీఎం రేవంత్ వ్యూహాలు
- రాష్ట్రంలో ఎదురే లేదని కాంగ్రెస్ నేతల ధీమా
- చాపకింద నీరులా విస్తరిస్తున్న బీజేపీ
- బీసీ సీఎం అభ్యర్థిని మరోసారి ఆ పార్టీ అధిష్టానం ప్రయోగిస్తే..కాంగ్రెస్‌కు షాకేనా



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: తెలంగాణలో ఏ ఎన్నికలు వచ్చినా గెలుపు కాంగ్రెస్ ఖాతాలో పడుతున్నాయి. పంచాయతీ మున్సిపల్ పోరులో కాంగ్రెస్ జైత్రయాత్ర కేవలం ఒక ఎన్నికల విజయం మాత్రమే కాదు. రాష్ట్ర రాజకీయ ముఖచిత్రంలో సంభవించిన భారీ మార్పుకు నిదర్శనం అని చెప్పక తప్పదు. రోజు రోజుకు రాటుదేలుతున్నసీఎం రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమ, మంత్రుల సమన్వయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వెరసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఒక తిరుగులేని శక్తిగా నిలబెట్టాయి. గణాంకాలను విశ్లేషిస్తే, ఈ గెలుపు ఒక ఆకస్మిక పరిణామం కాదు. ఒక పక్కా ప్రణాళికతో కూడిన ఎదుగుదల అని స్పష్టమవుతోంది. రేవంత్ రెడ్డి నాయకత్వంపై ప్రజలు పెంచుకున్న నమ్మకాన్ని ఈ ఫలితాలు బలపరిచాయి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల గెలుపుతో క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్లో కూడా నూతనోత్సాహం నెలకొంది.ఇదంతా ఒక వైపు అయితే మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి చూపులు బీజేపీ వైపు చూస్తున్నాయి. రాష్ట్రంలో చాపకింద నీరులా బీజేపీ విస్తరిస్తోంది. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఫలితాలను సాధించింది. గత ఎన్నికల్లో బీజేపీ అధిష్టానం తెలంగాణలో విజయం సాధిస్తే బీసీలకే సీఎం సీటు ఇస్తామని ప్రకటించింది. కాని ఆ ప్రయోగం కాస్తా విఫలమయ్యింది. నాటి ఎన్నికల్లో సరియైన ప్రణాళిక, ప్రచారలోపం స్థానిక నేతల మధ్య లోపించిన సమన్వయంతో ఆశించిన స్థాయిలో రాణించలేక పోయింది. కమ్యూనిస్టుల కంచుకోట అయినా ఉమ్మడి నల్లగొండ మునుగోడు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ అభ్యర్థిగా రంగంలోకి దిగిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాటి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ధీటైన సవాల్ ఇచ్చి..బీజేపీ బలం చాటారు. ప్రస్తుతం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యగా కొనసాగుతున్నప్పటికినీ ఆ నియోజకవర్గంలో బీజేపీ క్యాడర్ పెరిగింది. గడిచిన ఎంపి ఎన్నికల్లో 8 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు సత్తా చాటారు. దీంతో కమలం క్యాడర్‌లో జోష్ పెరిగింది. వచ్చే ఎన్నికల్లో బీజేపీ మరోసారి బీసీనే సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తే రాజకీయ ముఖచిత్రం మారడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో గత ఏడాదిగా బీసీల ఉద్యమం జోరుగా కొనసాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో చట్టం చేసింది. ఇలా బీసీలను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లను చట్టం చేసింది. బీసీల రిజర్వేషన్లను సవాల్ చేస్తూ హైకోర్టులో కేసు దాఖలు చేసిన రెడ్డి సామాజికవర్గం నేత. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలుకు గండి పడింది. అయినా సీఎం రేవంత్ ఎన్నికలకు వెళ్లారు. తాము బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చామని, కొందరు అడ్డుకున్నారని పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామని బీసీలను నమ్మబలికారు. పంచాయతీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటారు. కోర్టులో వాదనలు వినిపించకుండా కేసును వాయిదా వేయిస్తూ ఎన్నికలకు వెళ్లినా మెరుగైన ఫలితాలను రాబట్టిన సీఎం రేవంత్. గడిచిన రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో సంక్షేమం, అభివృద్ధి పై దృష్టి సారిస్తూనే కాంగ్రెస్ పార్టీలో కరడుగట్టిన నేతలా రాటుదేలిన సీఎం రేవంత్. తన నీడను సైతం నమ్మకుండా జాగ్రత్త పడుతూ పార్టీని ముందుకు తీసుకెళ్లడాన్ని అధిష్ఠానం సైతం అభినందనలు కురిపించారు. వచ్చే పదేళ్ల తానే సీఎం అని చెప్పుకుంటూ చేస్తున్న ప్రచారం పై ఆ పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటి నేతలు బహిరంగంగానే విమర్శలకు దిగారు. అలాగా దిక్కార స్వరం వినిపించిన తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి బహిష్కరించారు. ఇదంతా ఒక ఎత్తు అయితే..మరో వైపు బీజేపీని చూసి కాంగ్రెస్ భయపడుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీలో బలమైన బీసీ నేతలు ఎందరో ఉన్నారు. గత 50 ఏళ్లకు పైగా బీసీల గొంతు వినిపిస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్యే రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ వంటి బడానేతలు ఆ పార్టీలో కీలక నేతలు ఉన్నారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆ పార్టీలోనే కొనసాగున్నప్పటికినీ ఆయన రాజకీయల వైపు చూడడం లేదు. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి బీజేపీ మరింత విస్తరించే అవకాశం ఉంది. క్యాడర్‌ను పెంచుకుంటున్న బీజేపీ తెలంగాణలో అధికారం చేపట్టడం పెద్ద కష్టమేమీ కాదు. ప్రధాని నరేంద్రమోడీ మానియా..అమిత్ షా మంత్రాంగం తెలంగాణ పై ప్రత్యేక దృష్టి సారిస్తే అధికారం చేపట్టడం ఖాయమనే ప్రచారం జరుగుతోంది.

# గణపతి జాడేది

- చరమాంకానికి చేరిన ఉద్యమం
- ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు ఎలియాస్ గణపతి ఆచూకీపై సందిగ్ధత

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: మావోయిస్టు పార్టీ సుప్రీం, పూర్వ ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు ఎలియాస్ గణపతి ఆచూకీపై సందిగ్ధత వీడటం లేదు. ఉద్యమం చరమాంకానికి చేరిన ఈ తరుణంలో ఆయన ఎక్కడ ఉన్నారనేది చర్చనీయాంశమవుతోంది. వృద్ధాప్యం, అనారోగ్యం రీత్యా 2018లో పార్టీ సారథ్యాన్ని నంబాల కేశవరావు ఎలియాస్ బస్వరాజ్‌కు అప్పగించిన గణపతి... అప్పటి నుంచి దండకారణ్యానికే పరిమితయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లో దట్టమైన అబూజ్‌మడ్ అడవుల్లోనే ఉంటూ పార్టీ కార్యకలాపాలకు మార్గనిర్దేశం చేసేవారు. గత రెండేళ్లలో.. ఎన్‌కౌంటర్లలో కీలకనేతలు చనిపోవడం, పలువురు లొంగిపోవడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నా.. గణపతి జాడ లేదు. లొంగిపోయిన అగ్రనేతలను విచారించినా పోలీసులకు కచ్చితమైన సమాచారం లభించలేదు. 2024 జులై 13 నుంచి ఆగస్టు 10 వరకు అబూజ్‌మడ్ అడవుల్లో పొలిట్‌బ్యూరో, కేంద్ర కమిటీ సభ్యులతో జరిగిన సమావేశంలో గణపతి పాల్గొన్నట్లు ఎస్ఐబీకి పక్కా సమాచారం అందినట్లు తెలుస్తోంది. తర్వాత ఎక్కడికెళ్లారనే విషయంలో స్పష్టత లేదు. ఆయన ఝార్ఖండ్, బిహార్, పశ్చిమబెంగాల్ మీదుగా నేపాల్‌కు.. అక్కడి నుంచి ఫిలిప్పీన్స్‌కు వెళ్లి ఉండొచ్చనే అనుమానాలున్నాయి. భారత్‌లోనే ఎక్కడో అర్బన్ షెల్టర్‌లో తలదాచుకొని ఉంటారనే ప్రచారమూ ఉంది. 'కో ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ మావోయిస్టు పార్టీస్ అండ్ ఆర్గనైజేషన్స్ ఆఫ్ సౌత్ ఏషియా (సీకంపోసా)'తో మావోయిస్టు పార్టీకి సత్సంబంధాలున్నాయి. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్, ఫిలిప్పీన్స్‌లోని విప్లవ పార్టీలకు సీకంపోసాలో సభ్యత్వం ఉంది. ఈ నేపథ్యంలోనే గణపతి విదేశాలకు వెళ్లి ఉంటారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి.

## ముదిరాజ్ కార్పొరేషన్ వెంటనే ప్రకటించాలి

ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. ఎన్ మారేష్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ముదిరాజ్ సోదరులు ఎంతగానో ఎదురు చూస్తున్నా ముదిరాజ్ కార్పొరేషన్ను వెంటనే ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.ఎన్ మారేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బదవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం ముదిరాజులను ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి తదుపరి మంత్రి పదవి కూడా ఇవ్వడం జరిగింది కానీ నేటి వరకు ముదిరాజ్ కార్పొరేషన్ ప్రకటించకపోవడం ముదిరాజులను నిరాశకు గురి చేయడమే ఈ చర్య ముదిరాజుల ఆత్మగౌరవం దెబ్బతినేలా ఉందని తెలియజేస్తున్నాను ముదిరాజ్ కార్పొరేషన్ ప్రకటించి జనాభాపరంగా కార్పొరేషన్ బడ్జెట్ కేటాయించాలని కోరుతున్నాం బ్యాంకులతో సంబంధం లేకుండా ముదిరాజులకు నేరుగా రుణాలు ఇవ్వాలని కోరుతున్నాం. రాజ్యాధికారంలో ముదిరాజులకు వాటా కల్పించాలని ముదిరాజు నాయకులలో సమర్థుడైన నేతకు ఎమ్మెల్సీగా ఇచ్చి గౌరవించాలని కోరుతున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 20 లక్షల పైగా ఉన్నటువంటి ముదిరాజులను విస్మరించడం కుటుంబ ప్రభుత్వానికి తగదని వెంటనే ముదిరాజ్ కార్పొరేషన్ ను ప్రకటించాలని కోరుతున్నాం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ముదిరాజులకు జనాభా ప్రకారం సర్పంచ్ జెడ్పిటిసి ఎంపిటిసి కార్పొరేషన్ ఎన్నికలలో సముచిత స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని కోరుతున్నాం.

కులవృత్తి లేని ముదిరాజ్ కులానికి ప్రాంతాలు వారీగా ముదిరాజులు పండ్ల వ్యాపారం కూరగాయల వ్యాపారం, చేపల చెరువులో సాగు చేసుకోవటం జరుగుతుంది కాబట్టి ముదిరాజులకు ఆర్థిక భరోసా కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తున్నాం త్వరలోనే ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముదిరాజు సోదరులతో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసి ముదిరాజుల జీవన స్థితిగతులను వారి జీవన ప్రమాణాలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని ముదిరాజు సోదరులకు తెలియజేస్తున్నాం ముదిరాజు సోదరులు పార్టీలు కతీతంగా ఏకతాటి మీదకు వచ్చి ఐక్యతను ప్రదర్శించాలని కోరుతున్నట్లు డా.ఎన్ మారేష్ పిలుపునిచ్చారు.

# రేపు బీసీ సమస్యలపై ధర్నా

బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి. చిరంజీవులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఈ నెల 27వ తేదీన ధర్నా చౌక్ లో ఒకరోజు ధర్నా నిర్వహించబడునని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు తెలిపారు. ధర్నా చౌక్ లో ఇందిరా పార్క్ వద్ద ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ధర్నా నిర్వహించబడునన్నారు. బడ్జెట్‌లలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 27వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్, ధర్నా చౌక్ వద్ద ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా క్రింది అంశాలపై చర్చించబడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం బడ్జెట్‌లలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలు,బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేక బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు అవసరం ఉందని ఆయన అన్నారు. బీసీ కార్పొరేషన్లకు కేటాయించిన నిధుల తక్షణ విడుదల, కేటాయించిన బడ్జెట్‌ను సమర్థవంతంగా వినియోగించడం జరుగుతుందన్నారు. ఈ నిరాహార దీక్షలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు పాల్గొననున్నారరని తెలిపారు.

# 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

మెడికల్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న పలు పోస్టులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల్లో ఖాళీగా ఉన్న 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి లైన్ క్లియర్ అయింది. వైద్య, ఆరోగ్య సేవల రిక్రూట్‌మెంట్ బోర్డు ఈ నియామకాలకు సంబంధించి అభ్యర్థుల ప్రాథమిక వివరాలను విడుదల చేసింది. ప్రస్తుతం బోర్డు విడుదల చేసిన అభ్యర్థుల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, అభ్యర్థులు తమ ఫిర్యాదులను ఈనెల 28 వరకు సమర్పించుకోవచ్చు. దరఖాస్తులో దొర్లిన తప్పులు లేదా మెరిట్ లెక్కింపులో వ్యత్యాసాలు ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన వెంటనే, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి తుది మెరిట్ జాబితాను బోర్డు సిద్ధం చేయనున్నారు. మెరిట్ జాబితా ఆధారంగా ఎంపికైన అభ్యర్థులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేసి, మార్చి చివరి నాటికి నియామక పత్రాలను అందజేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఏప్రిల్ మొదటి వారం కల్లా కొత్త అసిస్టెంట్ ప్రొఫెసర్లు విధుల్లో చేరేలా చర్యలు తీసుకుంటున్నారు. నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనల ప్రకారం మెడికల్ కాలేజీల్లో ఫ్యాకల్టీ కొరతను తీర్చడానికి ఈ నియామకాలు అత్యంత కీలకం కానున్నాయి.




## ఖజానాకు గుదిబండలా కాళేశ్వరం ప్రాజెక్ట్ అప్పులు

- ఆరేళ్లలో రూ.72,766 కోట్ల చెల్లింపులు
- రేవంత్ సర్కారులోనే ఎక్కువ భాగం చెల్లింపులు
- సమాచార హక్కు చట్టం దరఖాస్తుతో వెలుగు చూసిన నిజాలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కాళేశ్వరం ఎత్తిపోతల పథకం రుణాల భారం పెను సవాలుగా మారింది. గత ప్రభుత్వం చేసిన భారీ అప్పులు ఇప్పుడు రాష్ట్ర ఖజానాకు గుదిబండగా మారాయి. తాజాగా సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చిన గణాంకాలు రాష్ట్ర ప్రజలను విస్మయానికి గురిచేస్తున్నాయి. గత ఆరేళ్ల కాలంలో ఈ ప్రాజెక్టు కోసం తీసుకున్న రుణాలకు సంబంధించి ప్రభుత్వం మొత్తం 72,766 కోట్ల రూపాయలను తిరిగి చెల్లించింది.

ఇందులో ఎక్కువ భాగం ప్రస్తుత రేవంత్ సర్కార్ హయాంలోనే జరిగింది. గత ప్రభుత్వం బీఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా చేసిన అప్పులను తీర్చే బాధ్యత ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి భుజస్కంధాలపై పడింది. 2020 నుంచి రుణ చెల్లింపుల సరళిని ఒక్కసారిగా క్లియర్ కట్ గా పరిశీలిస్తే ఏడాదికి ఏడాది ఈ భారం పెరుగుతూనే ఉంది.

2020లో కేవలం రూ. 1,487.98 కోట్లుగా ఉన్న వార్షిక చెల్లింపులు.. 2024 నాటికి రూ. 13,388.71 కోట్లకు చేరాయి. అంటే ఏ రేంజ్ లో రుణాల చెల్లింపు జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. అయితే 2025 సంవత్సరానికి వచ్చే సరికి ఇది రికార్డు స్థాయిలో రూ. 33,574.11 కోట్లు ప్రభుత్వం చెల్లించింది. ఇది గత ఏడాదితో పోలిస్తే రెట్టింపు కంటే ఎక్కువ కావడం గమనార్హం. వడ్డీల రూపంలోనే రాష్ట్ర సంపద భారీగా బయటకు వెళ్తోంది. కేవలం 2026 జనవరి నెలలోనే వివిధ బ్యాంకులకు కలిపి సుమారు రూ. 417.34 కోట్లు కేవలం వడ్డీల కోసమే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించింది.

పీఎన్‌బీ కన్సార్టియంకు రూ. 77.69 కోట్లు , యూబీఐ కన్సార్టియంకు రూ. 51.24 కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడాకు రూ. 15.00 కోట్లు, పీఎఫ్సీకి అత్యధికంగా రూ. 273.41 కోట్లు చెల్లించాల్సి వచ్చింది.

ప్రతి నెలా వందల కోట్ల రూపాయలు వడ్డీలకే పోతుండటం వల్ల ఇతర సంక్షేమ పథకాలు -- అభివృద్ధి పనులపై దీని ప్రభావం పడుతోంది.ఈ గణాంకాలపై సోషల్ మీడియా వేదికగా రాజకీయ రచ్చ షురూ అయ్యింది. కేసీఆర్ ప్రభుత్వం పద్ధతి పాడు లేకుండా చేసిన అప్పుల వల్ల రాష్ట్ర ఖజానా ఖాళీ అయ్యిందని రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు విమర్శిస్తున్నాయి.

గత ప్రభుత్వం మిగిల్చిన అప్పుల మూటను మోస్తూనే.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని రేవంత్ రెడ్డి గాడిలో పెడుతున్నారని పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా కామెంట్లు చేస్తున్నారు.

అప్పుల ఊబి నుంచి తెలంగాణను గట్టెక్కించేందుకు ప్రభుత్వం కఠినమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రుణ భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా భారీగా నిధులు విడుదల చేస్తోంది.

## రెండు రాజ్యసభ స్థానాల కోసం కాంగ్రెస్‌లో తీవ్ర పోటీ

- రాజ్యసభ రేస్‌లోకి మరో సీనియర్ నేత
- అప్పుడు ఆ అవకాశం రాలేదు.. ఇప్పుడు అడుగుతా అంటున్న నాయకులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో ఖాళీ కాబోతున్న రెండు రాజ్యసభ స్థానాల కోసం అధికార కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన పోటీ కనిపిస్తోంది. ఆశావహులంతా ఒక్కొక్కరుగా తమ మనసులోని మాటలను బయటపెడుతున్నారు. తాజాగా రాజ్యసభ చాన్స్ విషయంలో రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన.. గతంలో సౌత్ ఇండియాకు జాతీయ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్ష పోస్ట్ ఇవ్వాలని ఏఐసీసీని అడిగానని కానీ అనుకోని కారణాల వల్ల నాకు ఆ పోస్ట్ రాలేదన్నారు. నేను పార్టీ కోసం పనిచేశాను ఇంకా పనిచేస్తున్నాను. పార్టీ పరంగా రాజ్యసభ ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తే బావుంటుందని అభిప్రాయపడ్డారు. రాజ్యసభ కావాలని సీఎం, పీసీసీ చీఫ్?ను అడుగుతానని చెప్పారు. పార్టీకి నేను చేసిన సేవ సీఎంకు, పీసీసీకి తెలుసన్నారు. హై కమాండ్ దృష్టిలో కూడా నేను ఉంటానని, అర్హత ఉన్నవారికి పదవులు ఇవ్వాలన్నారు. రాజ్యసభ అవకాశం పార్టీలో కార్యకర్తకి ఇచ్చిన సంతోషమేనన్నారు. అయితే రాజ్యసభ అవకాశం కోసం తాను మాత్రం ఢిల్లీకి వెళ్లనన్నారు. పోటీలో సీనియర్లు: రెండు ఖాళీలో ఒక స్థానానికి అభిషేక్ మను సింఘ్వీ పేరు ఖరారైనట్లేనని ఇక రెండో స్థానం అవకాశంపైనే పార్టీ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రెండో స్థానానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వీహెచ్. మధుయాష్కీ గౌడ్, టి.జీవన్ రెడ్డి, చిన్నారెడ్డి, షబ్బీర్ అలీ, జెట్టి కుసుమకుమార్ వంటి నేతలు రేస్ లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు తాజాగా కోదండ రెడ్డి సైతం తన మనసులో ఉన్న మాట బయటపెట్టడంతో ఉన్న ఒక్క సీటులో అధిష్టానం ఎవరిని అకామిడేట్ చేయబోతున్నది అనేది ఉత్కంఠగా మారింది. అభ్యర్థి ఎంపిక పార్టీకి చికాకుగా మారకుండా ఉండేందుకు పీసీసీ చీఫ్, కొందరు మంత్రులతో ఓ కమిటీని ఏర్పాటు చేయబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది.

## పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై విచారణ వాయిదా

కాళేశ్వరంపై ఘోష్ కమిషన్ నివేదిక చెల్లదని పిటిషన్ అందజేత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై బుధవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ నివేదికను రద్దు చేయాలంటూ గతంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు, ఐఏఎస్ ఆఫీసర్ స్మితా సబర్వాల్, మాజీ సీఎస్ ఎస్?కే జోషి పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ఇవాళ విచారణ జరిగింది. విచారణ సందర్భంగా హరీశ్‌రావు తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ పరిధి దాటి వ్యవహరించిందని, కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ చట్టం ప్రకారం పీసీ ఘోష్ నివేదిక చెల్లదన్నారు. మేడిగడ్డ పిల్లర్ కుంగిపోతే ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసింది. ఏం జరిగిందో నివేదిక ఇవ్వాల్సిన బాధ్యత మాత్రమే కమిషన్‌పై ఉంటుందని వాదించారు. కమిషన్ తన పరిధి దాటి నివేదిక ఇచ్చిందని అందువల్ల జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక చెల్లదని వాదించారు. సుందరం వాదనలు విన్న అనంతరం తదుపరి విచారణను హైకోర్టు ఎల్లుండికి వాయిదా వేసింది. ఎల్లుండి కేసీఆర్ తరఫున న్యాయవాది శేషాద్రి నాయుడు వాదనలు వినిపించనున్నారు.

## యూట్యూబర్ అన్వేష్‌పై లుకౌట్ నోటీసులు

- జారీ చేసిన పంజాగుట్ట పోలీసులు
- యూట్యూబ్ ఛానల్స్ బ్లాక్ చేయలని వినతి

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తరచూ వివాదాస్పద వీడియోలతో వార్తల్లో నిలుస్తున్న యూట్యూబర్ అన్వేష్‌కు ఉచ్చు బిగుస్తోంది, అభ్యంతరకరమైన పదజాలం వాడుతూ, సామాజిక నిబంధనలను ఉల్లంఘిస్తున్నాడనే ఆరోపణలతో పంజాగుట్ట పోలీసులు ఇప్పుడు అతడి డిజిటల్ సామ్రాజ్యాన్ని కుప్పకూల్చేందుకు సిద్ధమయ్యారు. తాజాగా అన్వేష్‌కు చెందిన సోషల్ మీడియా ఖాతాలను శాశ్వతంగా నిలిపివేయాలని పోలీసులు నిర్ణయించారు. అన్వేష్ తన వీడియోల ద్వారా అసభ్యకరమైన ప్రవర్తనను ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు, అతడి అకౌంట్లను బ్లాక్ చేయాల్సిందిగా సంబంధిత సంస్థలకు లేఖలు రాయనున్నారు. అన్వేష్‌కు చెందిన రెండు ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలు, రెండు యూట్యూబ్ ఛానళ్లను తక్షణమే నిలిపివేయాలని పోలీసులు కోరనున్నారు. రాష్ట్ర సైబర్ క్రైమ్ విభాగంతో పాటు పంజాగుట్ట ఏసీపీ కార్యాలయం నుండి ఈ మేరకు రెండు వేర్వేరు లేఖలను ఆయా ప్లాట్‌ఫామ్‌ల ప్రతినిధులకు పంపాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే అన్వేష్‌పై పంజాగుట్ట పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే, చట్టపరమైన చర్యలు మొదలైనప్పటికీ అన్వేష్ ఏమాత్రం తగ్గడం లేదు. "నన్ను ఎవరూ ఏమీ చేయలేరు" అంటూ ఇటీవల ఆయన ఒక వీడియో విడుదల చేయడం పోలీసుల ఆగ్రహానికి కారణమైంది. తన ఒక ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ బ్లాక్ అయినప్పటికీ, తనకు మరిన్ని ప్రత్యామ్నాయ ఖాతాలు ఉన్నాయంటూ ఆయన సవాల్ విసరడం గమనార్హం. గతంలో కూడా అన్వేష్ చేసిన కొన్ని వీడియోలు వివాదాస్పదంగా మారాయి. అసభ్యకరమైన పదజాలం వాడుతూ సమాజంపై తప్పుడు ప్రభావం చూపిస్తున్నాడనే ఫిర్యాదులు రావడంతో పోలీసులు ఈ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. లుకౌట్ నోటీసులతో పాటు ఇప్పుడు డిజిటల్ అకౌంట్లను కూడా మూసివేయిస్తుండటంతో అన్వేష్‌కు ఇకపై తన అభిప్రాయాలను పంచుకోవడానికి వేదికలు లేకుండా చేసేందుకు పోలీసులు పక్కా స్కెచ్ వేశారు.



# విషం కక్కుతున్న పాల పాపాలు

**తెలుగు రాష్ట్రాలలో రెచ్చిపోతున్న కల్తీ మాఫియా**
**లాభార్జనే ధ్యేయంగా సాగుతున్న ముఠాల దందా**
**దృష్టి సారించిన ప్రభుత్వాలు - అధికారులు విస్తృత తనిఖీలు**

**తెలుగు రాష్ట్రాల్లో కల్తీ మాఫియా సామాన్యుడి ప్రాణాలతో చెలగాటమాడుతోంది. నిన్న రాజమండ్రిలో కల్తీ పాల కలకలం మరువక ముందే, హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో కల్తీ టీ పొడి రాకెట్ బయటపడటం ప్రజలను భయాందోళనలకు గురి చేస్తోంది. ఉదయం లేవగానే తాగే పాలు, టీ కప్పులో మృత్యువు పొంచి ఉందన్న చేదు నిజం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. ఆహార భద్రతపై అధికారుల నిఘా ఉన్నప్పటికీ, లాభార్జనే ధ్యేయంగా సాగుతున్న ఈ ముఠాలు విషాన్ని అమృతంలా అమ్ముతూ పట్టుబడుతున్నాయి. మరిన్ని వివరాలలోకి వెళితే....**

పాలు ఆరోగ్యానికి పోషకాహారం. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పాలు తాగుతుంటారు. టీ, కాఫీ, వంటల్లో ఇలా ప్రతి రోజూ పాలను వాడుతూనే ఉంటాం. ఎముకల బలం కోసం చిన్న పిల్లలకు ఆ పాలును మరగించి ఇస్తాం. దీంతో, పాలకు మార్కెట్లో సూపర్ డిమాండ్ ఉంది. ఈ డిమాండ్‌ను ఆసరా చేసుకుని కల్తీ రాయుళ్లు రెచ్చిపోతున్నారు. రకరకాల బ్రాండ్ల పేరుతో తక్కువ ధరకే అమ్ముతున్నారు. ఇక, కల్తీ పాలు తాగిన వెంటనే ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. వీటిలో ఉండే కెమికల్స్ ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలిగిస్తున్నాయి. హైదరాబాద్‌లో కల్తీ గాళ్లు ఇలాంటి పాలను అమ్మి.. సొమ్ము చేసుకుంటున్నారు. ఈ పాలలో విషపూరితమైన అనేక రసాయనాలు ఉన్నాయి. కెమికల్స్‌తో పాల నాణ్యతను పెంచుతున్నారు.

రాజమండ్రిలో కల్తీ పాలు తాగి ఐదుగురు మృత్యువాత పడడం, ఇంకో నలుగురు బాలలు తీవ్ర అస్వస్థతలో ఉండడం, మరి కొంత మంది అనారోగ్యం బారిన పడే అవకాశం ఉండడం తీవ్ర బాధాకరం. ఒక వ్యక్తి ఇంటింటికీ తిరిగి పోసిన పాలలో జరిగిన కల్తీ, 100కు పైగా ఖాతాదారులైన కుటుంబాలకు అనారోగ్య హేతువుగా మారినట్లు తెలుస్తోంది. రసాయనాలు కలిపిన పాలు తీసుకున్న వారి మూత్రపిండాలు పాడైనట్టు నిర్ధారణ జరిగింది. ఇలాంటి కల్తీ ద్వారా జరిగిన మరణాలు కేవలం మామూలు మరణాలు కాదు, మానవ హత్యలు. వీటికి అడ్డుకట్ట పడాలంటే దొరికిన నేరస్తుణ్ణి శిక్షించడం ఒక్కటే చాలదు. వ్యవస్థాగత సంస్కరణలు అవసరం. రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కులో భాగం రక్షిత ఆహారం పొందే హక్కు. ఆ హక్కు రక్షణకు మొదట ప్రభుత్వం పూచీ పడి, తగిన వ్యవస్థల్ని ఏర్పాటు చెయ్యాలి. 2006లో కేంద్ర ప్రభుత్వం ఫుడ్ సేఫ్టీ, స్టాండర్డ్స్ చట్టం తీసుకు వచ్చింది. ఆ చట్టం సరిగ్గా అమలయ్యేలా సరిపడా యంత్రాంగం, నిరంతర పర్యవేక్షణ, మౌలిక సదుపాయాలు, శీఘ్ర విచారణ పూర్తయ్యేలా న్యాయ ప్రక్రియ తయారు కావాలి. ఇప్పుడు ఆహార పరిశ్రమ పల్లెలు, పట్టణాల తేడా లేకుండా వర్ధిల్లుతోంది. హోటళ్లు, కర్రీ పాయింట్లు, చిరుతిళ్ళు, జంక్ ఫుడ్ స్టాళ్లు ఎక్కడికక్కడ వెలుస్తున్నాయి. అయితే వీటిపై నిఘా, పర్యవేక్షణ శూన్యం. అడపా దడపా దాడులు, అరకొర పర్యవేక్షణలు. వెరసి ఎవరికీ ఏ భయమూ లేదు. ప్రతీ పదార్థం కల్తీ మయం. ఒకప్పుడు కల్తీ కల్లు తాగి ఒకరో, ఇద్దరో మరణించారన్న వార్తలు వస్తుండేవి. ఇప్పుడు కల్తీ పాలు తాగి

## నిర్లక్ష్యం వద్దు



ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్లక్ష్యం వహించొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. శ్రీకాకుళం, రాజమహేంద్రవరం ఘటనపై సమీక్ష నిర్వహించిన సీఎం, ఇలాంటి ఘటనలు రిపీట్ కాకుండా వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాలని

మరణాలు సంభవించే స్థితికి సమాజం దిగజారింది. ఇంక కల్తీ వల్ల అనారోగ్యం పాలయ్యేవాళ్ళు, దీర్ఘకాలిక వ్యాధులకు లోనయ్యేవాళ్ళు ఎన్ని రెట్లు అధికమో ఏ గణాంకాలూ చెప్పలేవు. తగిన యంత్రాంగం సమకూర్చుకోవడం, పర్యవేక్షణ నిరంతరం ఉండేలా చూడడం, ఎక్కడికక్కడ తనిఖీ ల్యాబ్ లు నెలకొల్పడం, నేరస్తులకు కఠిన శిక్షలు సకాలంలో పడేలా చూడడం అవసరం. అంతేగాక, ప్రజల్లో అవగాహన కలిగించాలి. నాణ్యమైన ఆహార పదార్థాలు పొందలేనప్పుడు అమ్మకందారుని నిలదీసేలా, వినియోగదారుల రక్షణ చట్టం వినియోగించుకునేలా, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వచ్చేలా చైతన్యం కల్పించాలి. ప్రభుత్వం, పౌర సమాజం, మీడియా దృష్టి పెడితే కల్తీ విషాదాల్ని బాగా తగ్గించవచ్చు.

**రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు**

ఇటీవల రాజమండ్రిలో కల్తీ పాలు తాగి మృతి చెందిన విషయం తెలిసిందే. రాజమండ్రి కల్తీ పాల ఘటన మరెక్కడా పునరావృతం కాకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృత స్థాయిలో ముమ్మర తనిఖీలను చేపట్టారు. విశాఖలో కూడా పాల సేకరణ కేంద్రాలపై దాడిని నిర్వహి స్తున్నారు. విశాఖలో ఏకధాటిగా దాడులు నిర్వహిస్తున్నారు. కమిషనర్ ఫుడ్ సేఫ్టీ ఆదేశాల మేరకు దాడులు నిర్వహిస్తున్నామని విశాఖపట్నం ఫుడ్ సేఫ్టీ అధికారి ఈశ్వర్ చెబుతున్నారు. రిటైల్ లూజ్ పాలు ఎక్కడ అమ్ముతున్నారో ఆ కేంద్రాలపై దాడి చేస్తున్నామని తెలిపారు. విశాఖపట్నంలోని 16 కేంద్రాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

మచిలీపట్నం జిల్లా పరిషత్ సెంటర్, చిలకలపూడి సెంటర్లోని పాల కేంద్రాలలోని పాలను తనిఖీ చేశారు అనంతరం మచిలీపట్నంలో చిలకలపూడి ప్రాంతంలో ఎస్.ఎస్. మిల్క్, జిల్లా పరిషత్ కృష్ణవేణి మిల్క్ డైరీ పాల కేంద్రాల నుంచి పాల నమూనాలను సేకరించి ప్రయోగశాలలకు పంపారు. ఎమ్మార్పీ, మ్యానుఫ్యాక్చరింగ్ డేట్ లేని, అత్యధిక కాలం ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన బాదం పాల ప్యాకెట్లను సైతం అధికారులు గుర్తించారు. అనంతపురంలో సైతం తనిఖీలు: అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో పాలు విక్రయ కేంద్రాలపై విజిలెన్స్, ఆహార భద్రత అధికారులు తనిఖీలను చేపట్టారు. నగరంలోని శ్రీ కంఠం కూడలి, శారద నగర్, రాంనగర్ సమీపంలోని శ్రీనగర్ కాలనీ కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డు సమీపంలో రోడ్డు పక్కన పాలు విక్రయిస్తున్న వ్యాపారుల వద్ద తనిఖీలు చేశారు.

ఆహార భద్రత అధికారులతో పాటు విజిలెన్స్, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు.అదే విధంగా కళ్యాణదుర్గం రోడ్డు సమీపంలో పాలలో ఉప్పు కలిసినట్లు ప్రాథమికంగా నిర్ధారించామని ఆహార భద్రత అధికారిని తస్లీమా తెలిపారు. అన్ని ప్రాంతాల్లో పాలను తనిఖీలు చేసి శాంపిల్స్ పరీక్షా కేంద్రాలకు తరలిస్తామన్నారు. ఎటువంటి కల్తీ ఉన్నట్లు తేలిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు సమీపాల్లో అపరిశుభ్ర ప్రాంతాల్లో పాలను విక్రయించకూడదని అధికారులకు వ్యాపారులకు సూచించారు.

## ఉరి శిక్ష ఖాయం

సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం పాలలో కల్తీ చేస్తే మరణశిక్ష కూడా విధించే అవకాశం ఉందని తెలిపారు. పాల కల్తీ మామూలు నేరం కాదు మర్డర్ చేసిన నేరం కన్నా పెద్ద నేరంగా పరిగణించబడుతుందన్నారు. కృష్ణలంక సెంటర్, వన్ టౌన్, పంట కాలవ రోడ్డు, కరెన్సీ నగర్, ప్రసాదంపాడు ప్రాంతాలలో లూజ్ మిల్క్ అమ్మే వారిపై దాడులు నిర్వహించామని అధికారులు వెల్లడించారు.

**స్వచ్ఛమైన పాలనే విక్రయించాలి:**

రాజమండ్రిలో పాల కల్తీ వల్ల మృతి చెందిన అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించటంతో అనంతపురం జిల్లాలో అధికారులు ఉదయమే ఆయా పాల అమ్మకపు కేంద్రాల వద్ద ముమ్మరంగా తనిఖీలను విస్తృతంగా చేపట్టారు. ప్రజా ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని, కల్తీ లేని పాలను ప్రజలకు విక్రయించేలా చూడాలని పాల వ్యాపారులతో అధికారులు



పేర్కొన్నారు.విజయవాడలో సైతం: విజయవాడలోని పాల బూత్లపై ఫుడ్ సేఫ్టీ, పశుసంవర్థక అధికారులు దాడులు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ, పశుసంవర్థక అధికారులు మాట్లాడారు. విజయవాడలోని 6 పాల బూత్లపై తనిఖీలు చేశామని అధికారులు తెలిపారు. 6 పాల బూత్ల నుంచి పాల శాంపిల్స్ సేకరించామన్నారు. లేబరేటరీ నుంచి మూడు రోజుల్లో రిజల్ట్ వస్తుందని తెలిపారు. పాలు కల్తీ చేసినట్టు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్లాస్టిక్ కానీ, అల్యూమినియం డబ్బాల్లో కానీ పాలను నిల్వ చేయవద్దు. కేవలం స్టెయిన్లెస్ స్టీల్ క్యాన్లలో మాత్రమే పాలను నిల్వ చేయాలని అధికారులు సూచించారు.



**గొట్టిపాటి నాగేశ్వరరావు**
**బ్యూరో ప్రతినిధి – ఒంగోలు**
**70360 00444**

## కల్తీ పాలతో ఆరోగ్యానికి డేంజర్..



కల్తీ పాల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముంది. మూత్రపిండాల సమస్యలు, క్యాన్సర్, జీర్ణాశయ సమస్యలు, అతిసారం వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా ఇలాంటి పాలు తాగడం వల్ల పేగులు దెబ్బతింటాయి. అంతేకాకుండా కొలెస్ట్రాల్ పెరిగే ప్రమాదముంది. కల్తీ పాలు తాగడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయి. ఈ పాలు తాగితే షుగర్ పేషెంట్ పరిస్థితి మరింత దిగజారవచ్చు.

## ఇంట్లో కల్తీ పాలను కనిపెట్టే పద్ధతులు




ఇంట్లో ఫ్లాట్ బండపై రెండు చుక్కల పాలను వేయండి. అది ఏదో ఓవైపు పారుతుంది. పాలు పారిన వైపు తెల్లగా కనిపిస్తే.. అవి స్వచ్ఛమైనవి అని నిర్ధారించుకోవాలి. కల్తీ పాలు అయితే.. తెల్లగా కనిపించవు. మార్కెట్లో దొరికే పీహెచ్ స్ట్రిప్‌తోనూ పాల కల్తీని కనిపెట్టవచ్చు. స్ట్రిప్‌పై చుక్క పాలను వేయండి. పిహెచ్ రేషియో 6.4 – 6.6 మధ్యలో ఉంటే స్వచ్ఛమైన పాలని గుర్తించుకోవాలి. అంతకన్నా తక్కువ కానీ, ఎక్కువ ఉంటే పాలు కల్తీ పాలు జరుగుతుందని అర్థం.

**అయోడిన్ టెస్ట్..** ఈ టెస్ట్ ద్వారా కూడా పాల కల్తీని కనిపెట్టవచ్చు. ఇందుకోసం ముందుగా టెస్ట్ ట్యూబ్‌లో 5మి.లీ పాలు తీసుకోవాలి. ఇందులో 2 ఎంఎల్ అయోడిన్ ద్రావణాన్ని కలపండి. ఇది బాగా మిక్స్ చేయండి. స్వచ్ఛమైన పాలు అయితే.. దాని రంగు లేత గోధుమ రంగులోకి మారిపోతుంది. అదే, కల్తీ పాలు అయితే.. దాని రంగు లైట్ చాక్లెట్ కలర్‌లోకి మారుతుంది. పాలలో గంజి లేదా ఏదైనా పిండి పదార్థం కలిపితే.. ఆ రంగు మాత్రం నీలంలో ఉంటుందని గుర్తించుకోవాలి. ఇలా టెస్ట్ చేసి.. పాల క్వాలిటీని తెలుసుకోవచ్చు.

**డిటర్జెంట్ పొడి కలిపితే ఎలా? :** పాలలో డిటర్జెంట్ పొడిని కూడా కలుపుతారు. ఈ పొడిని కలిపారేమో గుర్తించాలంటే.. ఒక గ్లాసులో కొంచెం పాలు తీసుకోండి. అంతే మొత్తంలో నీరు కూడా తీసుకోండి. ఈ రెండింటి బాగా మిక్స్ చేసి.. గిరాగిరా తిప్పండి. డిటర్జెంట్ అవశేషాలు ఉంటే అవి బాగా నురగ వస్తాయి. దీంతో.. పాలు కల్తీ జరిగిందని గుర్తించాలి. ఒకవేళ స్వచ్ఛమైన పాలైతే.. చాలా తక్కువ నురగ వస్తుందంటున్నారు నిపుణులు.

**యూరియా ఇలా కనిపెట్టండి.** కల్తీ పాలు కోసం.. 100 లీటర్ల నీటిలో 5 కిలోల యూరియాను బాగా కలుపుతారు. దీంతో ఆ మిశ్రమం పాలలా తెల్లగా మారిపోతుంది. పాల వాసన వచ్చేందుకు కొన్ని కెమికల్స్ కూడా మిక్స్ చేస్తారు. ఇక, పాలలో యూరియా అవశేషాలు గుర్తించడానికి మార్కెట్‌లో యూరియాసే స్ట్రిప్స్ దొరుకుతాయి. వాటి మీద కొంచెం పాలు పోయాలి. అందులో గీతలు కనిపించాయంటే.. పాలు యూరియాతో తయారు చేశారని అర్థం. ఈ పాలు ఆరోగ్యానికి చాలా డేంజర్.

**పిల్లలకు చాలా డేంజర్.. :** కల్తీ పాలు పిల్లల ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు నిపుణులు. ఈ పాలు తాగిన పిల్లలతు తీవ్ర అనారోగ్యానికి గురవుతారు. కల్తీ పాలు తాగిన పిల్లలు గ్యాస్ట్రో ఎంటిరైటిస్, కడుపు నొప్పి సమస్యలు, ఫీవర్, టైఫాయిడ్, వాంతుల వంటి సమస్యలు వస్తాయి. పిల్లలకే కాదు.. పెద్దల ఆరోగ్యానికి కూడా తీవ్ర ముప్పు ఉంటుంది. అందుకే ప్రజలు కల్తీ పాట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు.

సూర్య స్పోర్ట్స్

# జమ్మూకాశ్మీర్ పట్టు



కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ మైదానంలో జరుగుతున్న రంజీ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్లో జమ్మూ కాశ్మీర్ జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్లకు 527 పరుగుల భారీ స్కోరుతో తన పట్టును మరింత బలోపేతం చేసుకుంది. అంపైర్లు స్టంప్స్ ప్రకటించే సమయానికి ఇద్దరు ఆల్ రౌండర్లు సాహిల్ లోత్రా మరియు అబిద్ ముష్తాక్ వరుసగా 57 మరియు 20 పరుగులతో క్రీజులో ఉన్నారు. రాత్రిపూట 2 వికెట్లకు 284 పరుగులతో ఆటను తిరిగి ప్రారంభించిన పర్యాటక జట్టు, సెంచరీ చేసిన శుభమ్ పుండిర్ వ్యక్తిగత స్కోరు 121 మరియు జట్టు మొత్తం 303 పరుగుల వద్ద రెండు వికెట్లు కోల్పోయింది. అతని తర్వాత అబ్దుల్ సమద్ 61 పరుగులు చేశాడు. జమ్మూ కాశ్మీర్ జట్టు మొత్తం 307 పరుగులు చేసినప్పుడు కుడిచేతి వాటం పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ అతన్ని పెవిలియన్కు పంపాడు. ఆ తర్వాత, గాయపడిన జమ్మూ కాశ్మీర్ కెప్టెన్ పరాస్ డోగ్రా మరియు వికెట్ కీపర్–బ్యాట్స్మన్ కనహ్య వాధవన్ జట్టును నిలకడగా నిలబెట్టి జట్టును బలమైన స్కోరుకు చేర్చారు. ఈ ఇద్దరు బ్యాట్స్మెన్లు 70 పరుగుల వ్యక్తిగత స్కోరుతో అవుటయ్యారు. జట్టు మొత్తం స్కోరు 417 పరుగులు అయినప్పుడు వాధవాన్ మొదటగా అవుటయ్యాడు, జమ్మూ ఒ కాశ్మీర్ మొత్తం 471 పరుగులు అయినప్పుడు డోగ్రా డగౌట్లోకి తిరిగి వచ్చాడు. ఆ తర్వాత, లోత్రా మరియు ముష్తాక్ రోజు చివరి వరకు బ్యాటింగ్ చేసి జమ్మూ ఒ కాశ్మీర్ మొత్తాన్ని 527 పరుగులకు చేర్చారు. రేపు ఉదయం తమ తొలి ఇన్నింగ్స్ను కొనసాగిస్తారు మరియు మొత్తానికి మరిన్ని పరుగులు జోడించాలనుకుంటున్నారు. కర్ణాటక తరఫున, ప్రసిద్ధ్ కృష్ణ మూడు వికెట్లు పడగొట్టగా, విద్యాధర్ పాటిల్, శ్రేయాస్ గోపాల్ మరియు శిఖర్ శెట్టి ఒక్కొక్క వికెట్ తీశారు. పిచ్ ప్రవర్తన మరియు బ్యాటర్లు మంచి సమయం గడుపుతున్నందున, ఆ మ్యాచ్ డ్రా వైపు వెళ్ళే అవకాశం ఉంది, కానీ ట్రాక్ నెమ్మదిగా మారవచ్చు మరియు స్పిన్నర్లకు సహాయం లభిస్తుంది కాబట్టి ఫలితం ఇంకా వచ్చే అవకాశాలు ఉన్నాయి, ముఖ్యంగా నాల్గవ మరియు ఐదవ మరియు చివరి రోజున. కానీ మ్యాచ్ డ్రాగా ముగిసినప్పటికీ, మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం ఉన్న జట్టు విజేత అవుతుంది. కర్ణాటక బ్యాటర్లు ఖచ్చితంగా పర్వతం ఎక్కాలి. జమ్మూ కాశ్మీర్ రంజీ ట్రోఫీ ఫైనల్ ఆడటం ఇదే తొలిసారి.

### మెద్వెదేవ్ లాస్ట్-16లో

# పాయింట్లపై విమర్శ



మంగళవారం దుబాయ్ ఓపెన్లో డేనియల్ మెద్వెదేవ్ను ఓడించి చివరి 16 స్థానాలకు చేరుకున్నాడు, కానీ ఆటగాళ్ల పనిభారాన్ని తగ్గించడానికి ర్యాంకింగ్ పాయింట్లను అత్యంత ప్రతిష్టాత్మక ఈవెంట్లకు మాత్రమే పరిమితం చేయాలని టూర్ నిర్వాహకులను వేడుకున్నాడు. దోహాలో చైనా ప్రపంచ నంబర్ 262 ఆటగాడు ఓడించిన వారం తర్వాత, మెద్వెదేవ్ మళ్ళీ షాంగ్తో తలపడ్డాడు మరియు ఖూజులో జరిగిన 500–స్థాయి ఈవెంట్లో తన ప్రారంభ మ్యాచ్లో 6–1, 6–3 తేడాతో గెలిచాడు. విజయం తర్వాత, మెద్వెదేవ్ క్యాలెండర్లో మరిన్ని తప్పనిసరి ఈవెంట్లను చూడాలనుకుంటున్నానని, కానీ ర్యాంకింగ్ పాయింట్లు మాస్టర్స్–స్థాయి ఈవెంట్లు మరియు గ్రాండ్ స్లామ్లకు మాత్రమే ఆపాదించబడాలని, ఆటగాళ్లను తక్కువ టోర్నమెంట్లలో ప్రవేశించేలా ఒప్పించాలని చెప్పాడు. "నేను విన్న దాని నుండి... మరిన్ని తప్పనిసరి టోర్నమెంట్లను చేయడానికి ఆటగాళ్లు అంగీకరిస్తారని నేను అనుకుంటున్నాను" అని 11వ ర్యాంక్లో ఉన్న రష్యన్ విలేకరులతో అన్నారు."నాకు తెలియదు, 11 మాస్టర్స్ చేయండి, అంతే. ఇతర టోర్నమెంట్లు (500– మరియు 250–స్థాయి ఈవెంట్లు), పాయింట్లు లేదా ఏదైనా లేకుండా వాటిని సాధించవచ్చు."2021 ఖూ ఓపెన్ విజేత మాట్లాడుతూ, పాయింట్ల కోసం ర్యాంకింగ్స్లోకి ఎగబాకి ఘూ ఫైనల్స్కు చేరుకోవడం – ప్రపంచంలోని టాప్ ఎనిమిది స్థానాలకు రిజర్వ్ చేయబడింది – ఆటగాళ్ల పనిభారాన్ని పెంచుతుందని, కొన్నిసార్లు వారి శరీరానికి హాని కలిగిస్తుందని అన్నారు."గత సంవత్సరం, హోల్గర్ (రూన్) స్టాక్హోమ్లో గాయపడ్డాడు (250 ఈవెంట్), అందరూ 'అవును, కానీ మీరు ఆడవలసిన అవసరం లేదు' అని అన్నారు. అతను టురిన్లో ఉండాలనుకుంటే (ఘూ ఫైనల్స్ కోసం), అది తప్పనిసరి టోర్నమెంట్ కాకపోయినా అతను ఆడాలి" అని మెద్వెదేవ్ అన్నారు."గత సంవత్సరం, నేను వరుసగా ఏడు టోర్నమెంట్లలో ఆడాను. నేను ఆడాల్సి వచ్చిందా? లేదు. నేను సంవత్సరం ప్రారంభంలో చెడుగా ఆడాను, బహుశా నేను ఇక్కడ 100 పాయింట్లు, ఇక్కడ 200 పాయింట్లు, వచ్చే ఏడాది అధిక సీడింగ్లో ఉండవచ్చు."అక్కడ పాయింట్లు లేకపోతే, కనీసం అది సులభమైన నిర్ణయం." కానీ అది జరగదు."మెద్వెదేవ్ తదుపరి రౌండ్ ఆఫ్ 16లో 40 ఏళ్ల స్టానిస్లాస్ వావ్రింకాను ఎదుర్కొన్నప్పుడు తోటి మాజీ గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ను ఎదుర్కొంటాడు. దుబాయ్లో మరో చోట, రెండవ సీడ్ అలెగ్జాండర్ బుబ్లిక్ అదృష్టవంతుడైన జాన్–లెన్నార్డ్ స్ట్రఫ్ను 6–3, 6–4 తేడాతో ఓడించాడు. మాజీ ప్రపంచ నంబర్ త్రీ స్టెఫానోస్ సిట్సిపాస్ను ఉగో హంబర్ట్ వరుస సెట్లలో ఓడించగా, జిరి లెహెకా 4–6, 6–4, 6–2 తేడాతో లూకా నార్డిపై గెలిచాడు. రైజింగ్ స్టార్ జాకుబ్ మెన్సిక్ 6–4, 7–6 (9/7) తేడాతో హుబర్ట్ హుర్కాజ్ను ఓడించి 16వ రౌండ్కు చేరుకున్నాడు.

# చెపాక్‌లో జీవన్మరణ సమరం

## నేడు జింబాబ్వేతో టీమిండియా పోరు





టోర్నమెంట్ను ఒకే ఒక్క, అనివార్యమైన సమీకరణంగా తగ్గించడంతో భారతదేశం హీూ చిదంబరం స్టేడియంకు చేరుకుంది: గెలిచి, సజీవంగా ఉండండి. దక్షిణాఫ్రికా చేతిలో ఓటమి వారి పాయింట్ల సంఖ్యను దెబ్బతీసింది. ఈ బ్యాటింగ్ ఆర్డర్ దశలవారీగా దాటగలదనే భ్రమను ఇది తొలగించింది. ఇది టెంపోలో పెళుసుదనాన్ని, పాత్రలలో దృఢత్వాన్ని మరియు ఎప్పుడూ రాని ఆలస్యంగా త్వరణంపై ఆధారపడటాన్ని బహిర్గతం చేసింది. ఇప్పుడు, భారతదేశం రీసెట్ చేయాలి – తత్వశాస్త్రంలో కాదు, కానీ అమలులో. కుటుంబ అత్యవసర పరిస్థితికి హాజరైన తర్వాత రింకు సింగ్ ఈ రాత్రి జట్టులో తిరిగి చేరతారని భావిస్తున్నందున డ్రెస్సింగ్ రూమ్లో కొంత ఉపశమనం ఉంది. కానీ అతను నేరుగా ప్లేయింగ్ ఞ×లోకి తిరిగి వస్తాడా లేదా అనేది అనిశ్చితంగానే ఉంది. ఆ అస్పష్టత మరియు దక్షిణాఫ్రికాతో జరిగిన పెళుసు బ్యాట్స్మెన్ ప్రదర్శన, జింబాబ్వేతో జరగాల్సిన ఈ గెలవాల్సిన మ్యాచ్ కోసం భారతదేశం యొక్క బ్యాటింగ్ నిర్మాణంలో పునరాలోచనకు దారితీసింది.

సామ్సన్ పైకి ఎక్కారా?

ఆర్డర్లో ఎగువన స్పష్టమైన వ్యూహాత్మక సర్దుబాటు వచ్చే అవకాశం ఉంది. పవర్ప్లేలో భారతదేశాన్ని ఊహించదగినదిగా చేసిన ఎడమచేతి వాటం ఆటగాళ్ల క్రమాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుడిచేతి వాటం ఎంపికను అందిస్తున్న సంజు సామ్సన్ ఓపెనింగ్ కోసం గట్టిగా పోటీ పడుతున్నాడు. అభిషేక్ శర్మ 3వ స్థానానికి పడిపోయే అవకాశం ఉంది, మ్యాచ్–అప్ల ఆధారంగా సూర్యకుమార్ యాదవ్ తేలుతూ ఉంటాడు. ఇది కేవలం సిబ్బందిలో మార్పు కాదు – ఇది జ్యామితిలో మార్పు. అగ్రస్థానంలో ఉన్న కుడిచేతి వాటం జింబాబ్వే బౌలింగ్ లైన్లను దెబ్బతీస్తుంది, ప్రారంభ స్పిన్ చౌక్ ప్రభావాన్ని తగ్గిస్తుంది మరియు టోర్నమెంట్లో భారతదేశం ఇప్పటివరకు స్థిరంగా డిమాండ్ చేయని ఫీల్డ్ సర్దుబాట్లను బలవంతం చేస్తుంది. అభిషేక్ అనారోగ్యంతో ఉన్నప్పుడు ఢిల్లీలో జరిగిన ప్రపంచ కప్ యాక్షన్ను సామ్సన్ ఇప్పటికే రుచి చూశాడు. అక్సర్ ఫర్ బ్యాలెన్స్ ఆల్ రౌండర్ స్లాట్లో మరో మార్పు సాధ్యమే. వాషింగ్టన్ సుందర్ దారి తీయడంతో అక్షర్ పటేల్ ఞ×లోకి తిరిగి వస్తాడని భావిస్తున్నారు. ఈ మార్పు సూక్ష్మంగా భారతదేశం యొక్క సమతుల్యతను మారుస్తుంది. అక్షర్ ఎక్కువ లోయర్–ఆర్డర్ బ్యాటింగ్ పంచ్, స్పిన్పై వేగంగా స్కోరింగ్ చేసే పరిధి మరియు స్టంప్లను వెలుపల కలిగి ఉండటానికి బదులుగా దాడి చేసే ఎడమ చేయి స్పిన్ను తెస్తుంది. చేపాక్ ఉపరితలంపై పట్టును అందిస్తుంది కానీ అధిక మలుపు కాదు, ఆ దాడి కోణం విలువైనదిగా మారుతుంది. రింకు తిరిగి వచ్చినా, మ్యాచ్కు సిద్ధంగా లేకపోయినా, ఫినిషింగ్కు హామీ లేకుండా – భారతదేశం ఇప్పుడు హార్దిక్ పాండ్యా, అక్షర్ మరియు మిగిలిన మిడిల్ ఆర్డర్లో ఫినిషింగ్ బాధ్యతలను పంపిణీ చేయాలి, దగ్గరగా ఉన్న ఒక స్పెషలిస్ట్పై ఆధారపడటం కంటే.

చెపాక్ వాస్తవికత: క్రమశిక్షణ ఈ టోర్నమెంట్లోని చెపాక్ ఉపరితలాలు వారి సాంప్రదాయ స్లో–టర్నింగ్ స్టీరియోటైప్తో సరిపోలలేదు. అవి ప్రారంభంలోనే నిజం, తరువాత కొంచెం పట్టుదలగా ఉన్నాయి, కానీ ఒకసారి సెట్ చేయబడిన తర్వాత స్ట్రోక్ ప్లేకి ఎక్కువగా అనుకూలంగా ఉన్నాయి. 180--200 స్కోర్లు సర్వసాధారణం, మరియు టాస్ అమలు చేసినంతగా ఫలితాలను నిర్దేశించలేదు. భారతదేశానికి, బ్లూప్రింట్ స్పష్టంగా ఉంది: ఎంపిక ఇస్తే ముందుగా బ్యాటింగ్ చేయండి, 185–ప్లస్కు గురిపెట్టండి మరియు స్కోర్బోర్డ్ ఒత్తిడిని ఉపయోగించండి.

పవర్ప్లే సమీకరణంబ్లెస్సింగ్ ముజారబాని నేతృత్వంలోని జింబాబ్వే యొక్క కొత్త–బాల్ దాడి హార్డ్ లెంగ్త్ మరియు బౌన్స్పై వృద్ధి చెందింది. ఎడమ–భారీ భారత టాప్ ఆర్డర్కు వ్యతిరేకంగా, ఆ కోణాలను నిలబెట్టుకోవడం సులభం. సామ్సన్ టాప్లో ఉండటం ఆ సమీకరణాన్ని మారుస్తుంది. భారతదేశం లక్ష్యం నిర్లక్ష్య దాడి కాదు, నియంత్రిత కమాండ్ – రెండు వికెట్లకు 60 కంటే ఒక వికెట్కు 45--50 పవర్ప్లే. రింకు పాత్ర అనిశ్చితంగా ఉండటంతో, ఇన్నింగ్స్ భారతదేశం కోలుకునేలా చూసుకోవడానికి ముందుగానే వికెట్లు కాపాడుకోవడం మరింత కీలకం అవుతుంది.

మిడిల్: భారతదేశం యొక్క నిజమైన టెస్ట్భారతదేశం స్థిరమైన బలహీనతను కలిగి ఉంటే, అది 7 నుండి 14 ఓవర్లు. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్లో, ఆ దశ వేగాన్ని తగ్గించి పతనానికి దారితీసింది. జింబాబ్వేతో జరిగిన మ్యాచ్లో, అది ఇన్నింగ్స్ ఇంజిన్గా మారాలి. అభిషేక్, బహుశా 3వ స్థానంలో మరియు సూర్యకుమార్ లేదా తిలక్ వర్మ చుట్టూ ఉండటంతో, భారతదేశం ఎడమ–కుడి రొటేషన్కు వనరులను కలిగి ఉంది. కానీ ఆ కలయిక చురుగ్గా ఉండాలి – స్ట్రైక్ రొటేషన్, బౌండరీ యాక్సెస్ మరియు రిస్క్–మేనేజ్డ్ దూకుడు. బెంచ్మార్క్ సులభం: ఈ దశలో ఒకటి కంటే ఎక్కువ వికెట్లు కోల్పోకుండా ఓవర్కు 7.5 పరుగులు నిర్వహించండి. అలా చేయండి మరియు భారతదేశం 15 ఓవర్ల మార్కును నియంత్రణతో చేరుకుంటుంది. ఇన్నింగ్స్ను సమిష్టిగా ముగించడంచివరి ఐదు ఓవర్లు భారతదేశం విజయ మొత్తంను నమోదు చేస్తుందో లేదో నిర్వచిస్తాయి. రింకు ఆడితే, భారతదేశం తమ నిర్ణీత ఫినిషర్ను తిరిగి పొందుతుంది. అతను ఆడకపోతే, ఇన్నింగ్స్ను సమిష్టిగా ముగించే భారం హార్దిక్ పాండ్యా మరియు అక్షర్ పటేల్పై పడుతుంది. అది బ్లూప్రింట్ను మారుస్తుంది. చివరి ఐదు ఓవర్లలో 70 పరుగులు లక్ష్యంగా పెట్టుకునే బదులు, బలమైన బేస్ నుండి భారతదేశం 55--60 పరుగులు లక్ష్యంగా పెట్టుకోవాలి. ఈ ఉపరితలంపై, 185 మరియు 195 మధ్య మొత్తాలను రక్షించుకోవచ్చు – భారతదేశం చేతిలో వికెట్లు ఉండగా డెత్ ఓవర్లకు చేరుకుంటే. రజా నాయకత్వంలో జింబాబ్వేజింబాబ్వే ఆశాజనక పాల్గొనేవారుగా కాకుండా పోటీతత్వానికి రుజువు ఉన్న జట్టుగా వస్తుంది. సికందర్ రజా నాయకత్వంలో, వారు నిర్భయంగా నిర్మాణాన్ని కలిపారు. రజా వారి భావోద్వేగ మరియు వ్యూహాత్మక మద్దతుదారు – బ్యాట్తో స్టెబిలైజర్, బంతితో భాగస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేసేవాడు మరియు దశలను పదునుగా చదివే కెప్టెన్. ఆస్ట్రేలియా మరియు శ్రీలంకపై వారి విజయాలు క్రమశిక్షణపై నిర్మించబడ్డాయి, ఆశ్చర్యం కాదు. జింబాబ్వే యొక్క బ్యాటింగ్ విధానం మరియు మ్యాచ్లను లోతుగా సాగదీయడం.



# న్యూకాజిల్, లెవర్కుసేన్



మంగళవారం క్వారాబాగ్పై 3–2 తేడాతో విజయం సాధించిన న్యూకాజిల్ యునైటెడ్, అజెరి ఛాంపియన్లపై 9–3 తేడాతో ఛాంపియన్స్ లీగ్ చివరి 16లోకి అడుగుపెట్టింది. చివరి 16లో ఆర్సెనల్, లివర్పూల్, చెల్సియా, మాంచెస్టర్ సిటీ మరియు టోటెన్హామ్లతో పాటు మాగ్పీస్ ఆరుగురు ఇంగ్లీష్ జట్లతో కూడిన జట్టుగా ఉంటుంది. గత వారం రెండు జట్లకు 5,000 మైళ్ల (8,000 కిలోమీటర్లు) రౌండ్ ట్రిప్ ఉన్న టై 45 నిమిషాల్లోనే ముగిసింది, న్యూకాజిల్ 6–1 తేడాతో ఓటమి పాలైంది. ఇది ఎడ్డీ హోవే తన జట్టును భారీగా తిప్పడానికి వీలు కల్పించింది, మొదటి లెగ్లో నాలుగు గోల్స్ చేసిన హీరో ఆంథోనీ గోర్డాన్ బెంచ్పై మిగిలి ఉన్న వారిలో ఉన్నాడు. కానీ మ్యాచ్ ప్రారంభమైన ఆరు నిమిషాల్లోనే రెండుసార్లు తమ ఆధిక్యాన్ని పెంచుకున్నందున, న్యూకాజిల్ మరో ఫాస్ట్ స్టార్ట్ తర్వాత రెండవ అర్ధభాగాన్ని ఎలా నిర్వహించిందో అతను ఇప్పటికీ నిరాశ చెందాడు. డాన్ బర్న్ షాట్ సేవ్ చేయబడిన తర్వాత సాండ్రో టోనాలి రీబౌండ్లో కాల్పులు జరిపాడు, జోలింటన్ హార్వే బార్న్స్ క్రాస్లో కొట్టాడు."రెండు లెగ్గలో స్కోరును మీరు పరిశీలిస్తే, ఈ రోజు మాకు కొంచెం డొల్ల విజయంగా అనిపించినప్పటికీ, ఆటగాళ్ల నుండి ఇది అద్భుతంగా ఉందని నేను భావిస్తున్నాను" అని హోవే అన్నారు."2–0 వద్ద మేము బహుశా పెడల్ నుండి వచ్చామని నేను అనుకున్నాను. మేము అలా చేయాలని అనుకోలేదు కానీ అది ఒక రకమైన సహజ ప్రతిచర్య."రెండవ అర్ధభాగంలో ఆట ఎండ్–టు–ఎండ్గా మారింది, ఇది మాకు నిజంగా అవమానకరం. "ఒక విషయం ఏమిటంటే, మేము చాలా శక్తిని ఖర్చు చేసాము మరియు దీని అర్థం మేము వారి గోల్పై ఒత్తిడి పెట్టలేదు."లీగ్ దశలో ఖరాబాగ్ బెన్ఫికా మరియు ఐన్ట్రాచ్ట్ ఫ్రాంక్ఫర్ట్ను ఓడించి ప్లే–ఆఫ్ రౌండ్కు చేరుకున్నాడు మరియు కనీసం రెండవ కాలంలో రెండు గోల్స్తో కొంత గర్వాన్ని కాపాడుకున్నాడు. కామిలో డ్యూరాన్ బర్న్ను అధిగమించి ఒక గోల్ను వెనక్కి తీసుకున్నాడు, తర్వాత న్యూకాజిల్ డిఫెండర్ బాక్స్ లోపల హ్యాండ్బాల్కు శిక్ష విధించబడ్డాడు. ఆరోన్ రామ్స్డేల్ మార్కో జాంకోవిచ్ పెనాల్టీని సేవ్ చేశాడు, కానీ ఎల్విన్ జాఫర్గులియేవ్ రీబౌండ్ను సాధించాడు. సందర్శకుల రెండు గోల్స్ మధ్య, స్వెన్ బోట్మాన్ కార్నర్ నుండి హెడర్ ద్వారా బలాన్ని పొందాడు. ఇది ఛాంపియన్స్ లీగ్లో ఖరాబాగ్ ఇచ్చిన గోల్స్ సంఖ్యను 30కి పెంచింది -- పోటీలో ఒకే సీజన్ రికార్డు. వచ్చే నెలలో న్యూకాజిల్ ముందు చాలా కఠినమైన పరీక్ష ఉంది, వారు చివరి 16లో బార్సిలోనా లేదా చెల్సియాతో తలపడతారు. ఒలింపియాకోస్ డ్రా తర్వాత లెవర్కుసేన్ విజయం సాధించాడు బేయర్ లెవర్కుసేన్ చివరి 16కి చేరుకున్నాడు మంగళవారం ఒలింపియాకోస్తో జరిగిన గోల్ లేని హోమ్ డ్రా తర్వాత ఛాంపియన్స్ లీగ్లో 2–0 తేడాతో తమ ప్లే–ఆఫ్ రౌండ్ టైను గెలుచుకుంది. లెవర్కుసేన్ వారి అత్యుత్తమ స్థాయి కంటే తక్కువగా ఉంది కానీ గత వారం గ్రీస్లో జరిగిన సౌకర్యవంతమైన మొదటి–లెగ్ విజయం తర్వాత అర్హత సాధించడానికి తగినంత మాత్రమే చేసింది. 2002లో రియల్ మాడ్రిడ్ చేతిలో 2–1 తేడాతో ఓడిపోయిన తర్వాత లెవర్కుసేన్ రెండు–లెగ్ ఛాంపియన్స్ లీగ్ నాకౌట్ టై ద్వారా ప్రవేశించడం ఇదే మొదటిసారి. 2024 జర్మన్ డబుల్ విజేతలు ప్రీమియర్ లీగ్ లీడర్స్ ఆర్సెనల్ లేదా గత సీజన్లో చివరి 16 దశలో లెవర్కుసేన్ను తొలగించిన జర్మన్ ఛాంపియన్స్ బేయర్న్ మ్యూనిచ్తో తలపడతారు."ఆట మనం ఊహించినట్లుగా జరగలేదు. చాలా నిదానంగా ఆడటం -- నిజంగా ఒకే ఒక్క సానుకూల విషయం ఏమిటంటే మేము క్లీన్ షీట్ ఉంచుకున్నాము మరియు మేము తదుపరి రౌండ్కు చేరుకున్నాము," అని నిరాశ చెందిన లెవర్కుసేన్ కెప్టెన్ రాబర్ట్ ఆండ్రిచ్ అమెజాన్ ప్రైమ్తో అన్నారు."మాకు బంతికి వ్యతిరేకంగా మరియు దానితో పాటు మరింత వేగం, మరింత కాటు అవసరం -- కృతజ్ఞతగా ప్రత్యర్థి మమ్మల్ని శిక్షించలేదు."తన కెప్టెన్ను ప్రతిధ్వనిస్తూ, లెవర్కుసేన్ మిడ్ఫీల్డర్ జోనాస్ హాఫ్మాన్ కోచ్ కాస్పర్ జుల్మాండ్ "ఆ ప్రదర్శనను తుడిచిపెట్టడానికి నిరాశతో ఇంటికి వెళ్లి బీరు తాగే అవకాశం ఉంది" అని అన్నారు. "ఇక్కడ ఎవరూ దానితో సంతృప్తి చెందలేరు". జనవరి ప్రారంభం నుండి ఏ పోటీలోనూ లెవర్కుసేన్ స్వదేశంలో ఓటమి పాలవలేదు మరియు ఉత్సాహంగా ఉన్న కానీ దంతాలు లేని గ్రీకు ఛాంపియన్ల వల్ల అరుదుగా ఇబ్బంది పడ్డారు. 2013–14 తర్వాత మాంచెస్టర్ యునైటెడ్ చేతిలో తృటిలో ఓడిపోయిన తర్వాత మొదటిసారి ఛాంపియన్స్ లీగ్ చివరి 16కి చేరుకోవాలనే ఆశతో శనివారం జరిగిన గ్రీక్ సూపర్ లీగ్ మ్యాచ్లో ఒలింపియాకోస్ ఆరుగురు స్టార్టర్లకు విశ్రాంతి ఇచ్చారు. తన దళాలకు కొంచెం అదనపు ప్రేరణ ఇవ్వాలని కోరుతూ, బిలియనీర్ ఒలింపియాకోస్ యజమాని ఎవాంజెలోస్ మారినాకిస్ – నాటింగ్హామ్ ఫారెస్ట్ యజమాని కూడా – చివరి 16కి చేరుకోవడానికి "అపూర్వమైన" ఆర్థిక బోనస్ను హామీ ఇచ్చారు. గత వారం ప్రారంభ లెగ్లో పాట్రిక్ షిక్ మూడు నిమిషాల్లో రెండుసార్లు గోల్ చేశాడు మరియు చెక్ స్ట్రైకర్ ప్రారంభంలోనే చాలా కష్టాల్లో ఉన్నాడు, కొంచెం వైడ్ హెడ్డింగ్ చేసి గోల్ కీపర్ కాన్స్టాంటినోస్ త్జోలాకిస్పై లాబ్ను లాగాడు కానీ ఆరు నిమిషాల్లోనే దూరపు పోస్ట్ను దాటాడు. ఆ ప్రారంభ కోలాహలం తర్వాత, లెవర్కుసేన్ మ్యాచ్ ముగియడంతో వెనక్కి తగ్గాడు, సందర్శకులను బలవంతం చేశాడు. ఏదో ఒకటి సృష్టించడానికి ప్రయత్నించడం.



సూర్య
సినిమా

# సమ్మర్‌లో... బాబాయి.. అబ్బాయిల సందడి






2026 సమ్మర్ సీజన్ దగ్గరపడుతుండటంతో టాలీవుడ్‌లో భారీ సినిమాల రిలీజ్ పై అందరి దృష్టి నెల కొంది. పెద్ద హీరోల సినిమాలు వరుసగా విడుదలకు సిద్ధమవుతుండటంతో నిర్మాతలు భారీ వసూళ్లపై ఆశలు పెట్టుకున్నారు. అయితే ఈసారి కలెక్షన్ల సంగతి కంటే ముందే టికెట్ ధరల పెంపు అంశం ప్రొడ్యూ సర్లకు పెద్ద తలనొప్పిగా మారిందని చెప్పాలి. ఎందుకంటే ధరల విషయంపై రీసెంట్ గా తెలంగాణ హైకో ర్టు పలు ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఏ సినిమా టికెట్ ధరలు పెంచాలన్నా విడుదలకు 90 రోజుల ముందు అనుమతి కోసం దరఖాస్తు చేయాలని కోర్టు పేర్కొంది. చివరి నిమిషంలో పెంపు కోరితే పరిగణనలోకి తీసుకోబోమని తేల్చి చెప్పింది. దీంతో ఆ ఆదేశాలు నిర్మాతల్లో ఆందోళన కలిగించాయి. ఇది సాధారణ చిన్న సినిమాలకు పెద్ద సమస్య కాకపోయినా, భారీ బడ్జెట్ చిత్రాలకు మాత్రం కష్టంగా మారింది. ఎందుకంటే పెద్ద సినిమాల విడుదల తేదీలు చాలా సార్లు షూటింగ్ ఆలస్యం, పోస్ట్ ప్రొడక్షన్ పనులు లేదా పోటీ కారణాలతో మారుతూ ఉంటాయి. అలాంటి పరిస్థితుల్లో మూడు నెలల ముందే అప్లై చేయడం ప్రాక్టికల్‌గా సాధ్యం కాదని నిర్మాతలు అంటున్నారు. ముఖ్యంగా సమ్మర్ సీజన్ లో భారీ ఖర్చులతో తెరకెక్కిన సినిమాలు ఎక్కువగా రిలీజ్ అవుతాయి. థియేటర్ రెంట్లు, ప్రమోషన్స్, డిస్ట్రిబ్యూషన్ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో టికెట్ ధరల పెంపు నిర్మాతలకు కీలక రెవెన్యూ సోర్స్ అని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. అది లేకపోతే పెట్టుబడులు రికవరీ కావడం కష్టమని నిర్మాతలు చెబుతున్నారు. అందుకే ధరల పెంపు అవసరమని అంటున్నారు. ఈ నేపథ్యంలో పలువురు నిర్మాతలు సమావేశమై రీసెంట్ గా ఆ సమ స్యపై చర్చించారట. ప్రభుత్వంతో నేరుగా మాట్లాడి పరిష్కారం కనుగొనాలని నిర్ణయించారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను కలవాలని ప్లాన్ చేస్తున్నారు. చట్టపరమైన ఇబ్బందులు లేకుండా ఒక స్టాండర్డ్ విధానం తీసుకురావాలని, పెద్ద సినిమాలకు ఒకే రకమైన టికెట్ పెంపు అనుమతులు ఇవ్వాలని కోరుతున్నారని సమాచారం. కానీ ఇప్పటి వరకు ఎలాంటి క్లారిటీ లేదు. దీంతో సమ్మర్ లో విడుదలకు సిద్ధమవుతున్న పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్, రామ్ చరణ్ పెద్ది వంటి భారీ చిత్రాల నిర్మాతలు ప్రభుత్వం నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. అనుమతులు ఆలస్యమైతే ఫైనాన్షియల్ గా ఇబ్బందులు ఎదురయ్యే ఛాన్స్ ఉంది.



## భోగి మాస్సీ రగ్డ్ ఫస్ట్ లుక్

చార్మింగ్ స్టార్ శర్వా తొలిసారిగా యాక్షన్ మావెరిక్ సంపత్ నందితో కలిసి భారీ పాన్-ఇండియా పీరియడ్ యాక్షన్ డ్రామా భోగి సినిమా చేస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కెకె రాధామోహన్ ఎపిక్ స్కేల్‌లో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. ఈ చిత్రం శర్వా కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన వెంచర్‌లలో ఒకటిగా రూపొందుతోంది. మేకర్స్ ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్‌లో శర్వా ఇప్పటివరకు కనిపించని రగ్గడ్, ఫెరోషస్ మాస్ అవతార్‌లో కనిపిస్తున్నారు. రగ్గడ్ గడ్డం, మీసం, కర్లింగ్ జుట్టుతో రా ? రఫ్ లుక్‌లో కనిపించడం అదిరిపోయింది. భారీ మాచెట్‌లాంటి ఆయుధం వెనుక కూర్చుని ఉన్న శర్వా లుక్, సినిమాలోని హింసాత్మక ప్రపంచాన్ని సూచిస్తుంది. ఎంబర్స్, స్పార్క్స్‌తో నిండిన డార్క్ బ్యాక్‌డ్రాప్ సినిమాకి ట్యాగ్‌లైన్ పర్ఫెక్ట్ యాప్ట్. ఈ సినిమాకోసం శర్వా పూర్తిగా ట్రాన్స్‌ఫార్మేషన్ అయ్యారు. ఇది ఆయనలోని కొత్త కోణాన్ని చూపించే కంప్లీట్ రీ ఇన్వెన్షన్. ప్రతి ఫ్రేమ్‌లోనూ శర్వా 'బీస్ట్ మోడ్'లోకి అడుగుపెడుతున్నారని స్పష్టమవుతోంది. డైరెక్టర్ సంపత్ నంది ఈ చిత్రాన్ని 1960ల కాలంలో ఉత్తర తెలంగాణమహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం నేపథ్యంలో తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ సెట్‌పై ముఖ్యమైన యాక్షన్ సీక్వెన్స్‌లు చిత్రీకరిస్తున్నారు. ప్రముఖ స్టంట్ మాస్టర్ దిలీప్ సుబ్బరాయన్ ఈ భారీ యాక్షన్ ఎపిసోడ్‌లను డిజైన్ చేశారు.



## నాగ చైతన్య వృషకర్మ ఫస్ట్ గ్లింప్స్

తండేల్ బ్లాక్ బస్టర్ విజయంతో అద్భుతంగా సాగుతున్న యువ సామ్రాట్ నాగచైతన్య, తన తొలి బ్లాక్‌బస్టర్ విరూపాక్షతో ఆకట్టుకున్న ఫిల్మ్ మేకర్ కార్తీక్ దండుతో కలిసి ప్రతిష్టాత్మక మిథికల్ థ్రిల్లర్ వృషకర్మ చేస్తున్నారు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని ఎస్‌వి సిసి, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి, బాపినీడు ఈ ప్రాజెక్ట్‌ను సమర్పిస్తున్నారు. బిహైండ్ ది సీన్ వీడియోలు, ఫస్ట్ లుక్ తో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. మేకర్స్ సినిమా ఫస్ట్ గ్లింప్స్ గురించి అప్‌డేట్ ఇచ్చారు. గ్లింప్స్ వృషకర్మ ఆధ్యాత్మిక ప్రపంచంలోకి మొదటి స్నీక్ పీక్ ఇవ్వడానికి మార్చి 5న విడుదల కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో నాగ చైతన్య ఒక చీకటి గుహలో నిలబడి, పైనుండి దూసుకు వస్తున్న పదునైన కాంతి కిరణాలతో తడిసి ముద్దవుతున్నట్లు కనిపిస్తోంది. అతని కండలు తిరిగిన శరీరం, ఇంటెన్స్ లుక్ అద్భుతంగా వుంది. నడుముకు కట్టుకున్న క్లైంబింగ్ గేర్, చేతిలో ఉన్న తవ్వే ఆయుధం అతని పాత్ర ఎంత ప్రమాదకర పరిస్థితుల్లోకి వెళ్లిందో సూచిస్తున్నాయి. చుట్టూ ఉన్న రాళ్లు, తాళ్లు, అసమానమైన భూభాగం ఈ కథలో అడ్వెంచర్, థ్రిల్ స్థాయిని మరింత పెంచుతున్నాయి. ఈ పాత్ర కోసం నాగ చైతన్య మ్యాసీవ్ ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. రా, రగ్గడ్ లుక్ కోసం ప్రత్యేకంగా శిక్షణ తీసుకుని, అనేక థ్రిల్లింగ్ స్టంట్స్ ను స్వయంగా చేస్తున్నారు.



## A&M మోషన్ క్యాప్చర్ ఫెసిలిటీని లాంచ్

అన్నపూర్ణ స్టూడియోస్‌లో భారతీయ సినీ పరిశ్రమకు కొత్త అధ్యాయం ప్రారంభమైంది. దేశంలో అత్యాధునిక మోషన్ క్యాప్చర్ సదుపాయాన్ని ఆవిష్కరిస్తూ, భారతీయ సినిమాల సృజనాత్మకతకు, సాంకేతికతకు కొత్త దిశను చూపింది. కింగ్ అక్కినేని నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్, విజనరీ ప్రొడ్యూ సర్ శోభు యార్లగడ్డ స్థాపించిన మిహిరా విజువల్ ల్యాబ్స్ కలిసి ఏర్పాటు చేసిన ఈ ఫెసిలిటీకి ? అని పేరు పెట్టారు. హాలీవుడ్‌లో ప్రముఖ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ భాగస్వామి అయిన ఈ ల్యాబ్‌కు సాంకేతిక శక్తిని అందిం చింది. ఫిబ్రవరి 20న ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి చేతుల మీదుగా ఈ ఫెసిలిటీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మహేష్ బాబు, ప్రియాంక చోప్రా జోనాస్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న తన కొత్త చిత్రం "వారణాసి"లో కీలక సన్నివేశాలను ఈ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీతో చిత్రీకరించినట్టు ఆయన వెల్లడించారు. భారతీయ కథనాల స్థాయి, విజన్‌ను ఈ టెక్నాలజీ ఎలా మార్చబోతోందో కూడా వివరించారు. ఇప్పటికే అన్నపూర్ణ స్టూడియోస్‌లో భారతదేశపు మొదటి డాల్బీ సినిమా ప్రాసెసింగ్ సదుపాయాన్ని ప్రారంభించిన రాజమౌళి, ఈ మోషన్ క్యాప్చర్ ల్యాబ్ దేశీయ దర్శకులకు కీలక మైలురా యిగా నిలుస్తుందని అన్నారు. "ఇప్పటివరకు ప్రపంచ స్థాయి టెక్నాలజీ కోసం విదేశాలపై ఆధారపడాల్సి వచ్చేది. బాహుబలి, ఈగ వంటి సినిమాల సమ యంలో ఈ సదుపాయం భారత్‌లో ఉంటే మరింత మెరుగ్గా తీర్చిదిద్దేవాళ్లమని అనిపిస్తోంది. ఇప్పుడు ఆ లోటు తీరింది," అని చెప్పారు. కింగ్ నాగార్జున అక్కి నేని మాట్లాడుతూ,.. భారతీయ సినిమా ప్రయాణంలో ఇది ఒక కీలక ఘట్టం. "ప్రపంచ స్థాయి కథలను చెప్పాలనే కల భారతీయ దర్శకులకు ఎప్పటి నుంచో ఉంది. కానీ అత్యాధునిక సాంకేతిక వసతులు కొరతగా ఉండేవి. ఇప్పుడు హైదరాబాద్‌లోనే ఈ సదుపాయం అందుబాటులోకి రావడం వల్ల ఎపిక్ అడ్వెంచర్ నుంచి సైన్స్ ఫిక్షన్ డ్రామాల వరకు ఎన్నో కథలను సులభంగా తెరకెక్కించవచ్చు," అన్నారు.

## బోలెడన్ని ట్విస్టులతో 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు'



రాజీవ్ కనకాల, ఉదయభాను, వసంతిక, శ్రీరామ్ వెంకట్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన వెబ్ సిరీస్ 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు'. 'రెక్కీ', 'విరాటపాలెం' తరువాత సౌత్ ఇండియా స్క్రీన్స్ బ్యానర్ మీద కె.వి. శ్రీరామ్ నిర్మించిన ఈ సిరీస్‌కి కృష్ణ పోలూరు దర్శకత్వం వహించారు. ఈ వెబ్ సిరీస్‌ని ఫిబ్రవరి 27 నుంచి జీ5లో స్ట్రీమింగ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో ఈ సిరీస్‌లోని రెండు ఎపిసోడ్స్‌ని మీడియాకి ప్రత్యేకంగా ప్రదర్శించారు. అనంతరం నిర్వహించిన గ్రాండ్ ప్రివ్యూ ఈవెంట్‌లో.. నిర్మాత కె.వి. శ్రీరామ్ మాట్లాడుతూ .. 'జీ5లో నాకు జయంత్, అనురాధా మేడం ఇచ్చే సపోర్ట్‌ని ఎప్పటికీ మర్చిపోలేను. నాకు రాజీవ్ కనకాల ఎప్పటి నుంచో మంచి స్నేహితుడు. అయితే ఈ సిరీస్ చూసిన తరువాత నాకు ప్రసాద్ రావు మాత్రమే కనిపించారు. పాత్రలో ఎంతో ఇమిడిపోయారు. ఉదయ భాను నాకు మంచి స్నేహితురాలు. ఆమె పోషించిన కారెక్టర్ ఎంతో బాగుంటుంది. నా ప్రొడక్షన్‌లో నా ఫ్రెండ్స్‌కి మంచి పాత్రలను ఇచ్చాననే సంతృప్తి నాకు కలిగింది. ప్రతీ ఒక్క తండ్రికి కనెక్ట్ అయ్యే సిరీస్ ఇది. ప్రతీ ఒక్క ఎపిసోడ్ క్లైమాక్స్‌లా ఉంటుంది. చివరి వరకు థ్రిల్ మెయింటైన్ చేసేలా ఉంటుంది. ఈ ప్రయాణంలో నాకు తోడుగా నిలిచిన కృష్ణకి థాంక్స్. ఫిబ్రవరి 27 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కాబోతోంది అని అన్నారు.

## ఫ్యామిలీతో కలిసి నవ్వుకోడానికి విష్ణు విన్యాసం

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు హిలేరియస్ జాయ్‌రైడ్ విష్ణు విన్యాసంతో అలరించబోతున్నారు. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించిన ఈ చిత్రంలో శ్రీ విష్ణు సరసన నయన్ సారిక హీరోయిన్ గా నటిస్తోంది. ఇపటికే ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఫిబ్రవరి 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు మాట్లాడుతూ... విష్ణు విన్యాసం సినిమా మొదలవడానికి మొదటి కారణం చారి గారు. ఆయన ద్వారానే మారుతి పరిచయమయ్యారు. కథ చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. అలాగే మన నిర్మాతలు సుబ్రమణ్యం గారు సుమంత్ సినిమాని అద్భుతంగా ప్రొడ్యూస్ చేశారు. వారితో కలిసి పని చేయడం చాలా హ్యాపీగా ఉంది. మాకు చాలా ఫ్రీడం ఇచ్చారు. వారి బ్యానర్ నుంచి వస్తున్న ఈ సినిమా కోసం చాలా ప్రౌడ్ గా చెప్పుకుంటారు. చాలా రోజులు గుర్తుం టుంది. మా టెక్నీషియన్స్ డీవోపీ సాయి శ్రీరామ్ ఎడిటర్ కార్తీ, మ్యూజిక్ రథన్ అందరికీ థాంక్యు. ఈ సినిమాలో పనిచేస్తున్న ప్రతి నటీనటులకు థాంక్యూ సో మచ్. నయన్ సారిక చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్. తను ముందు ముందు మరింత మంచి స్థాయికి వెళ్తుందని నమ్ముతున్నాను. దర్శకుడు మారుతి చాలా కూల్ గా ఉంటాడు.



చాలా మంచి మనిషి. సినిమా తప్పితే మరో ప్రపంచం తెలీదు. విష్ణు విన్యాసం ఫస్టాఫ్ అంతా యూత్ కి బాగా కనెక్ట్ అవుతుంది. సెకండ్ హాఫ్ కి సినిమా ఫ్యామిలీ డ్రామాగా మారుతుంది. సినిమా పూర్తి అయ్యేసరికి ఒక మంచి సినిమా చూసిన అనుభూతి కలుగుతుంది. ఇది ష్యూర్ షాట్ సూపర్ హిట్ సినిమా.

## ఫ్యాన్స్‌ని మంత్రముగ్ధుల్ని చేస్తున్న రుక్మిణి



కొత్త నీరు వస్తే పాత నీరు పోతుంది అనేది ఎంత వాస్తవమో.. కొత్త హీరోయిన్లు వచ్చేసరికి పాత వాళ్ళ క్రేజ్ తగ్గుతుందనే కామెంట్లు కూడా అంతే వినిపిస్తూ ఉన్నాయి. అయితే ఈ కొత్త హీరోయిన్లు కూడా తమ లేలేత మెరుపులతో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. సినిమాలలోకి అడుగుపెట్టి తమ అందంతో ప్రేక్షకులలో ఒక ఉనికిని సంపాదించుకుంటూనే.. ఇంకొక వైపు నటనతో విశ్వరూపం చూపించే ప్రయత్నం చేస్తున్నారు. అటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ.. ఫాలోవర్స్ ను పెంచుకుంటూ బ్రాండ్ ప్రమోటర్స్ గా కూడా మారుతున్నారు. ఇదిలా ఉండగా 2024లో నిఖిల్ సిద్ధార్థ హీరోగా నటించిన అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది రుక్మిణి వసంత్. అంతకుముందు కన్నడలో నటించిన ఈమెకు మంచి గుర్తింపు లభించింది కానీ ఈ తొలి తెలుగు చిత్రంతో పెద్దగా గుర్తింపు సంపాదించుకోలేకపోయింది. ఆ తర్వాత ఏ. ఆర్.మురగదాస్ దర్శకత్వంలో శివ కార్తికేయన్ హీరోగా మదరాసి సినిమాతో తమిళ్ ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా కూడా పెద్దగా ఆకట్టుకోలేదు. కానీ ఎప్పుడైతే రిషబ్ శెట్టి తన కాంతారా చాప్టర్ 2 సినిమాలో అవకాశం కల్పించారో అప్పటినుంచి ఈమె వార్తల్లో నిలుస్తూ వచ్చింది. ఇక సినిమాలో తన అద్భుతమైన నటనతో విశ్వరూపం చూపించింది. ఈ ఒక్క సినిమాతో ఏకంగా పాన్ ఇండియా స్థాయి గుర్తింపును సొంతం చేసుకుందని చెప్పవచ్చు. ఇకపోతే ఈ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడానికంటే ముందే ఈమె ఎన్టీఆర్ – ప్రశాంత్ కాంబినేషన్లో వస్తున్న డ్రాగన్ సినిమాకి కూడా సైన్ చేసింది.



## మెరిసిపోతున్న పాయల్ అందాలు

పాయల్ రాజ్ పుత్. ఈ ముద్దుగుమ్మ తెలుగులో మొత్తం 12 సినిమాల్లో నటిస్తే కేవలం రెండు మాత్రమే హిట్టయ్యాయి. యంగ్ హీరో కార్తికేయ సరసన ఆర్ఎక్స్ 100 మూవీతో తెలుగు తెరకు పరిచయమైంది. తొలి సినిమాతోనే కుర్రాళ్ల గుండెల్లో స్థానం సంపాదించుకుంది. అజయ్ భూపతి దర్శకత్వం వహించిన ఈ సినిమా భారీ వసూళ్లు రాబట్టింది. అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసిన ఈ వయ్యారి.. తొలి చిత్రంలో ఓ రేంజ్ రొమాంటిక్ సన్నివేశాల్లో కనిపించింది. ఫస్ట్ మూవీ హిట్టైనా ఆ తర్వాత మాత్రం వరుసగా నిరాశపరిచాయి. ఎన్టీఆర్: కథానాయకుడు, లవ్, వెంకీవ రామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, మాయపే టిక, మంగళవారం వంటి చిత్రాల్లో నటించింది. కానీ వీటిలో మంగళవారం సినిమా తప్ప మిగిలినవేవి హిట్ కాలేదు. తెలుగుతో పాటు కన్నడ, పంజాబీలో పలు చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం పాయల్ రాజ్‌పుత్ మెరుపుల డ్రెస్‌ల ఫిలింఫేర్ వేడుకలకి హాజరైన ఫోటోలు పోస్ట్ చేసింది. ఈ ఫోటోలు సోషల్‌మీడియా అంతటా వైరల్ అయ్యాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044